





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

గురువారం 08-01-2026 పేజీలు : 23


# ప్రేమ మత్తులో అమానుషం!



2వ పేజీలో

- భర్త హత్యలో భార్య పాత్ర
- హత్య కేసుగా మారిన మిస్సింగ్ కేసు ?..
- భర్త కనిపించట్లేదని పోలీసులకు ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- భార్యకు మరొకరితో అక్రమ సంబంధం
- భర్త హత్యకు సుపారి ?
- హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం
- మృతదేహాన్ని నిర్మానుష్య ప్రదేశంలో పడేసిన నిందితులు



- పోలీసు విచారణలో వెలుగు చూసిన నిజం
- 2021 నుండి 2026 వరకు అనేక సంచలన హత్యలు



## 3.0 లైట్ హౌస్ ఫెస్టివల్

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు రాక
- ఏర్పాట్లపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

(వార్త 3వ పేజీలో)






## నకిలీ ఆయుర్వేద మందుల విక్రయాలు...



- టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు
- నకిలీ మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్
- ద్వారకా పోలీసులకు నిందితుల అప్పగింత
- మీడియా సమావేశంలో ద్వారక ఏసీపీ వివరాలు వెల్లడి



3వ పేజీలో

## ప్రజలకు సేవ చేయాలనేది నా సంకల్పం..

- క్రమశిక్షణ,పట్టుదలతో రాజకీయాల్లోకి వచ్చాను
- ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత నాకు ఉంది

**- మంత్రి నారా లోకేష్**

6 లో





## అప్పన్న కొండ పై సంక్రాంతి సంబరాలు..

3వ పేజీలో

- సింహాచలం సంక్రాంతికి సిద్ధం
- అప్పన్న ఆలయంలో మూడు రోజుల వైభవం
- భక్తిశ్రద్ధల మధ్య సింహాచలం సంక్రాంతి ఉత్సవాలు

# ప్రేమ మత్తులో అమానుషం..!

(క్రైం బ్యూరో,మధురవాడ : మేజర్ న్యూస్)

మాంగల్య బంధం అనే పదానికి అర్థం లేకుండా పోతుంది. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య బంధానికి అపవిత్రత చోటు చేసుకుంటుంది.రెండు కుటుంబాలు, ఇద్దరి మనసుల కలయికతో జరిగే వివాహం తర్వాత జీవితాంతం కలిసి ఉండవలసిన జంటలు మధ్యలోనే బ్రేక్ తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.అటు భర్త కానీ లేదా భార్య కానీ లగ్జరీ లైఫ్ కు అలవాటు పడటం, కొత్త రుచుల మోజుతో తమ పార్ట్నర్ ను అలక్ష్యం చేయడం, వేరే వాళ్ళతో సన్నిహితంగా మెలుగుతూ అక్రమ సంబంధాలు కొనసాగించడం భార్యాభర్తల మధ్య దూరాన్ని పెంచుతుంది. వారి మధ్య దూరం పెరిగితే పర్వాలేదు కానీ ఆ వివాహేతర సంబంధాలు నిండు ప్రాణాలను బలికొంటున్నాయి.తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారనే నెపంతో భర్త భార్యను చంపడం లేదా భార్య భర్తను చంపడం జరుగుతుంది.ఇటువంటి ఘటనలు తరచుగా విశాఖలో చోటు చేసుకుంటున్నాయి.అయితే ఇటువంటి ఘటనలలో భార్యలు తమ ప్రియుడుతో కలిసి భర్తలను హత్యలు చేయడం ఎక్కువగా కనిపిస్తుంది.వయసులో తమకంటే చిన్నవారితో అక్రమ సంబంధం పెట్టుకొని తాత్కాలిక సుఖం కోసం చివరకు ఎంతవరకు అయినా తెగించే వరకు వెళ్తున్నారు. ఈ విషయంలో ఎవరు అడ్డు వచ్చిన సరే వారిని అడ్డు తొలగించేందుకు వెనకాడటం లేదు.పథకం ప్రకారం రెక్కీలు నిర్వహించి మరి భర్తలను హత్యలు చేస్తున్నారు.దీంతో భార్య అతడి ప్రియుడు చేతిలో హత్యలకు గురవుతున్న భర్తల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతుంది.తాజాగా పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లో తన భర్త ఇంట్లో నుంచి నగదు, నగలతో వెళ్లిపోయాడు, అతని ఆచూకీ తెలుసుకొని, అతని నుంచి ఆ వస్తువులను తిరిగి ఇప్పించవలసిందిగా ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మిస్సింగ్ కేసుగా పోలీసులు నమోదు చేసి తర్వాత విచారణ ప్రారంభించారు.విచారణలో అసలు నిజం తెలుసుకొని అవాక్కవ్వడంతో పోలీసులు విచారణలో ఇది మిస్సింగ్ కేసు కాదు ఆమె భర్త హత్యకు గురయ్యాడని తెలుసుకున్నారు.వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు తేలడంతో నిందితులకు అరదండాలు వేశారు.

**హత్యకేసుగా మారిన మిస్సింగ్ కేసు..** పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో బక్కన్నపాలెం ప్రాంతంలో రామాలయం వద్ద నివాసం ఉంటున్న అల్లాడ నాగరాజు తన భార్య రమ్య, పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ఏదో ఒక పనికి వెళుతూ కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్నాడు. తాను పనిచేసే చోటసంజీవి వసంతరావు అనే వ్యక్తి అతనికి పరిచయం అయ్యాడు. నాగరాజు అవసరాల కోసం అప్పుడప్పుడు కొత్త నగదు అప్పు ఇస్తూ ఉండేవాడు సంజీవరావు.ఈ క్రమంలో వసంతరావు నాగరాజు ఇంటికి రాకపోకలు సాగిస్తూ ఉండేవాడు.ఆ సమయంలో నాగరాజు భార్య రమ్య పై అతని కన్ను పడింది.తన మోసపూరిత మాటలతో ఆమెను తన వలలో వేసుకున్నాడు. ఆమెను పూర్తిగా తన వైపునకు తిప్పుకున్నాడు. దీంతో రమ్య, వసంతరావు మధ్య మరింత సాన్నిహిత్యం పెరిగింది. భర్త నాగరాజు తెలియకుండా సంజీవరావుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తుంది. తాము తరచుగా కలుసుకోవడానికి నాగరాజు అడ్డుగా ఉన్నాడని భావించి అతని హత్య చేసేందుకు ఆ ఇద్దరూ నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం హత్య చేసి అతని అడ్డు తొలగించుకున్నారు. కుటుంబ సభ్యులకు అనుమానం రాకుండా ఉండేందుకు ఏమి తెలియనట్లు భార్య రమ్య తన భర్త నగదు నగలు తో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని కొత్త డ్రామాకు తెరతీసింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది.డిసెంబర్ 9వ తేదీన తన భర్త నాగరాజు పావుతులం బంగారం, 10తులాలువెండి,ఐదు వేలు నగదు తీసుకుని ఇంట్లో నుంచి చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయాడని రమ్య ఫిర్యాదు చేయడం జరిగింది. నగదు, నగలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన తన భర్త ఆచూకీ తెలుసుకొని అతను తీస్కెళ్లిన నగదు, నగలను తనకు తిరిగి ఇప్పించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. ఆమె భర్త నాగరాజు కనిపించకుండా పోవడంతో అనుమానం వచ్చిన నాగరాజు తండ్రి తన కొడుకు కోసం అడగడంతో రమ్య ఏమీ ఎరగనట్టు, తనకేమీ తెలియనట్లు, అమాయకంగా నటిస్తూ, తన భర్త కనిపించకుండా పోయాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**నవంబర్ లోనే హత్య..** నాగరాజు తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని అతని హత్య చేసేందుకు పథకం వేసిన భార్య రమ్య, ఆమె ప్రియుడు వసంతరావు తాము అనుకున్నట్లుగానే నాగరాజును అంతమొందించారు.

ఆమె ప్రియుడు సంజీవి వసంతరావు మరో ఇద్దరితో కలిసి 2025 నవంబర్ 29న మిధిలాపూరి వుడా కాలనీలోని ఉన్న ఒక లాడ్జిలో మందు పార్టీ కోసం పిలిపించి, అతనికి పూర్తిగా మద్యం తాగించి, నాగరాజు మద్యం మత్తులో ఉండగా అతను గొంతు నిలిపి హత్య చేసినట్లు తెలుస్తుంది. ఆ హత్య జరిగిన సమయంలో రమ్య ఇంట్లోనే ఉంది. ఇదంతా వారిద్దరి పథకం ప్రకారమే జరిగింది. నాగరాజును హత్య చేసే విషయంలో పండు, బాలకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులకు వసంతరావు 50 వేల రూపాయల సుఫారి ఇవ్వడం జరిగింది. ముందుగా వారిద్దరికీ పాతికవేలు ఇచ్చారు. హత్య తర్వాత నాగరాజు మృతదేహాన్ని స్కూటీపై తీస్కెళ్లి నిర్మానుష్య ప్రదేశంలో పడేసి వెళ్లిపోయారు. తర్వాత తమకేమీ తెలియనట్లు నాగరాజు భార్య తన భర్త డిసెంబర్ 9వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ డిసెంబర్ 17న పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులకు వసంతరావు అనే వ్యక్తితో రమ్యకు వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. ఆ కోణంలో కూడా పోలీసులు తమ దర్యాప్తును కొనసాగించారు. తన భర్త కనిపించకుండా పోయిన తర్వాత అద్దెకు ఉంటున్న ఇల్లు కాళీ చేసి మరొక ఇంటిలో తన ప్రియుడు వసంతరావు తో కలిసి కాపురం పెట్టింది. స్థానికుల సమాచారంతో పోలీసులు కూడా చాలా లోతుగా విచారణ ప్రారంభించారు.రమ్య ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగిన పోలీసులు ప్రతి విషయం క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించడం మొదలుపెట్టారు.ఈ క్రమంలో రమ్య, వసంతరావుల మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు నిర్ధారణ అయింది. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని నాగరాజును హత్య చేసి ఋషికొండ ప్రాంతంలోని పొదలలో అతని మృతదేహాన్ని పడేసినట్టు వారు విచారణలో వెల్లడించారు.నిందితులు చెప్పిన చోటుకు వెళ్లి మృతదేహం కోసం గాలించగా ప్రయోజనం లేకుండా పోయింది. పోలీసులు చాలా సీరియస్ గా ఈ కేసును తీసుకొని మరోసారి గాలించగా ఎట్టకేలకు మృతదేహం లభ్యం అయింది. ప్రస్తుతం ఈ కేసులో ఉన్న నలుగురు నిందితులు పోలీసుల అరెస్ట్ చేసారు.

## అత్యంత దారుణంగా భర్తల ప్రాణాలు తీస్తున్నారు.
## మాజీ పీఎంపాలెం సిఐ ఏ.రవికుమార్



ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తలను భార్యలు హత్యలు చేయడం ఇటీవలి కాలంలో ఎక్కువయ్యాయని, పెళ్లికి ముందు ప్రేమలో పడడం లేదా పెళ్లి తర్వాత అక్రమ సంబంధాల కారణంగా,పక్కా ప్రణాళిక ప్రకారం భర్తలను లేక భార్యలను హత్యలు చేస్తున్నారని, తామేమీ



తీసిపోము అన్న చందంగా భర్తల పై దాడులకు దిగుతున్నారని, అత్యంత దారుణంగా భర్తల ప్రాణాలు తీస్తున్నారని, భార్యల తీరు ఆందోళనకరంగా ఉందని,సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించుకోవాల్సిన వారు,ఆ పని చేయకపోగా హత్యలకు పాల్పడుతున్న తీరు సమాజానికి ఆందోళనకరంగా మారిందని గత పీఎంపాలెం సీఐ ప్రస్తుతం రైల్వే ఇన్స్పెక్టర్ గా ఉన్న ఏ.రవికుమార్ తెలిపారు.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇక్కడ వివాహేతర సంబంధాల కారణంగా భర్తలను భార్యలే హత్య చేసిన ఘటనలు జరుగాయని చెప్పారు.అందులో జూలై 13 2021లో మిధులపూరి వుడా కాలనీ లో భర్త సతీష్ ను భార్య రమ్య ప్రియుడు బాషా తో కలిసి వాకింగ్ పథకంతో ప్రియుడుతో చంపించిన ఘటన స్థానికంగా సంచలనం రైత్తించిందన్నారు.ఈ కేసులో మేము ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఏ విషయాన్ని కూడా వదలకుండా క్షణ్ణంగా ప్రతి విషయాన్ని పరిశీలించి, పరిశోధించము.ఈ క్రమంలో మృతుడి భార్య రమ్య తన భర్త హత్యకు సంబంధించి చెబుతున్న వివరాలపై మాకు అనుమానం వచ్చింది. సాయంత్రం సమయంలో ఎన్జీవోస్ కాలనీ లో కుటుంబం తో కలిసి వాకింగ్ కు వెళ్ళిన సతీష్ హత్యకు గురైడు.తన వెనక పది అడుగుల దూరంలో ఉన్న భర్తను గుర్తు తెలియని వ్యక్తి ఎవరో గాయపరచి వెళ్లిపోవడం తను చూసినట్లు ఆమె మాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భర్త తనకు పది అడుగుల దూరంలో ఉన్నాడని, భర్తపై దాడి చేసిన వ్యక్తి మరో పది అడుగుల దూరంలో ఉన్నాడని ఆమె చెప్పింది. ఈ లెక్కన చూసుకుంటే ఆమెకు దాడి చేసి పారిపోతున్న వ్యక్తి 20 అడుగుల దూరంలో ఉండాలి.కానీ పది అడుగుల దూరంలో మాత్రం అతనిని సూచాయగా చూసినట్లు పేర్కొనడం జరిగింది. అక్కడే మాకు ఆమెపై అనుమానం వచ్చేలా చేసింది. మృతుడు సతీష్ తలపై మూడు చోట్ల గాయాలు ఉన్నాయి. అంటే మృతుడి పై మూడు సార్లు దాడి చేసినట్లు తెలుస్తుంది. నిందితుడికి కనీసం 20 నిమిషాలు అయినా ఖచ్చితంగా అక్కడ ఉండి తీరాలి. ఇంత జరుగుతున్నా మృతుడి భార్య రమ్యకు ఏమీ తెలియదు అంటే అదెలా నమ్మడం అనే అనుమానం వచ్చింది.మరోవైపు దుబాయ్ లో "నేషనల్ బ్యాంకు ఆఫ్ రస్ ఆల్ ఖైమా " లో రిలేషన్ షిప్ మేనేజర్ గా ఉద్యోగం చేస్తున్న సతీష్ కి ఉద్యోగం పోవడంతో అక్కడ సుధాకర్ రెడ్డి లేబర్ సప్లయర్ తో పరిచయమై అతనితో కలసి ఫైనాన్స్ వ్యాపారంలో కొనసాగించాడు.అక్కడ కూడా కలసి రాక పోవడం ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవ్వడం తో సుధాకర్ రెడ్డి కి చెప్పకుండానే సతీష్ వైజాగ్ వచ్చేశాడు. దీంతో సతీష్ పై సదరు సుధాకర్ రెడ్డి కోపంగా ఉన్నట్లు తెలిసింది.దీంతో అతను సతీష్ కి తరుచుగా ఫోన్ చేస్తుండేవాడు. సతీష్ ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో అతని భార్య రమ్యకు కాల్ చేసే వాడు.ఇప్పుడు ఈ ఫోన్ కాల్స్ ఆధారంగా మొదట మాకు సుధాకర్ రెడ్డి పై అనుమానం మొదలైంది. మరింత లోతుగా మేము దర్యాప్తు చేస్తే నమ్మలేని నిజాలు వెలుగు చూసాయి. క్రైమ్ సినిమా తరహాలో నడిచిన కథను పూర్తిగా డిపించింది మృతుడి భార్య రమ్య అని తెలిసి మేము షాక్ అయ్యాము. హై స్కూల్ నుంచి భాషా అనే వ్యక్తి తో రమ్యకు ప్రేమ వ్యవహారం ఉండేది.కొన్నాళ్లపాటు ఈ వ్యవహారం సాఫీగా సాగింది. రమ్య ఇంట్లో విషయం తెలియడంతో గొడవలు జరిగాయి. దీంతో రమ్యకు సతీష్ కి ఇచ్చి వివాహం చేశారు. అప్పటికే సతీష్ దుబాయ్ లో పని చేస్తున్నాడు. భాషా కూడా వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. వివాహం తర్వాత సతీష్ రమ్య లు దుబాయ్ వెళ్లిపోయారు.రెండో డెలివరీ కోసం విశాఖపట్నం వచ్చిన రమ్య ఇక్కడ ఉండి పోయింది. ఆ సమయంలో స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ లో భాషా రమ్యను మళ్ళీ కలిశారు. వీరిద్దరి మధ్య మరింత చనువు పెరిగింది. అదే సమయంలో సతీష్ దుబాయ్ నుంచి తిరిగి వైజాగ్ వచ్చేసాడు.ఇద్దరం ఎక్కడికైనా వెళ్ళిపోదామని రమ్యను ఒత్తిడి చేసే వాడు భాషా.అది కుదిరేపని కాదని ఆమె తేల్చి చెప్పడంతో చివరకు తమకు అడ్డు గా ఉన్న సతీష్ ను అంతమొందించేందుకు ఇద్దరూ పథకం వేశారు. ఒకరోజు ముందు రెక్కీ కూడా నిర్వహించి మరుసటి రోజు పదును ప్రకారం వెనకనుంచి సతీష్ తలపై ఐరన్ రాడ్డు తో దాడి చేసి చంపేశాడు. రమ్య కూడా బాషాకు సహకరించింది. తర్వాత ఏమీ తెలియనట్లు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది. భర్తను హత్య చేసి అడ్డు తొలగించుకున్నామని సంబరపడిన కొద్ది గంటలకే మాకు దొరుకి పోతామని ఆమె ఊహించలేదు.

## రెండో హత్య మురళీ ను కూడా పక్క స్కేచ్ వేసి చంపేశారు..



మధురవాడ రిక్ష కాలనీ లో బుడుమూరు మురళి హత్య లో బడుమూరు మృదుల తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి ఏమీ తెలియనట్లు మళ్లీ పోలీస్ స్టేషన్లో భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది.ఆమెపై అనుమానం రావడంతో స్వయంగా నేను రంగులోకి దిగి పూర్తిస్థాయిలో విచారణ చేశాను.విచారణలో పలు నిజాలు వెలుగు చూశాయి.మురళి ఈస్ట్ ఆఫ్రికా లో లెక్చరర్ గా పని చేసేవాడని ప్రతి ఏడాది 60 రోజులపాటు ఇక్కడకు వచ్చి భార్యతో కలిసి ఉండి తర్వాత తిరిగి వెళ్ళిపోయేవాడిని తెలిపారు.ఈ క్రమంలోనే మురళి 2022 జులై 9 వ తేదీన ఆఫ్రికా నుంచి విశాఖ కి వచ్చాడని చెప్పారు.ఆమె ప్రియుడు వర్మ తన భర్తతో ఎట్టి పరిస్థితిలోను కలిసి ఉండవద్దని ఆమెకు హెచ్చరించాడని తెలిపారు. తమ వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్న భర్తను చివరికి హత్య చేయడానికి ఆ ఇద్దరు నిర్ణయించుకున్నారు. 2022 జూలై 10వ తేదీన మురళిని ఆ ఇద్దరు కలిసి హత్య చేశారూ.. అట్ల కర్ర , కుక్కరు మూతతో కొట్టి హత్య చేశారు.ఆ తర్వాత ఆ మృతదేహాన్ని తీసుకువెళ్లి మారికవలస బ్రిడ్జి కింద పడేసి వెళ్లిపోయారు. మృతదేహం దుర్వాసన వస్తూ ఉండటం దానిని ఎవరైనా గుర్తించే అవకాశం ఉండడంతో జులై14 న పెట్రోల్ తో మృతదేహాన్ని తగలబెట్టారు. ఆ తర్వాత మురళి భార్య మృదుల పోలీస్ స్టేషన్ కు వచ్చి తనకేమి తెలియనట్లుగా తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. ఆమె మాటల్లో నాకు అనుమానం రావడంతో సీసీ కెమెరాలు కూడా చెక్ చేశాము. సీసీ కెమెరాలో వారిద్దరూ మృతదేహాన్ని తీసుకు వెళ్తున్నట్లుగా కనిపించింది. దీంతో ఆమె ప్రియుడు వర్మను అదుపులోకి తీసుకుని విచారణ చేసేసరికి పలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో వర్మ అన్ని విషయాలు మాకు చెప్పడం తో దర్యాప్తులో ఆమెకు వర్మతో అక్రమ సంబంధం ఉందని తేలింది.సీసీ కెమెరా, మొబైల్ డేటా కేసు దర్యాప్తునకు బాగా ఉపయోగపడింది. వర్మను,మృదుల ను అరెస్ట్ చేసి జైలు కు పంపము. తాత్కాలిక శారీరక సుఖాలు, డబ్బుపై వ్యామోహం మనిషిని ఎంతనీచానికైనా దిగజారుస్తాయన్నారు. అలాంటి వాళ్లు కట్టుకున్నవాళ్లని, కడుపున పుట్టిన వాళ్లను, జన్మనిచ్చిన వాళ్లని,నా అనుకున్నవాళ్లని మట్టుబెట్టడానికి వెనుకాడటం లేదన్నారు.

# ద్రవ జీవామృతం తయారీపై అవగాహన కార్యక్రమం



**ఆనందపురం, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలోని తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం తయారీ మరియు వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమక్షంలో 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని ప్రత్యక్షంగా తయారు చేసి చూపించారు. ద్రవ జీవామృతం తయారీకి పాడి ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, శెనగ పిండి వంటి సహజ పదార్థాలను ఉపయోగించారు. ఈ జీవ ద్రావణాన్ని పంటల వివిధ దశల్లో వినియోగించడం వల్ల నేల సారత పెరగడం, ఉపయోగకర సూక్ష్మజీవుల వృద్ధి, పంటల ఆరోగ్యం మెరుగుపడటం, రసాయన ఎరువుల ఖర్చులు తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీపీఎం శ్యామల, ఎన్ఎఫ్ఏ హెచ్ఆర్ జెండర్ చక్రవర్తి, ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్పీలు పాల్గొని రైతులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అవలంబించాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ద్రవ జీవామృతం తయారీని ఆసక్తిగా పరిశీలించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మంత్రి లోకేష్ ను కలిసిన కార్పొరేటర్ కెల్లా



**ఆరిలోవ, జనవరి 7, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య మానవ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలసి వార్డ్ సమస్యలను తెలియజేశారు.

# మర్యాదపూర్వక కలయిక



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** బీమిలి ఎమ్మెల్యే గంటా.శ్రీనువాసురావును నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు రావాడ సీతారాం మర్యాదపూర్వకంగా కలిసి ఈ వకాశం కల్పించిన ప్రభుత్వానికి, సీఎంకి కృతజ్ఞతలు తెలియజేసారు. శుభాకాంక్షలు తెలిపిన గంటా.శ్రీనువాసురావు.పూలే -అంబేద్కర్ విజ్ఞానకేంద్రం ప్రధానకార్యదర్శి రౌతు గోపి,బుడతవలస సర్పంచ్ రౌతు.శ్రీనువాసురావు తెలుగుదేశంపార్టీ సినియర్ నాయకులు తదితరులు అభినందించినవారిలో ఉన్నారు

# నకిలీ ఆయుర్వేద మందుల విక్రయాలు..

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**



విశాఖ లో నకిలీ డ్రగ్స్ మాఫియా చెలరేగిపోతోంది. లెక్కకు మించి నకిలీ మందులను మార్కెట్ లలో రిలీజ్ చేసి ప్రజలకు, రోగులకు చుక్కలు చూపిస్తోంది. అధికారులు దాడులు చేస్తున్నా, షాపులు సీజ్ చేస్తున్నా కూడా వారి తీరులో మార్పు కనిపించడం లేదు. ఒకటి కాదు.. రెండు కాదు.. చాలా రోగాలకు లెక్కకు మించి నకిలీ మందులను మార్కెట్లలోకి పంపించి చెలామని చేస్తున్నారు. గుర్తించిన ఎవరైనా అడిగితే ఆయుర్వేదం అంటూ చెప్తున్నారు. ఈ రైట్ ఇప్పుడు విశాఖను పట్టి పీడిస్తోంది. విశాఖలోని లోని నాలుగు, ఐదు పెద్ద పెద్ద ఏరియాల్లో భారీగా నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. విశాఖలో తాజాగా నకిలీ మందుల విక్రయ దారులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు పంజా విసిరారు. ఆయుర్వేద ట్రీట్మెంట్ పేరుతో మోసం మోసం చేస్తున్న వారిపై నిఘా పెట్టారు. నకిలీ బ్రాండ్ తో అనేక ఆయార్వేదా మందులు అమ్మకాలు సాగిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. నకిలీ మందుల విక్రయదారులు వృద్ధులు, కీళ్లనొప్పులు ఉన్నవాళ్లే టార్గెట్ చేసినట్లు తెలుసుకున్నారు. కల్తీ ఔషధాలు అమ్మి ప్రజలను మోసం చేస్తూన్న కేటుగాళ్ళ పై ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఆకస్మిక తనిఖీలలో బెంగళూరుకు చెందిన ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు సోమప్పగా గుర్తించారు. ముఠాపై హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాలలో కేసులు ఉన్నట్లు తెలుసుకున్నారు. ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని ద్వారక పోలీసులకు అప్పగించారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

నకిలీ మందుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రతీ వ్యాధికి అది చిన్నదైనా.. పెద్దదైనా.. వైద్యుడికి చూపించుకోవాలన్నారు. ప్రతిదానికి మెడికల్ షాప్ కి వెళ్లి మందులు తీసుకోవడం కంటే నేరుగా వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని పేర్కొంటున్నారు. విశాఖలో చాలా మెడికల్ షాపులలో నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు ప్రజల నుంచి విద్యార్థులు వస్తున్నాయని అన్నారు. ఆకస్మిక సోదాలలో ఆయుర్వేద నకిలీ మందులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కల్తీ మందులు వాడటం వల్ల చాలా సమస్యలు వస్తాయని తెలియజేస్తున్నారు.

# 3.0 లైట్ హౌస్ ఫెస్టివల్

**విశాఖపట్నం, జనవరి 07, మేజర్‌న్యూస్:** విశాఖ వైభవాన్ని మరింత చాటిచెప్పేలా పోర్ట్, షిప్పింగ్, ఓడరేవుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 09, 10వ తేదీల్లో ఎంజీఎం పార్కులో లైట్ హౌస్ ఫెస్టివల్ 3.0 నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. సముద్ర వారసత్వాన్ని ప్రోత్సహించడం,లైట్ హౌస్ టూరిజాన్ని విస్తరించడం, తీర ప్రాంత ప్రజలను భాగస్వామ్యులను చేయడం లక్ష్యంగా ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫెస్టివల్‌లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు, ఇతర విశేషాలతో కూడిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. వేడుకలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, కేంద్ర టూరిజం మంత్రి సురేష్ గోపి, రాష్ట్ర టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అవుతున్నారని వెల్లడించారు. గతంలో గోవా,పూరీ నగరాల్లో లైట్ హౌస్ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో, విశాఖలో ఈ సారి మరింత వైభవంగా నిర్వహించేందుకు పోర్టు అధికారులు, జిల్లా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ సూచించారు. లైట్ హౌస్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై లైట్ హౌస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, పోర్ట్ అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో మీటింగు హాలులో ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, శానిటేషన్ చర్యఅబశ్రీశ్రీలు చేపట్టాలని, మెడికఅల్ క్యాంపు పెట్టబడంతో పాటు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, బస్సులు ఏర్పాటు చేయాలని,పార్కింగ్, పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు,చేయాలని మెయిన్ స్ట్రీమ్, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విశాఖ నగరానికి పర్యాటక ప్రాధాన్యత మరింత పెరుగుతుందని ఆయఅబశ్రీశ్రీన ఆశాభావం వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులు, పోర్ట్ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో లైట్ హౌస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వీరేంద్ర యాదవ్, విశాఖ పోర్టు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్,కార్యదర్శి రమణమూర్తి, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఏసీ వికాశ్, సెక్రటరీ సాంబమూర్తి,విశాఖ ఆర్డీవో సుధాసాగర్, జీవీఎంసీ, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్,రవాణా,జీవీఎంసీ ,అగ్నిమాపక శాఖ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న కొండ పై సంక్రాంతి సంబరాలు..

**సింహాచలం, జనవరి 07, మేజర్‌న్యూస్:** భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మనరసింహ స్వామి వారి సన్నిధి మరోసారి సంక్రాంతి మహాసంబరాలకు సిద్ధమైంది. సింహాచలం కొండపై కొలువైన అప్పన్న స్వామి వారి ఆలయంలో తేదీ 14-01-2026 బుధవారం నుంచి మూడు రోజుల పాటు సంప్రదాయ వైభవం,ఆధ్యాత్మిక శోభతో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకార సేవలు, సంప్రదాయ హారతులు నిర్వహించనున్నారు. భోగి పర్వదినం రోజున ఉదయం స్వామివారికి స్నపనాభిషేకం, అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. సంక్రాంతి రోజున ఉదయం 9 గంటలకు ప్రధాన ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా స్వామివారు భోగి రోజున ప్రత్యేక అలంకరణలో, సంక్రాంతి నాడు ఆకర్షణీయ పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణం అంతా భక్తిశ్రద్ధతో మారుమోగనుంది. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి వసతులు, పారిశుధ్య చర్యలు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తేదీ 13-01-2026న సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, అలాగే 14-01-2026న ఉదయం 9 గంటల నుంచి ఉత్సవ కార్యక్రమాల ముగింపు వరకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కొనసాగుతాయని తెలిపారు. తేదీ 16-01-2026 (కనుమ) నాడు ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలతో ఉత్సవాలకు ముగింపు పలకనున్నారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని డిప్యూటీ కమిషనర్ సుజాత ఎన్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# సొంత ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

## నేరాల నియంత్రణ అవగాహన సదస్సులో క్రైమ్ ఎస్.ఐ. సూర్యప్రకాష్



**మధురవాడ, జనవరి 07, మేజర్‌న్యూస్:** పీఎం పాలెం క్రైమ్ ఎస్.ఐ ఆధ్వర్యంలో స్థానిక ఐటీ సెజ్, హరిత అపార్ట్మెంట్లో బుధవారం సాయంత్రం క్రైమ్ అవేర్నెస్, నేరాల నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎం పాలెం క్రైమ్ ఎస్.ఐ. ఎస్.సూర్యప్రకాష్ నివాసితులకు పలు కీలక సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లేవారు తమ ఫ్లాట్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉంచరాదు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా సురక్షత ప్రాంతాలలో భద్రపరుచుకోవాలని కోరారు. రోడ్లపై ఒంటరిగా వెళ్లే మహిళలు మెడలోని బంగారు గొలుసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి అపార్ట్మెంట్ కు సీసీ_మెరాలు ఉండేటట్టు చూడాలని, పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు.




## ఎంఇఓ 2గా త్రినాథరావు బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, జనవరి 6, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండల విద్యాశాఖాధికారి-2గా సిద్ధాంతం త్రినాథరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పారసాం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారుఅబశ్రీశ్రీ. ఈయనకు జిల్లా విద్యాశాఖాధికారి ఎంఈఓ 2 గా అదనపు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎంఈఓ 2గా పని చేస్తున్న వి.జ్ఞానశంకర్ అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన త్రినాథరావుకు ఎంఈఓ - 1 యుఎస్ఎన్ మూర్తి, గవర్నమెంట్ స్కూల్ కాంప్లెక్సు హెచ్ఎం సిహెచ్ ఆనందమూర్తి, రామతీర్థం కాంప్లెక్సు హెచ్ఎం ఎం.నగేష్ కుమార్, ఆఫీసు సిబ్బంది, సిఆర్ఎంటీ లు, ఐఈఆర్టికెలు అభినందనలు తెలియజేశారు.

## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో స్వరూపారాణి**



**భోగాపురం, జనవరి 8: మేజర్ న్యూస్ :** సచివాలయాల సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఎంపీడీవో డి.డి.స్వరూపారాణి సూచించారు. బుధవారం భోగాపురం మండలంలో కౌలువాడ రావాడ సచివాలయాలను ఆకస్మికంగా ఆమె సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిర్ణిత సమయానికి నమోదు చేయాలని, కార్యాలయం నుండి బయటకు వెళ్లినపుడు మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. పింఛన్లు, ఈ సర్వీసెస్ క్యాష్ రిజిస్టర్లను తప్పనిసరిగా అప్డేట్ చేయాలని సూచించారు. సిబ్బంది అందరూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలన్నారు. అనంతరం రావాడలో నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ క్యాంప్‌ను పరిశీలించారు.

## శతాయుష్ దాటిన వృద్ధుడికి సన్మానం



**చీపురుపల్లి జనవరి 7 మేజర్ న్యూస్ :** వయస్సులో శతకం దాటిన ఆముదాల అప్పలస్వామి (103)కు ఘన సన్మానం బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. పట్టణానికి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గరివిడి మండలం వెదుల్లవలస గ్రామ వాసి ఆముదాల అప్పలస్వామికి (103) ఏళ్ల వ్యక్తికి చక్కగా ఆరోగ్యంగా ఉంటూ ఇప్పటికీ ఎంత దూరమైనా నడిచి వెళ్లే వ్యక్తికి ఘన సన్మానం ప్రాంతీయ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ రమేష్, వి మోహన్ రావు చేతుల మీదుగా సన్మానం చేశారు. అనంతరం ఆసుపత్రిలో అతని చేతుల మీదుగా భోజనాలు రోగులకు పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో మానవీయత అధ్యక్షులు బీవీ గోవిందరాజులు, గుడివాడ రామ్మూర్తి నాయుడు, పనస రవి, డిఆర్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## విద్యార్థినులు శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి




**నెల్లిమర్ల, జనవరి 6, మేజర్ న్యూస్ :** విద్యార్థినులు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కందుల రేఖ సూచించారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వర్క్ షాపు నిర్వహించారు. శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థినులకు టాలీ కోర్స్, ఎంబ్రాయిడరీ కోర్సుపై శిక్షణ ఇస్తారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు చెప్పారు. వర్క్ షాపునకు ట్రైనర్ గా షిప్ యార్డు విశ్రాంత మేనేజింగ్ డైరెక్టర్ డి సుబ్బారావు వ్యవహరించారు.

రాజేశ్వరి, భాగ్యశ్రీ క్రిస్టల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ నుంచి కోర్డినేటర్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ కె.వాసుదేవరావు, డి.అప్పారావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ జయపాలరావు, రూపావాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిలో నల్లనయ్య పాత్ర కీలకం

### - నగర పాలక సంస్థ ఈఈ ప్రసాద్



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7 (మేజర్ న్యూస్) :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదర్శవంతమైన సేవలు అందిం చారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిఎస్ వివి ప్రసాద్ చెప్పారు. జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ వెళుతున్న నల్లనయ్యను బుధవారం సాయంత్రం నగర పాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గేయ రచయితగా కూడా నల్లనయ్య అందరికీ సుపరిచితులని తెలిపారు. విజయనగరాన్ని అభివృద్ధిలో చేయడంలో నల్లనయ్య కీలకపాత్ర వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆర్. శివరామ కిరణ్, నగర పాలక సంస్థ ఉద్యోగుల సంక్షమ సంఘం అధ్యక్షుడు నరసింగరావు తోపాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయని ద్వారా రూ.1 కోటి విలువ చేసే చెక్కులు పంపిణీ

### - తాజాగా మరో రూ.8 లక్షలు విలువ చేసే చెక్కుల అందజేసినట్లు ఎమ్మెల్యే మాధవి వెల్లడి



**పూసపాటిరేగ, జనవరి 7, మేజర్ న్యూస్ :** ఎంబీఏ కోటమే అధికారంలోకి వచ్చాక తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1 కోటి రూపాయలు విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పేరాపురం గ్రామంలో నియోజకవర్గంలో ఉన్న పలువురు లబ్ధిదారులకు రూ.8.5 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో వివిధ వ్యాధులకు సంబంధించి శాస్త్ర చికిత్సలు చేయించుకున్న వ్యాధిగ్రస్తులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వ అధికారులకు వచ్చాక తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిల్లిమర్ల నియోజకవర్గం కు కోటి రూపాయలు మేరా బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు.

ప్రభుత్వం ఒకవైపు సంక్షమ కార్యక్రమాలనే కాకుండా అభివృద్ధి కార్యక్రమాల కు కూడా ప్రాధాన్య ఇస్తూనే మరోవైపు పేద ప్రజలకు ఆరోగ్య సమస్యల తలెత్తితే వారిని మానవీయ కోణంలో ప్రభుత్వం ఆదుకుంటున్న విషయాన్ని ఎమ్మెల్యే మాధవి గుర్తు చేశారు. నిరుపేద కుటుంబాలు ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకొని వాటి రిపోర్టుల ద్వారా ప్రభుత్వానికి అందజేసిన వెంటనే నిధులు మంజూరు కావడం హర్షణీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, స్థానిక సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, మండల కోఆర్డినేటర్ జమరాజు, పతివాడ శ్రీనివాసరావు, వెంపడం, కందివలస సర్పంచులు సర్పంచు పిన్నింటి కుమార్, దేశెట్టి గణేష్, సతీష్, రమేష్ కుమార్, శరత్తులు పాల్గొన్నారు.

# మెరుగైన కంటి చూపుతో ప్రమాదాలు దూరం

### వాహన చోదకులు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి : రవాణా శాఖ ఉప కమిషనర్ డి.మణికుమార్



**విజయనగరం, డిసెంబర్ 7: మేజర్ న్యూస్ :** కంటి చూపు సక్రమంగా ఉంటే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని రవాణా శాఖ ఉప కమిషనర్ డి. మణికుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో స్పష్టమైన దృష్టి ఎంతో కీలకమని, కంటి చూపులో లోపాల కారణంగా కొన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. అందువల్ల వాహన చోదకులు అప్రమత్తంగా ఉండి, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్లు ఎం.మురళీ కృష్ణ, యు. దుర్గాప్రసాద్, వి.వెంకటరావు, ఎం. శ్రావ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



**నెల్లిమర్ల, జనవరి 6, మేజర్ న్యూస్ :** రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మ సూచించారు. మండలంలోని ఎటి అగ్రహారం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో సస్యరక్షణ కోసం రైతులకు వివరించారు. అధిక మొత్తంలో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాల గురించి వివరించారు. ప్రతిరైతు ఈపంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఓ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేయండి.. భవిష్యత్తు మనదే... మాజీ సీఎం జగన్..

**– డాక్టర్ బాబు మీ పనితీరు బేస్.. యువనేత చైతన్యకు కితాబు.. – దాసన్న ఎలా ఉన్నారు అంటూ.. వాకాబు..**



**నరసన్నపేట, జనవరి 7, మేజర్న్యూస్:** గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని... కష్టపడి పని చేస్తే భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నరసన్నపేట నియోజకవర్గం సారవకోట ముఖ్య నాయకులు. నియోజకవర్గ యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నేతృత్వంలో ఆయన కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే నరసన్నపేట నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన పలు కార్యక్రమాలు బాగా మెచ్చుకున్నారు. అలాగే సారవకోట మండలానికే గుర్తింపు తీసుకువచ్చిన సారవకోట చుప్పులను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు దాసన్న బాగున్నారా అంటూ ఆప్యాయంగా వాకాబు చేశారుఅబశ్రీశ్రీ. అలాగే నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తున్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యను మెచ్చుకున్నారు. జగన్ గారి కలిసిన వారిలో సారవకోట మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ఖూణూ చైర్మన్ నక్క తులసిదాస్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సంయుక్త కార్యదర్శి గెల్లంకి వెంకటరావు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు , మండల రైతు విభాగ అధ్యక్షులు మెండ సూర్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాళ్ళ సింహాచలం, మండల సాంస్కృతిక విభాగ అధ్యక్షులు ఇసై షణ్ముఖరావు , మండల ఇంటలెక్చువల్ విభాగ అధ్యక్షులు పారశెల్లి తేజేశ్వరరావు, మండల ఉప అధ్యక్షులు బొంగు కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి గద్దిబోయిన గోవింద ఉన్నారు. పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ దందాపై ఎమ్మెల్యే గౌతు శిరీష ఉక్కుపాదం

**– ఇకపై ఉపేక్షంచేది లేదు! – అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తూ సంచలన నిర్ణయం – చట్టబద్ధమైన క్వారీలు లేవన్న మైనింగ్ శాఖ**



**పలాస, జనవరి 7, మేజర్న్యూస్:** పలాస నియోజకవర్గంలో కొండలను, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అక్రమ గ్రావెల్ మాఫియాపై స్థానిక శాసనసభ్యురాలు గౌతు శిరీష తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.గతంలో జరిగింది ఒక లెక్క,ఈ రోజు నుంచి మరో లెక్క.అక్రమంగా ఎవరు తవ్వకాలు జరిపినా,వారి వెనుక ఎవరున్నా ఉపేక్షంచేది లేదు అని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.ఈ మేరకు పోలీస్, రెవెన్యూ,మైనింగ్,రవాణా శాఖల అధికారులతో పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు.

**: అధికారులకు పూర్తి స్వేచ్ఛ – నా పేరు చెప్పినా వదలొద్దు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ,నేను చేయని తప్పుకు నిందలు మోయడానికి సిద్ధంగా లేను.ఈ రోజు నుంచి ఏ అధికారిపైనా రాజకీయ ఒత్తిడి ఉండదు.అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను తక్షణమే సీజ్ చేయండి,ఫైన్లు వేయండి,అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేయండి.మీకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాను.ఈ విషయంలో ఎవరు తలదూర్చినా,చివరికి నా పేరు చెప్పినా ఉపేక్షంచవద్దు అని అధికారులకు భరోసా ఇచ్చారు.క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో వీఆర్వోలకు తెలియకుండా ఉండదని,ఇకపై ఎక్కడ అక్రమం జరిగినా సంబంధిత అధికారిదే బాధ్యత అని, వారిని కలెక్టర్‌కు సరెండర్ చేస్తానని స్పష్టం చేశారు.

**– పలాసలో చట్టబద్ధమైన గ్రావెల్ క్వారీలు లేవు : మైనింగ్ ఏడీ విజయలక్ష్మి**

సమావేశంలో పాల్గొన్న మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) బి.విజయలక్ష్మి నియోజకవర్గంలోని పరిస్థితిని వివరించారు.పలాస,మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో కలిపి మొత్తం 21 లీజులు ఉండగా,వాటిలో అత్యధికం పర్యావరణ అనుమతులు, రెవెన్యూ బకాయిలు వంటి కారణాలతో పనిచేయడం లేదు.ప్రస్తుతం పలాస నియోజకవర్గంలో అధికారికంగా పనిచేస్తున్న గ్రావెల్ క్వారీ ఒక్కటి కూడా లేదు అని ఆమె తెలిపారు.అభివృద్ధి పనులకు,ప్రభుత్వ అవసరాలకు గ్రావెల్ అవసరమైతే,సంబంధిత శాఖలు ఉచిత పర్మిట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.వాణిజ్య అవసరాలకు లేదా ప్రైవేట్ వ్యక్తులు క్వారీల కోసం మైనింగ్ శాఖ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక పరిష్కారంగా,ఏపీఎండీసీ ద్వారా వజ్రపుకొత్తూరు మండలంలో రెండు పెద్ద క్వారీలను ప్రతిపాదించామని, అవి అందుబాటులోకి వస్తే సమస్య చాలా వరకు తీరుతుందని ఆమె వివరించారు.

**– ప్రతిపక్షలకు మీడియాకు సూచన**

గత ప్రభుత్వ హయాంలో కొండలు కరిగిపోయినప్పుడు మాట్లాడని వారు, ఇప్పుడు కొండలను రక్షించాలని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ప్రతిపక్షలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.అలాగే అక్రమ తవ్వకాలపై వార్తలు రాస్తున్న మీడియా, ఆ తవ్వకాలు జరుపుతున్న వ్యక్తుల పేర్లను కూడా ప్రచురిస్తే,చర్యలు తీసుకోవడానికి తమకు మరింత సులభం అవుతుందని ఆమె మీడియా ప్రతినిధులను కోరారు.

**– జగన్నాథ సాగరం ఆక్రమణలపైనా చర్యలు**

ఈ సమావేశంలో జగన్నాథ సాగరం చెరువు ఆక్రమణల అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది.ఇప్పటికే 31 సెంట్ల భూమి ఆక్రమణకు గురైందని రెవెన్యూ అధికారుల నివేదిక ఇచ్చారని,దీనిపై ఎంతటివారైనా సరే క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న జేసీబీ,ట్రాన్స్‌పోర్ట్ యజమానులు చట్టబద్ధంగా వ్యాపారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే అనుమతుల ప్రక్రియను "సింగిల్ విండో" విధానంలో సులభతరం చేయాలని కోరారు.మొత్తం మీద ఈ సమావేశం పలాసలో అక్రమ తవ్వకాలపై ప్రభుత్వ కఠిన వైఖరిని స్పష్టం చేసింది.

## ఎం జె పి పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ



**నరసన్నపేట, జనవరి 7, మేజర్న్యూస్:** నరసన్నపేట మండలం గుండివిల్లిపేట లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100 డేస్ ప్రణాళిక పై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది టీఐఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.




## పరిశుభ్రతను మెరుగుపరిచేలా చర్యలు

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జనవరి 7, మేజర్న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జిల్లా ప్రజా రవాణా సంస్థ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతను పాటిస్తూ మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డ్రైవర్ మరియు కండక్టర్ యొక్క ప్రవర్తన, బస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత సీటింగ్ మరియు వెయిటింగ్ ప్రాంతాలు నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం మరియు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, ఆర్టీసీ పరిసరాల్లో గల టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరం ఉన్నచోట అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లకు వెళ్లే దారిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ప్రయాణికులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులతో అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లకు శిక్షణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. స్త్రీ శక్తి అమలలో భాగంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. ఇచ్ఛాపురం బస్ స్టేషన్ కి సంబంధించి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. రోడ్ సేఫ్టీ, పి.జి.ఆర్.ఎస్. కంప్లైంట్స్ తదితర అంశాల గురించి అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా ట్రాన్స్పోర్ట్ అధికారి, సి.హెచ్. అప్పలనారాయణ, శ్రీకాకుళం డిపో మేనేజర్లు ఎం అమర సింహుడు మరియు శర్మ, టెక్కలి డిపో మేనేజర్, శ్రీనివాస్, పలాస డిపోమే.

## భోగాపురం విమానాశ్రయం - వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుచూపుకు నిదర్శనం

**: మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**




**పాతపట్నం, జనవరి 7, మేజర్న్యూస్:** ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనుల వేగవంతం మరియు అభివృద్ధి కేవలం మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషితోనే సాధ్యమైందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి పేర్కొన్నారు. గత ప్రభుత్వం భూసేకరణ పేరుతో కాలయాపన చేస్తే, జగన్ అధికారంలోకి రాగానే కోర్టు వివాదాలను పరిష్కరించి, నిర్వాసితులకు అండగా నిలబడి, భూసేకరణను విజయవంతంగా పూర్తి చేశారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే అన్ని అనుమతులు సాధించి, ప్రతిష్టాత్మకమైన రీతిలో శంకుస్థాపన చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో నిధులు కేటాయించి పనులు పరుగులు పెట్టించారు. ఈ విమానాశ్రయం కేవలం ప్రయాణాలకే కాక, కార్గో రవాణా ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతపు రైతులు, వ్యాపారవేత్తలకు అంతర్జాతీయ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ సిటీగా మార్చాలనే జగన్ సంకల్పంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ ఒక కలికితురాయి అని, దీనివల్ల వేలమంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కొనియాడారు. మాట ఇస్తే తప్పని నైజం జగన్ . భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులను ప్రారంభించి, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను నిజం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని రెడ్డి శాంతి స్పష్టం చేశారు.

# ఆరిలోవ సీతాంజలి స్కూల్ పై చర్యలు శూన్యం

- చక్రం తిప్పుతున్న ఎంఈఓ రవీంద్రబాబు
- విద్యా అధికారులుకు భారీ ముడుపులు

**ఆరిలోవ, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆరిలోవ అంబేద్కర్ నగర్లోని సీతాంజలి స్కూల్ లో పదో తరగతి చదువుతున్న స్టూడెంట్ పై స్కూల్ టీచర్ శాంతి అట్టతో తలపై రక్తం కారినట్టు కొట్టిన టీచర్ తో తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పించామని, స్కూల్ యాజమాన్యానికి ఇటువంటివి మరోసారి జరగకుండా చూసుకోండి అని, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎంఈఓ రవీంద్రబాబు క్షమాపణతో సరిపెట్టారు. సీతాంజలి హై స్కూల్ పై ఎన్నోసార్లు పలువురు ఫిర్యాదులు చేసిన డీఈవో, అధికారులకు పట్టించుకోవడంలేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. డీఈఓ ఆఫీసులో ఎంఈఓ రవీంద్రబాబు చెప్పిందే వేధంగా జరుగుతుందని, వివిధ ప్రాంతాల స్కూలుకు సంబంధించి ఆయనే చక్రం తిప్పుతున్నాడని సమాచారం. ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ లపై ఫిర్యాదులు వస్తే వాటి జోలికి వెళ్లకుండా చక్కగా సర్దు మునిగిస్తారని చెబుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువుకుంటే మా పిల్లలు గొప్పగా చదువుకుంటారని పంపిస్తే టీచర్ల, స్కూల్లో యజమానుల కు బలి అవుతున్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం ముడుపులకు అలవాటు పడి ఇలాంటి స్కూళ్లపై చర్యలు తీసుకోపోవడం చూస్తే పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లిస్తున్నారని చెప్పుకోవచ్చు. చిన గదిలి మండలం డీఈఓ ఆఫీస్ లో పనిచేస్తున్న ఎం ఈ ఓ రవీంద్ర బాబు పై ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఆయన చేస్తున్న వ్యవహార శైలి మార్చుకునేంతవరకు ఆరిలోవలో ఉన్న ప్రైవేట్ స్కూల్ విద్యార్థులపై ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని ఆరోపిస్తున్నారు. సీతాంజలి స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై ఎటువంటి చర్యలు గాని, స్టూడెంట్ ఘటన పై గాని చర్యలు తీసుకోకపోవడం పై విశాఖ జిల్లా కలెక్టర్ స్పందించి ఆ స్కూలు యాజమాన్యం పై కఠిన చర్యలు చేపట్టాలని విద్యా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



# గాడు అప్పలనాయుడు కుటుంబానికి అండగా ఉంటాం

## మంత్రి నారా లోకేష్



**భీమిలి, జనవరి 07, మేజర్‌న్యూస్:** టీడీపీ సీనియర్ నాయకుడు గాడు అప్పలనాయుడు కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. బుధవారం భీమిలి గాడు వారి వీధిలోని అప్పలనాయుడు నివాసానికి వచ్చిన లోకేష్ అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అప్పలనాయుడి మరణ వార్తను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పగా షాక్ కి గురయ్యానని.. టీడీపీ ఆవిర్భావం నుంచి ఎంతో క్రమశిక్షణతో పని చేసిన అప్పలనాయుడు ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నాగవంశీయుల సామాజిక భవనానికి అప్పలనాయుడు పేరు పెడతామన్నారు. అప్పలనాయుడు కుటుంబానికి పార్టీ వెన్నంటి ఉంటుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, కొండ్రు మురళీ మోహన్, వి. ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు,కాళ్ల నగేష్ కుమార్, గొలగాని నరేంద్ర, అక్కరమాని వెంకట్రావు, కసిరెడ్డి దామోదరరావు, బి.ఆర్.బి. నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలనేది నా సంకల్పం..

**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** సాక్ష పత్రిక ప్రచురించిన అసత్య కథనంపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో బుధవారం విశాఖలోని 12 వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019లో టీడీపీ ఎన్నికల్లో ఓడిన వెంటనే తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో కుట్రపూరితంగా తప్పుడు వార్తలు ప్రచురించారని మంత్రి మండిపడ్డారు. 'చినబాబు చిరుతిండికి రూ.25 లక్షలు' అనే శీర్షికతో తన ఫొటోకు క్యారికేచర్ జతచేసి అసత్య కథనం ప్రచురించారని గుర్తుచేశారు. ఆ రోజు నుంచే సాక్షపై న్యాయపోరాటం ప్రారంభించానని చెప్పారు.

### నిజాలు నిర్ధారించకుండా రాతలు అనైతికం

ఎవరిపైనైనా కథనం రాయేటప్పుడు నిజానిజాలు నిర్ధారించుకోవడం, సంబంధిత వ్యక్తి అభిప్రాయం తెలుసుకోవడం మీడియా బాధ్యత అని అన్నారు. అలాంటి కనీస ప్రయత్నం కూడా చేయకుండా తనను కించపరిచేలా కథనం ప్రచురించారని విమర్శించారు. గత ఆరేళ్లుగా ఈ కేసుపై పోరాడుతున్నానని, ఇది ఏడోసారి విశాఖకు రావడం అని తెలిపారు. 'ది వీక్ల మేగజైన్ కూడా ఇదే తరహా కథనం ప్రచురించినప్పుడు నోటీసులు పంపగా, తాను ఆ తేదీల్లో విశాఖలో లేనని ఆధారాలతో నిరూపించానని, ఆ మేగజైన్ క్షమాపణలు కూడా కోరిందని మంత్రి గుర్తుచేశారు.

### ప్రభుత్వ సౌకర్యాలు నేను వినియోగించలేదు

తాను విశాఖకు వచ్చిన ప్రతిసారి ప్రభుత్వ ట్రిట్లు, గెస్ట్ హౌస్‌లు వినియోగించలేదని స్పష్టం చేశారు. తాను ఉపయోగించే వాహనాలు ప్రభుత్వానికి చెందినవి కావని,డీజిల్ నుంచి కాఫీ వరకు ప్రతి ఖర్చును కుటుంబపరంగా భరిస్తున్నామని చెప్పారు. ఇది తన తల్లి నేర్పిన సంస్కృతి అని అన్నారు.

### విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదు..

విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను ఇతర అవసరాలకు మళ్లించాలన్న ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి కొట్టిపారేశారు. రూ.14 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించామని, మూడో బాయిలర్ యాక్టివేట్ చేసి పూర్తి ఉత్పత్తికి తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని, కానీ లాభాల్లో నడవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



### భోగాపురం ఎయిర్ పోర్ట్ విజన్‌తో కూడిన ప్రాజెక్ట్

ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని ఆనాడు జగన్మోహన్ రెడ్డి ఎగతాళి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, ఇది ఒక పెద్ద ఎకో సిస్టమ్ అని చెప్పారు. విమానాల మెయింటెనెన్స్, ఏవియేషన్ సిటీ ఏర్పాటుతో వేలాది ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమన్నారు.

### 99 పైసలకే భూములు ఇస్తే తప్పేంటి..మంత్రి లోకేష్

ఫార్చ్యూన్ఉ500 కంపెనీలకు 99 పైసలకే భూములు ఇస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. ఉద్యోగాల సృష్టే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే కాగ్నిజెంట్, టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలో నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు.

### మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు

మహిళలను అవమానిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమ కార్యకర్తపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువస్తున్నామని వెల్లడించారు. అలాగే శాంతిభద్రతల విషయంలో రాజీ లేదన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. రౌడీషీటర్లు, గంజాయి స్మగ్లర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని చెప్పారు. ప్రజలు ఇచ్చిన హామీ మేరకే ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మరెంత అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# కదిరి బాబురావు తో వాసుపల్లి భేటీ

## దక్షణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**అక్కయ్యపాలెం, జనవరి 7, మేజర్‌న్యూస్:** విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావుతో భేటీ అయ్యారు. జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వచ్చే మార్చి లో జరిగే జీ వీ ఎం సి ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అన్నారు. ఒక బీసీ మహిళను విశాఖ మేయర్ పదవి నుంచి దించేసిన కూటమి కి ఈ ఎన్నికల్లో ప్రజలు గుణ పాఠం చెబుతారని ఆయన జోష్యం చెప్పారు. విశాఖపట్నం దక్షణ నియోజకవర్గం లో వైసీపీ పాటిష్టంగా ఉందాన్నారు. కోటి సంతకాల సేకరణ విజయవంతం చేశామని గుర్తు చేశారు. పార్టీ పరిస్థితి ఇతర విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కే కే రాజు, కుంభ రవి బాబు నేతలు జాన్ వేస్లీ, కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీ వాస్తవ్,సనపల రవీంద్ర భారత్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## - తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు



**ఆరిలోవ, జనవరి 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,12వ వార్డు పార్టీ కార్యాలయంలో వార్డులో ఉన్న వివిధ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు బూత్ కన్వీనర లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో పార్టీ అనుబంధ సంఘాలు పూర్తిగా కమిటీలు వేయాలని, పార్టీ మరింత బలోపేతం చేయాలని రానున్న 2029 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ రాష్ట్రంలో మరొకసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని పార్టీలో చురుగ్గా పాల్గొన్న కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి పార్టీ సహకరిస్తుందని అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ప్రజలకు అనేక సంక్షమ పథకాలు అందించిందని ఆ పథకాలే మళ్లీ మన పార్టీని అధికారం తీసుకొస్తుంది అని పార్టీ క్యాడర్ అంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కొత్తగా సచివాలయానికి సంబంధించి కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అని చెప్పారు. మనమంతా మరొకసారి జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా చేసుకోవాలని తూర్పు నియోజకవర్గానికి 2029 లో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి ఘన విజయంతో విజయం సాధిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ అధ్యక్ష లు సత్తి మందా రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, వార్డ్ అధ్యక్షులు హేమంత్ పాల్గొన్నారు.




## నాలుగు పంచాయతీలకు ఇన్‌ఛార్జ్ కార్యదర్శులు

: ఎండిఓ మహేష్



**రావికమతం, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలో విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పొందిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను బుధవారం రిలీవ్ చేసామని ఎండిఓ మహేష్ తెలిపారు. రావికమతం, గుడివాడ, చిన పాచిల, కన్నంపేట పంచాయతీల కార్యదర్శిలకు ప్రమోషన్లు వచ్చాయన్నారు. వీరిని రిలీవ్ చేసి పరిపాలన సౌలభ్యం కొరకు ఈ పంచాయతీలకు పక్కన ఉన్న కార్యదర్శులను ఇంచార్జ్ గా నియమించమని చెప్పారు రావికమతం పంచాయతీకి మరి పాక కార్యదర్శి రవికుమార్, గుడివాడ పంచాయతీకి మేడివాడ పంచాయతీ కార్యదర్శి దాలినాయుడు, చిన పాచిల పంచాయతీకి కేబీపీ అగ్రహారం కార్యదర్శి హరి ప్రసాద్ కన్నంపేట పంచాయతీకి వమ్మ వరం కార్యదర్శి సత్యనారాయణ లకు అదనపు బాధ్యతలు అప్పగించామని ఆయన తెలిపారు.

## డ్రైవర్లకు ఫ్యామిలీ కౌన్సిలింగ్

**శృంగవరపుకోట, జనవరి 07, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డిపో _. సుదర్శనరావు ఆధ్వర్యంలో బుధవారం ఆక్సిడెంట్ డ్రైవర్లకు "ఫ్యామిలీ కౌన్సిలింగ్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా



నలుగురు డ్రైవర్లు ఫ్యామిలీలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేస్తూ, సరియైన నిద్ర, విశ్రాంతి తీసుకొని మంచి ఆహారపు అలవాట్లతో వుండి పూర్తి ఏకాగ్రత్తతో బస్సు లు నడపాలని తెలియ చేసారు. పాల్గొన్న మహిళ లకు జ్యాట్లు మరియు పండ్లు అందించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సూపరింటెండెంట్ మరియు సెక్యూరిటీ హెడ్ కాన్స్టేబుల్ గారు కూడా పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

- సర్పంచ్ దిమ్మల అప్పారావు



**మునగపాక, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో మెయిన్ రోడ్డు, రోడ్డు పక్కన ఉన్న మట్టి దిబ్బలను సర్పంచ్ దిమ్మల అప్పారావు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు, సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ ప్రజలు కూడా తమ వద్ద ఉన్న చెత్తను రోడ్లపై పడి వేయకుండా, మీ దగ్గర ఉన్న తడి చెత్త పొడి చెత్త డస్ట్ బిన్ లో వేసి మీ దగ్గరకు వచ్చిన పంచాయతీ ట్రాక్టర్ పై వెయ్యాలని సూచించారు.

# అక్రమ లింగ నిర్ధారణపై ఉక్కుపాదం

**- బాలికల రక్షణే లక్ష్యం - పిసిపిఎన్‌డిటి చట్టం అమలులో ఏ మాత్రం సడలింపు లేదు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 07, మేజర్‌న్యూస్:** జిల్లాలో లింగ వివక్షను పూర్తిగా నివారించి బాలికల సంరక్షణకు చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పి సి పి ఎన్ టి టి (ప్రి-కాన్సెప్షన్ ఢ ప్రి-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్) చట్టం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు, నర్సింగ్ హెూంలు, డయాగ్నస్టిక్ సెంటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, పిసిపిఎన్డిటి చట్ట ఉల్లంఘనలు చోటుచేసుకుంటే సంబంధిత కేంద్రాలపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో ఉన్న పరికరాల వివరాలు, రోజువారీగా కేంద్రాలను సందర్శించే రోగుల వివరాలతో కూడిన సరైన రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, బాలికల విలువను తెలియజేసే కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాలని తెలిపారు. పి సి పి ఎన్ డి టి చట్టం సమర్థవంతంగా అమలైతే జిల్లాలో లింగ నిష్పత్తి మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హైమావతి, మహిళా శిశు సంక్షమ శాఖ అధికారి సూర్యలక్ష్మ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎంఆర్ అక్రమ వసూళ్లపై చర్యలేవి?

**- 36 కోట్లు బకాయిలు ఉన్నా పట్టదా? - నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న మైన్స్ అధికారులు - ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి?**




అనకాపల్లి, జనవరి 7, మేజర్ న్యూస్: జిల్లాలోని గనుల నుంచి రెండు నెలలుగా సినరేజి వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చెల్లించకుండా దర్జాగా ప్రభుత్వ ఖజానాకు కన్నం పెడుతున్న ఉదంతం ఇది. మైన్స్ సినరేజి వసూళ్ల కోసం నెలకు 18 కోట్ల రూపాయలు చెల్లిస్తామని టెండర్ పాడి రెండు నెలలు పాటు అనకాపల్లి జిల్లాలో విచ్చలవిడిగా వసూళ్లు చేసి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించకుండా కుంటిసాకులు చెబుతున్నప్పటికీ సదరు ఏఎంఆర్ సంస్థపై మైన్స్ అధికారులు అపారమైన ప్రేమ ఒలకబోస్తుండడం విశేషం. రెండు నెలలుగా సుమారు 36 కోట్ల రూపాయల బకాయిలు పెట్టినా, ఆనలైన్ లో రాయల్టీ బిల్లులు జనరేట్ అవ్వకపోయినా, అనుమతులు, లీజులు లేనిచోట తవ్వకాలు చేస్తున్నా మాకు సంబంధం లేదు అన్న చందంగా జిల్లా మైన్స్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇదేమిటీ సార్ అని మీడియా ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామని, తదుపరి సమాచారం కోసం డీడీ విశాఖపట్నం వద్ద సంప్రదించాలంటూ సమాధానం ఇస్తుండడం విచాకరం. రాష్ట్రంలోని పలు జిల్లాల పరిధిలో సినరేజి/రాయల్టీ టెండర్లును ఏఎంఆర్ సంస్థ దక్కించుకుంది. కాగా అనకాపల్లి జిల్లా పరిధిలో మొదటి నెలకు గాను రూ.18 కోట్లు టెండర్ పాడుకోనగా నిర్వహణా సిబ్బంది వ్యయంతో కలిపి దాదాపుగా రూ.20 కోట్లు వరకు సినరేజి వసూలు కావలసి ఉండగా రూ.15 కోట్లు మేర వసూలు అయినట్లు, రెండవ నెల కూడా దాదాపుగా అంతే మేర నష్టం వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయినప్పటికీ మిగిలిన జిల్లాల పరిధిలో కూడా ఇదే సంస్థ టెండర్లు చేజిక్కించుకున్నందున వచ్చింది పెద్ద నష్టం కాదులే అని పలువురు విశ్లేషకుల వాదన. మరి కేవలం అనకాపల్లి జిల్లా వరకు మాత్రమే గడచిన రెండు నెలల టెండర్ బిల్లు రూ.36 కోట్ల రూపాయలు చెల్లించలేదా లేక రాష్ట్రంలో మిగిలిన చోట్లా కూడా ఇలానే చెల్లించకుండా ఉందా అనేది రాష్ట్ర గనుల శాఖకే ఎరుక. మైన్స్ అధికారుల ఉదాసీనత వలన అనకాపల్లి జిల్లాకు క్వారీ, క్రషర్ యాజమాన్యాలకు, ప్రభుత్వానికి భారిగా నష్టం వాటిల్లనుందా? ప్రభుత్వ ఖజానాకు ఏఎంఆర్ సున్నం పెట్టనుందా? లేక పాడిన టెండర్ ప్రకారం చెల్లింపులు చేయనుందా? వేచిచూద్దాం!

# అనుమతులకు మించి నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ సీరియస్

సూర్య ఎఫెక్ట్

**అనకాపల్లి, జనవరి 7, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జీవీఎంసీ భవన నిర్మాణ అనుమతులకు మించి, ప్లాన్లకు తూట్లు పొడిచి నిర్మాణాలు జరుగుతున్న విషయంపై నేటి దినపత్రిక 'సూర్య' లో " జీవీఎంసీ ప్లాన్లకు తూట్లు" శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు జీవీఎంసీ జోన్-10, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బుధవారం స్పందించారు. తీసుకున్న ప్లాన్లకు కట్టిన నిర్మాణాలకు వ్యత్యాసం ఉన్నందున సదరు అక్రమాలను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. అక్రమంగా చేస్తున్న నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ నోటీసులు జారీచేసినా లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భవనం అక్రమాలు తొలగించేందుకు సిద్ధం అయ్యారు. పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది సహాయంతో పల్లివారివీధిలో ఒక భవనం పిల్లర్, సమీపంలోని ఒక భవనం అనుమతి లేకుండా నిర్మిస్తున్న శ్లాబు పనులను నిలిపివేశారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు మీరితే ఎంతటి నిర్మాణా.








## రైతుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించే బ్యాలెట్ బాక్స్ టెస్ట్



**పాచిపెంట, జనవరి 7, మేజర్ న్యూస్ :** పొలం బడి నిర్వహించే గ్రామాలలో 14 వారాల పాటు నిర్వహించే పొలం బడి కార్యక్రమంలో పొలంబడి నిర్వహణకు ముందుగా పంటలను పండించడంలో రైతులకు ఎంత మేర శాస్త్రీయ పరిజ్ఞానం ఉన్నదో తెలుసుకుని 14 వారాల తర్వాత మరల ఎంత మేర అవగాహన పెరిగిందో తెలుసుకోవడానికి బ్యాలెట్ బాక్స్ టెస్ట్ ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో కోస్ట్ వలస గ్రామంలో రెండవ వారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటలపై ఆశించే పురుగులు, తెగుళ్ల ఎరువులు వంటి వాటిపై మేర అవగాహన ఉందో తెలుసుకోవడానికి బ్యాలెట్ బాక్స్ టెస్టును నిర్వహించారు.

# రాత్రి పూట వైద్యులు అందుబాటులో ఉండండి

### మెరుగైన వైద్యసేవలు అందించి.... రాష్ట్రంలోనే సీతంపేట ఆసుపత్రికి పేరు తెండి : ఎమ్మెల్యే జయకృష్ణ





**సీతంపేట జనవరి 7మేజర్ న్యూస్ :** సీతంపేట ఏరియా ఆసుపత్రి అంటే ఇప్పటికే మంచి వచ్చిందని అయితే రాత్రిపూట కూడా వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించి రాష్ట్రంలోనే సీతంపేట ఆసుపత్రి కి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆకాక్షంచారు. బుధవారం సీతంపేట ఏరియా ఆస్పత్రిలో సూపరెండెండెంట్ బి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆసుపత్రి అధివృద్ధి నిధులు పై జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే జయకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డోలీలు మోతలు ఇకవుండవని ప్రతి గిరిజన గ్రామానికి రోడ్స్ నిర్మాణాలు జరుగున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాల మౌలిక సదుపాయాలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆసుపత్రి కి అవసరమైన మౌలిక సదుపాయాలకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని, నిధులు కోసం ఆరోగ్య శాఖామంత్రి దృష్టికి తీస్తుళ్తానని భరోసా ఇచ్చారు.వైద్యాధికారులు,స్టాఫ్ నర్స్, ఇతరత్రా ఖాళీలు భర్తీకి చర్యలు చేపడతామన్నారు. కొత్తగా నిర్మించిన ఆసుపత్రి కాబట్టి పరిశు ద్ధి కార్మికులను పెంచాలని సూపరెండెంట్ శ్రీనివాసరావు కు సూచించారు. డాక్టర్స్‌కు హెల్ప్ చేసేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని వారికి ప్రత్యేక డ్రస్ కోడ్‌ను కేటాయించాలని జయకృష్ణ సూచించారు. ఇప్పటికే 120 డెలివరీ కేసులు చేస్తున్నారంటే గొప్పవిషయమని వైద్యులను ఎమ్మెల్యే జయకృష్ణ అభినందించారు.బ్లెడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని, రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అభివృద్ధి కమిటీ సభ్యులు రవణమ్మ,సంధ్యారాణి, చంద్ర శేఖర్ లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆరోగ్య శ్రీకింద 33లక్షలు అందబాటులో ఉన్నాయని నిరుపేద వైద్య సేవలకు వెచ్చిస్తున్నామని సూపరెండెంట్ శ్రీనివాస్ రావు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మౌలిక సదుపాయాలతో పాటు మందులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జయకృష్ణ సూపరెండెంట్‌కు ఆదేశించారు. అలాగే వైటిసిలోనున్న గర్భిణీల కేంద్రాని సీతంపేట ఆసుపత్రికి మార్చాలని సిబ్బంది కోరగా పీఓ అనుమతి తో మార్చుకోవాలని ఎమ్మెల్యే బదులిచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు యూ ఉదయ్ కుమార్, ఐ.పవన్, రాజేష్, చంద్ర రావు,మురళి, తదితరులతో పాటు వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాంచాలిలో 927 పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**పాచిపెంట, జనవరి 7, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీ భూమి -మీ హక్కు అనే కార్యక్రమాన్ని చేపట్టి రైతుల పక్షపాతిగా నిలిచారని పాచిపెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మండలం పాంచాలి గ్రామంలో ఆర్ఐ రమణ ఆధ్వర్యంలో 927 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. రైతుల పక్షపాతి అనడానికి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకార్యక్రమం ఉదాహరణగా మీరంతా భావించాలని పేర్కొన్నారు. మండలం పాంచాలి రెవెన్యూ గ్రామాలలో గ్రామ సదస్సు ఏర్పాటు చేసి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణ అధ్యక్షత వహించారు. రెండు రెవెన్యూ గ్రామాల పరిధిలో 927 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆర్ఐ రమణ తెలిపారు. పాంచాలి సర్పంచ్, మండలం పార్టీ ప్రెసిడెంట్ యుగంధర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పరుగులు తీయడానికి మంత్రి సంధ్యారాణి కృషి ఫలితమేనని ఆయన తెలిపారు. వచ్చే రోజులలో నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధికి ఆమె కృషి చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. గ్రామ సభలను ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిటి డిప్యూటీ తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ



**పార్వతీపురం, జనవరి 07, మేజర్ న్యూస్ :** ఈనెల 9న పార్వతీపురం పట్టణ శివారు నవిరి కాలనీ వై జంక్షన్ వద్ద భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలియచేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అధ్యక్షతన జరగవలసిన ఈ సమావేశం ఆయన అమరావతికి వెళ్లిన నేపథ్యంలో తాను నిర్వహిస్తున్నానని, తెలుపుతూ, కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన భారతీయ జనతా పార్టీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ప్రధాన నగరాలన్నిటిలోనూ మాజీ ప్రధాని భారతరత్న వాజ్ పేయ్ విగ్రహాలు ఆవిష్కరణలు జరుగుతున్నాయని, ఆ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు, టిడిపి కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీతో నాయకులందరూ కదలి వస్తారని, మన జిల్లా కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణకై, బా.జ.పా. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌తో పాటుగా, జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్వతీపురం సాలూరు పాలకొండ కురుపాం ఎమ్మెల్యే లతో పాటుగా బిజెపి, టిడిపి జనసేన ముఖ్య నాయకులు, హాజరవుతున్నారని తెలిపారు.

## గిరిజన శాఖ మంత్రిని కలిసిన పలువురు



**సీతానగరం జనవరి 7 మేజర్ న్యూస్ :** గిరిజన శాఖ మంత్రివర్యులు సాలూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర కొప్పులవెలమ డైరెక్టర్ గొట్టపు వెంకటనాయుడు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మి నాయుని లక్ష్మణరావు . సీతానగరం మండలం, మాజీ జెడ్పిటిసి తెంటు వెంకటఅప్పలనాయుడు కలిసి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె పార్టీలో జరుగుతున్న కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం

- పరిశీలించిన సెంట్రల్ నో ఆఫీసర్ వి.సుగుణాకరరావు
- ఏపీడిలు శ్రీహరిరావు, త్రివిక్రమ రావు,ఎంపిడివో పైడితల్లిలు





**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర జలశక్తి జన భాగీరధీ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ వి సుగుణాకరరావు బుధ వారం పరిశీలించారు. ఈమేరకు మండల పరిధిలోని రావుపల్లి గరుగుబిల్లి, గొట్టివలస, శివ్వాం, దళాయివలస, బురదవెంకటా పురం, రాయిందొరవలస, కొంకడివరం, సంతోషపురం,నాగూరు, లఖనా పురం గ్రామ పంచాయతీల్లో సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సుగుణాకరరావు ఉపాధి హామీ పథకం అధికారంతో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులుతో పాటు పంట కాలువల పూడిక తీత పనులు, ఫారం పాండ్స్ తదితర పనులను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈపరిశీలనలో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ లు గుంట్రెడ్డి శ్రీహరిరావు,టి త్రివిక్రమరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, సంతోషపురం, రావు పల్లి, గొట్టివలస గ్రామ పంచా యతీల సర్పంచులు అంబటి తవిటినాయుడు (రాంబాబు), బొంతాడ మహేశ్వరరావు(మహేష్), బోను చంద్రినాయుడు, మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మామిడి ఈశ్వరమ్మ,ఈ సీ దాసరి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయ కులు కొట్నాన నిర్మల, ఎం ఉమామ హేశ్వరి, మరిశర్ల హరికృష్ణ, క్షత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ,మత్రాపు శంకర్రావు, గాడి వెంకటనాయుడు,నగిరెడ్డి ఆదినారా యణ, అల్లు అశోక్ కుమార్, శివ్వాల సత్యనారాయణ, గుంట్రెడ్డి కళ్యాణి, మామిడి రాధ తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంటలలో యాజమాన్య పద్ధతులపై అవగాహనా సదస్సు



లక్కవరపుకోట జనవరి 7 (మేజర్ న్యూస్) : మండలం లోని రైతులు రబీ పంటలలో చేపట్టివలిసిన మేలైన యాజమాన్య పద్ధతులుపై కిత్తన్నపేట రైతు సేవా కేంద్రశీ పరిధిలో గల రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం పీఎం-ఆర్‌వి వై - డీపీఆర్ -2025-26 పథకంలోభాగంగా అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా, జిల్లా వనరుల కేంద్రం సమన్వయ కర్త భారతి అలాగే డి పి ఏం ఆనంద రావు లు విచ్చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది రైతులకు మొక్కజొన్న పంటలో కలుపు నివారణ, సమగ్ర పంటల సాగు సస్యరక్షణ, నానో యూరియా మరియు నానో డిఏపి ఆవశ్యకత గురించి , జీవన ఎరువులు వాడకం, బయో పెస్టిసైడ్ గురించి వివరించారు.

ఆనంద రావు, ప్రాజెక్ట్ మేనేజర్,ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం సేంద్రియ సాగు పద్ధతులు,భూసారం పెంపుదల, ప్రభుత్వ లక్ష్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వి.హరి కృష్ణ, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువులు లభ్యత, అపరాలు యాజమాన్యం, ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి వివరించారు. పి.పద్మ, ఉద్యాన అధికారి మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్ సాగు పద్ధతులు, ప్రభుత్వం రాయితీ, మార్కెటింగ్ తదితర వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పి.నిర్మల, వ్యవసాయ అధికారిని, జిల్లా వనరుల కేంద్రం, విజయనగరం , శ్రీ.కలవపల్లి జగ్గన్న దొర,ఎంపీటీసీ సబ్బులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన శాఖ విస్తరణ అధికారి,గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ పెద్దలు , పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం

## ట్రూ డౌన్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది ఎమ్మెల్యే కోళ్ల



లక్క వరపు కోట జనవరి 7 (మేజర్ న్యూస్) : విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కీలక చర్యలు తీసుకుంటున్నారని ఎస్ కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ప్రజల సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, కొత్త హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుళ్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళానికి గురైందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగమని, అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో నుంచి దిగే నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు రాష్ట్రంగా నిలిపారని గుర్తు చేశారు. అయితే జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకార సమయంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల అరాచక పాలనలో 9 సార్లు చార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపాడని ఆరోపించారు. విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారని విమర్శించారు. ఈ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందని తెలిపారు. ఇటీవల 2019ఉ2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ ఏపీ ఈఆర్సీ లేఖ రాసినా, ఆ భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 1999లో ఏపీ ఈఆర్సీ ఏర్పడినప్పటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ చార్జీలు నమోదు కావడం సీఎం చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణల ఫలితమన్నారు. ట్రూ డౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.3.50 వసూలు చేయగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కి తగ్గిస్తూ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో యూనిట్‌కు రూ.5.19కి విద్యుత్ కొనుగోలు చేస్తే, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందన్నారు. కాలానుగుణంగా తక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తూ, రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. సోలార్, పవన విద్యుత్ విస్తరణ లక్ష్యంగా ముందుకు సాగుతూ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి చరిత్రాత్మక నిర్ణయాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బి సి సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు పి ఏ సి ఎస్ చైర్మన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# అన్నమనాయుడు వలస గ్రామంలో పొలం పిలిపిస్తుంది కార్యక్రమం



బొబ్బిలి, జనవరి 07: మేజర్ న్యూస్ : పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని చింతాడ పంచాయతీ పరిధిలోని అన్నమ నాయుడు వలస పరిధిలో బుధవారం వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు ఆద్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా రబీ పంటలో వేస్తున్న వరి నారుమడులు మరియు నాట్లు పరిశీలించడం జరిగినది. నాట్లు వేసేటప్పుడు విధిగా నారు కట్లను కొనలు తుంచి వేసుకోవడం వలన వారిలో కాండం తొలిచే పురుగు గుడ్లను గుడ్ల సముదాయాన్ని ప్రధాన పోలములోకి ప్రవేశించకుండా నివారించవచ్చని అలాగే దమ్ములో సింగిల్ సూపర్ ఫాస్ట్ ఎరువును అదేవిధంగా జింక్ ను ఎకరానికి 10 కేజీలు చొప్పున వాడు కున్నచో రెండు పంటలు పండించిన చోట ప్రధానంగా కనిపించే జింక్ లోపల నివారణను అరికట్టవచ్చని రైతులుకి అవగాహన కల్పించడం జరిగింది. వరి పంటలో అధిక మోతాదులో యూరియా వాడకాన్ని నివారించాలని ఎకరానికి 90 కేజీల కంటే ఎక్కువ యూరియా వాడకూడదని దాని వలన కలిగే అనర్థాలను రైతులకు వివరించడం జరిగినది. ఇందులో చింతాడ గ్రామ వ్యవసాయ సహాయకురాలు అలజంగి సుశ్మిత పాల్గొనడం జరిగింది.

# యూరియాపై ఆందోళన పడాల్సిన అవసరం లేదు

**- బంగార్రాజు చొరవతో రైతులకి అందుబాటులో యూరియా**

**- తెదేపా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దల్లి వెల్లడి**



పూసపాటిరేగ, జనవరి 7, మేజర్ న్యూస్ : రైతుల పంటలకు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నందున రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని తెదేపా రాష్ట్ర నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి స్పష్టం చేశారు. రైతులు యూరియా కొరత అంటూ ఆందోళన వ్యక్తం చేయడంతో తెదేప నాయకుడు దల్లి ముత్యాల రెడ్డి రాష్ట్ర మార్కెట్ మార్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజును కలిసి పంటలకు అవసరమైన యూరియా కొరతపై ప్రత్యేకంగా చర్చించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కావలసిన యూరియా అందుబాటులో ఉందని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా బంగార్రాజు స్పష్టం చేసినట్లు ముత్యాల రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న సొసైటీలు, గ్రామాల్లో ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాలకు కూడా అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉండే విధంగా బంగారు రాజు చర్యలు తీసుకోవడం సంతోషంతో తగ్గ విషయమని ముత్యాల రెడ్డి అన్నారు. ఈ విషయంలో రైతులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుల పంటలకు కావలసిన యూరియాను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని ఈ విషయాన్ని రైతులు కూడా గమనించాలని ముత్యాల రెడ్డి ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి అన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణమ్మకు ఘన నివాళి



తెర్లాం, జనవరి 7 మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ ఉద్యమ నేత ఉపాధ్యాయ ఉద్యమ తొలి గురువు స్ఫూర్తి ప్రదాత ఉపాధ్యాయ లోకపు ప్రాతిస్మరణీయుడు మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణమ్మకు తెర్లాశీ మండల ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం వెలగవలస పాఠశాలలో అధ్యక్షులు బి తిరుపతిరావు అధ్యక్షతన మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏ పి టి ఎఫ్ సలహాదారుడు వి. ధనంజయ నాయుడు మాట్లాడుతూ మార్పు బాలకృష్ణమ్మ ఏపిటిఎఫ్ 1938 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఐక్య ఉద్యమాలకు పునాది వేసి ఫ్యాప్టో జనరల్ సెక్రటరీగా ఉపాధ్యాయులను ఏకతాటిపై నడిపించిన ఘనత మార్పు బాలకృష్ణమ్మ కి చెల్లిందని ఆయన కొనియాడారు. ప్రభుత్వంపై పలు సమస్యలు సాధన పట్ల ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారని అలాగే రైతాంగ సమస్యలపై పోరాడిన అతనిని 1969 లో అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించిందని ఈ సందర్భంగా తెలియజేశారు. తనే స్వయంగా డాక్యుమెంట్ వినిపించి నిర్దోషిగా బయటకు వచ్చిన మహోన్నత వ్యక్తిగా ఆయన భావించారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి కోట గోపాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఉత్తరాంధ్ర శాసన మండల సభ్యునిగా 1974 నుంచి 1985 వరకు విశిష్టమైన సేవలు అందించి ప్రజా సమస్యలు ఉపాధ్యాయ సమస్యలు శాసనమండలిలో గొంతు విప్పి గర్జించిన మహనీయుడని శ్లాఘించారు. తాను సాగించిన పోరాట ఫలితంగా మందసప్రాంత రైతన్నకి నీటి లభ్యతను చేకూర్చే కళింగ దళ్ డ బార్ సింగ్ నీటి ప్రాజెక్టులు నిర్మాణ దశకి చేరాయి అన్నారు .రాష్ట్ర కౌన్సిలర్ గుల్లిపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి ఎన్నో ప్రయోజనాల సమకూర్చి పెట్టిన నిరాడంబర నిస్వార్థ జీవి అనీఆయన సేవలు ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయుడు బంగారు నాయుడు మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయ పొందుతున్న సమస్త సౌకర్యాలు మాకు బాలకృష్ణమ్మ అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీ రామారావు ప్రభుత్వములో ఎమ్మెల్సీగా కొనసాగుతూ ఆయన ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకొచ్చి సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెరుపులు మధుసూదన్ రావు ఏ రామకృష్ణ ఏ సత్యనారాయణ కృష్ణ గౌరీ శంకర్ రామలక్ష్మ ఈశ్వరమ్మ కే సింహాచలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకులకట్టలో 'దీపం 2.0' అమలు

– 30 కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు



**బాడంగి, జనవరి 7, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేస్తున్న దీపం 2.0 పథకం ఆకులకట్ట గ్రామంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారు. గ్రామ సర్పంచ్ యు.సత్యనారాయణ స్థానిక యంత్రాంగంతో కలిసి అర్హులైన మహిళలను గుర్తించి, దరఖాస్తుల స్వీకరణలో సహకారం అందించారు. అలాగే గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకొని 30 కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా బుధవారం పూర్తి చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి లోపాలు లేకుండా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కామధేను అవార్డు అందుకున్న చిలకలపల్లి శ్రీనివాసరావు



**బొబ్బిలి, జనవరి 07 (మేజర్ న్యూస్) :** చిత్తూరు జిల్లా తిరుపతిలో కచ్చపి అడిటోరియంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారు కామధేను అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం జరిగింది. రాష్ట్ర స్థాయి సోషల్ సర్వీస్ కేటగిరి కింద విజయనగరం జిల్లా నుండి బొబ్బిలి మున్సిపాలిటీలో ఉన్న ఇందిరమ్మ కొలనీకి చెందిన చిలకలపల్లి శ్రీనివాసరావును కామధేను అవార్డుకి ఎంపిక చేసి, విశ్వాగురు వరల్డ్ రికార్డ్స్ సీఈఓ డాక్టర్ సత్తివోలు రంబాబు మరియు ప్రైమ్ 9 న్యూస్ సీఈఓ పైడికొండల వెంకటేశ్వరావు,డైరక్టర్ కొండ నరేంద్ర కలిసి చిలకలపల్లి శ్రీనివాసరావుకి కామధేను అవార్డ్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాస్యబ్రహ్మ డాక్టర్ బ్రహ్మానందం, విశిష్ట అతిధిగా ఏపీ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరి ప్రసాద్, తిరుపతి ఎంఎమ్మెల్యే, ఎంఎమ్మెల్సీ, తిరుపతి మున్సిపాలిటీ చైర్మన్, ముఖ్యనాయకులు, విద్యవేత్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాటికి చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**బొబ్బిలి, జనవరి 7 మేజర్ న్యూస్ :** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా చెత్త రహిత గ్రామాలు గా తీర్చి దిద్దాలని ఎంపిడిఓ పి రవికుమార్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.ఈ మేరకు బుధవారం బొబ్బిలి మండలంలో కోమటిపల్లి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి చెత్త రహిత గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్న కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీ కార్యదర్శి సమక్షంలో చేస్తున్న చెత్త క్లీనింగ్ చేస్తున్న దృశ్యం. స్థానిక ఎంపీడీవో రవికుమార్ పంచాయతీ కార్యదర్శి డిప్యూటీ ఎంపీడీవో జిఎస్డబ్ల్యూఎస్ మౌళి మరియు మండల ఎస్ బి ఎం కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం బొబ్బిలి మండలంలో చింతాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలల సందర్శించారు.స్థానిక ఎంపీడీవో రవికుమార్ వారి వెంట సర్పంచ్ గారు ఎంపీటీసీ గారు సెక్రటరీ గారు సచివాల సిబ్బంది ఉన్నారు. స్థానిక మాస్టారు షణ్ముఖ రావు భోజనం గురించి పాఠశాల పరిశు భ్రత గురించి అదే విధంగా విద్య గురించి తెలియపరిచారు.అలాగే మండలంలో శివడవలస గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని పరిశీలించారు. సర్వేను వేగవంతం చేయాలని సంబంధించిన సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.

## బూత్ స్థాయిలో ఎన్నికల ఏజెంట్లు జాబితా రాజకీయ పార్టీలు అందజేయాలి : తహాశీల్దార్ శ్రీను



**బొబ్బిలి, జనవరి 07: మేజర్ న్యూస్ :** గౌరవ భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం మరియు గౌరవ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వారి సూచనలు ప్రకారం, ప్రతీ నెల మొదటి/రెండవ వారంలోగా రాజకీయ పక్షల సమావేశాన్ని బుధవారం తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించారుఅబశ్రీశ్రీ. ఈ మేరకు సహాయ ఎన్నికల నమోదు అధికారి, నెంబర్ 14, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం ఓ తహసీల్దార్, బొబ్బిలి వారి అధ్యక్షతన, తహసీల్దార్ వారి కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని జాతీయ/ప్రాంతీయ పార్టీల యొక్క అధ్యక్షులు లేదా వారి ప్రతినిధులుతో ఈదిగువ ఉదహరించిన అంశములపై చర్చించబడినవి.ప్రతీ పోలింగ్ కేంద్ర కేంద్రముకు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ నియామకం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. కావున అందరూ పొలిటికల్ పార్టీస్ ప్రతినిధులు వారి వారి పార్టీలకి తగ్గట్టుగా ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రమునకు ఒక బి.ఎల్.ఏ(బూత్ స్థాయి ఏజెంట్) చెప్పున మొత్తం లిస్టు వివరములతో పోలింగ్ కేంద్రం వారిగా మొత్తం 264 పోలింగ్ కేంద్రంలకు ఒక్కొక్కటి చెప్పున వారు వివరములు మాకు రెండు రోజుల్లో సమర్పించవలెనని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలుపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు అనగా బిల్డింగ్ పూర్తి శిదిలావస్థలో ఉన్న యెడల అందరు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రకారం సదరు పోలింగ్ కేంద్రాలను అనగా ప్రస్తుత పోలింగ్ కేంద్రముల స్థానంలో అందుబాటులో అక్కడే ఉన్న నూతన ప్రభుత్వ కార్యాలయం/భవనంలోకి మార్చుటకు అవకాశం ఉండునని చర్చించడం జరిగింది.పోలింగ్ కేంద్రాల్లో వసతులు అనగా బేసిక్ మినిమం ఫెసిలిటీస్ విషయమై చర్చించడం జరుగింది. ఫోటోలు స్పష్టంగా లేనివి మరియు పేర్లు తప్పుగా నమోదైన వాటిపై ఫార్మేట్ లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ విషయమై సంబంధిత బూత్ స్థాయి అధికారులకు విచారణ సమయంలో సహకరించవలసిందిగా రాజకీయ పక్షన కోరడమైనది.ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ నుండి బొబ్బిలి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు గారు, తెలుగుదేశం పార్టీ రూరల్ నుండి బొత్స కిషోర్ గారు, వైయస్సార్సీపి నుండి తమ్మిరెడ్డి దామోదరరావు గారు, సిపిఎం నుండి రెడ్డి శంకరరావు గారు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అక్యారపు అప్పారావు మరియు జనసేన పార్టీ తరపు నుండి రామలక్ష్మ హాజరైనారు.

## సొసైటీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోరుతూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

– ప్రభుత్వం స్పందించకుంటే ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధం – డిసిసిబి బ్యాంకు వద్ద ఆందోళనను ఉధృతం చేసిన ఉద్యోగులు



**పూసపాటిరేగ, జనవరి 7, మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి ఇటువంటి అదనపు హార్దిక భారం పడని సొసైటీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తూనే ఉంటామని పూసపాటిరేగ డిసిసిబి బ్రాంచ్ పరిధిలో ఉన్న సొసైటీ ఉద్యోగ సిబ్బంది పేర్కొన్నారు. డిసిసిబి కార్యాలయాల వద్ద గత మూడు రోజులుగా తమ డిమాండ్ల సాధనకై రిలే నిరాహార దీక్షలకు పూసపాటిరేగ వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల తో పాటు డెంకాడ, వెంపడం, కుమిలి, లంకలపల్లి పాలెం, భోగాపురం, పోలిపల్లి వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలకు చెందిన ఉద్యోగ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొంటూనే ఉన్నారు. అందులో భాగంగా బుధవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో సంఘాల ఉద్యోగ సిబ్బంది తమ నాణ్యమైన డిమాండ్లను పరిష్కరించాలను కోరుతూ డిసిసిబి కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం ఇచ్చారు పాలసీ నామాలు చేయడమే కాకుండా2019, 24 లకు సంబంధించిన పెండింగ్లో ఉన్న మధ్యంతర భృతిని తక్షణం చెల్లించాలి. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ సీలింగ్ను రూ. రెండు లక్షల కే పరిమితం చేస్తున్నారు. సీలింగ్ విధానాన్ని తొలగించి గ్రాడ్ డ్యూటీ చట్టాన్ని సవరించి ఆ మేరకే చెల్లింపులు చేయాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా సహకార సంఘాల ఉద్యోగులు కూడా 62 ఏళ్ల వయసు కు రిటైర్మెంట్ అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించడమే కాకుండా సర్వీసులో ఉద్యోగం మరణిస్తే 20 లక్షల పాలసీని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ సంఘాలు పరిధిలో ఉన్న రైతులకు డిసిసిబి బ్రాంచ్ ల ద్వారా రుణాలు అందజేయడం వల్ల పిఏసిఎస్ సొసైటీలు నిర్వీర్యం అయిపోతున్నందున సొసైటీల ద్వారానే రుణాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని సొసైటీలోనూ బలోపేతం చేయాలని పేర్కొన్నారు. సొసైటీ సంఘాల చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు డిసీసీబీ సీఈవో సతీష్ సంఘీభావం తెలపగా ఈ దీక్షలో ఏవి సత్యనారాయణ, ఈశ్వర రావు, ఏ సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి : జెసి రాజు



**బొబ్బిలి, జనవరి 07: మేజర్ న్యూస్ :** గడచిన 18 రోజులుగా బంగ్లాదేశ్లో మైనారిటిలైన హిందువులపై జరుగుతున్న దాడులను, హత్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు కోరారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 18 రోజుల్లో 7 హిందువులను హతమార్చటం అత్యంత దారుణ మైన సంఘటన అని అన్నారు. హిందువుల నివాసాల మీద దాడులు చేయటం, హత్య చేయటంతీవ్రంగా ఖండించాల న్నారు. ఏదేశ ప్రజలైన మెజారిటీ, మైనారిటీ అనే తారతమ్యం లేకుండా సామరస్య దొరణితోనే అభివృద్దిసాధించాలని, మతఛాందస్సులతో సంఘర్షణలు, అధికారంతో దాడులు, హత్యలు చేయటం అనాగరికులు ,పిరికి వారు చేసే పనని అన్నారు. కారణాలు ఏమైనా దాడులు చేయటం, హత్యలు చేయటం సమంజసం కాదన్నారు.నిన్న రాత్రి హిందు వ్యాపారి మోని చక్రవర్తిని హత్య చేయటం తో బంగ్లాదేశ్ లో హిందువులు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అభద్రతతో బ్రతుకుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వం తో చర్చలు జరిపి అక్కడ నివసిస్తున్న హిందువులకు వారికుటుంబాలకు వ్యాపారాలకు, పిల్లల విద్యకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## 25 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధం : డిడిఓ



**చీపురుపల్లి జనవరి 7 మేజర్ న్యూస్ :** రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎరువులను సకాలంలో పంపిణీ చేసేందుకు 25 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని డిడిఓ, మండల ప్రత్యేక అధికారి కొత్తకోట హేమసుందరరావు తెలిపారు. మండలంలోని కర్లాం గ్రామంలో జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమైన 25 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉందని, సమస్యలు తలెత్తకుండా రైతులకు సకాలంలో అందజేయాలని తెలిపారు. తగినంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతుల అవసరాల మేరకు పంపిణీ చేయాలని సూచించారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే బేబీ నాయన



**బొబ్బిలి, జనవరి 07 (మేజర్ న్యూస్) :** ఏపీ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెర్లాం మండలం టీడీపీ నాయకులతో పాటు గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నిన్న అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, లోచర్ల మరియు శివడవలస గ్రామాలకు సంబంధించిన ఎత్తిపోతల పథకాలలి గురించి గతంలో ఇచ్చిన అభ్యర్థనను గుర్తుచేస్తూ, వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వీలైనంత తొందరగా వాటికి నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు.

## రహదారి నిబంధనలు పాటించాలి

### – భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ



**భోగాపురం, జనవరి 8, మేజర్ న్యూస్ :** రహదారులపై వెళ్లే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అలా చేయని వారికి ట్రాఫిక్ ఆంక్షలతో పాటు, పలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నాతవలస టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ తమ పరిధిలో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలతో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. టిబిఆర్ మేనేజర్ కేశవమూర్తి, టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాసరావు, టోల్ ప్లాజా సిబ్బంది తదితరుల సిబ్బంది పాల్గొన్నారు.

## జరజాపుపేట అభివృద్ధే ధ్యేయం

### – వైస్ చైర్మన్ సముద్రపు రామారావు



**నెల్లిమర్ల, జనవరి 6, మేజర్ న్యూస్ :** జరజాపుపేటను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో 17,19వ వార్డు సీసీ డ్రెయిన్ , రహదారి నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. జరజాపుపేటలోని 6 వార్డులలో అభివృద్ధి పనులు, ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని చెప్పారు. 2023 – 2024 సంబంధించి 15వ ఆర్థిక సంఘం రూ.79 నిధులతో 39 అభివృద్ధి పనులు ఇప్పటికే చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, ఎ ఎంసి చైర్మన్ ఎంఎం నాయుడు, జనసేన నాయకులు నల్లి చంద్రశేఖర్, వైసిపి నాయకులు తుమ్మ నారాయణమూర్తి, నల్లి శ్రీను, మద్దిల వాసు, కనకల హైమావతి పాల్గొన్నారు.

# రిబ్బన్ కటింగ్, ప్రారంభోత్సవాలు చెయ్యలేదు

### అభివృద్ధిపై చర్చకు సిద్ధమా : మాజీ ఎంపీ



**చీపురుపల్లి జనవరి 7 మేజర్ న్యూస్ :** వంతెన నిర్మాణం మంజూరు చేయించి, 70 శాతం పనులు పూర్తి చేసి ఎన్నికల కోడ్ కారణంగా పనులు నిలిచిపోతే వీటిని వక్రీకరించి క్రెడిట్ చోరీ చేసిన కూటమి నాయకులకు బుద్ధి చెప్పేందుకే వంతెన మీదకు వెళ్ళడం జరిగిందని, అక్కడ రిబ్బన్ కటింగ్ ప్రారంభోత్సవాలు జరగలేదని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ స్పష్టం చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఎవరి హయంలో ఎంత అభివృద్ధి చెందిందో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. కూటమి పాలకులు కక్ష సాధింపు చర్యలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి పైన దృష్టి సారించాలని సూచించారు. ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చీపురుపల్లిలో నిర్మాణం జరుగుతున్న రైల్వే వంతెనకు ఈ సంబంధించి వైసీపీ అధికారంలోనే నిధులను మంజూరు చేసామన్నారు. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొబ్బరికాయలు కొట్టాం తప్పితే ప్రారంభోత్సవాలు, రిబ్బన్ కటింగ్ చేయలేదన్నారు. లేనివి ఉన్నట్లు శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు, డిసిసిబి చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జునలు అర్థం లేని ఆరోపణ చేయడం సరికాదన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల కోసం మాట్లాడే అర్హత వారికి లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కూటమి పాలకులు ప్రజాసంక్షమం కోసం మాట్లాడ్డం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ ఇ సి ఎస్ హామీని ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కాపీ కొడుతూ కూటమిపాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ను హేళనగా మాట్లాడిన కిమిడి నాగార్జున కి సంస్కృతి, సంప్రదాయాల కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి పోలీసుల అండదండలతో కూటమి పాలకులు పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కూడా మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. తాను ఎంపీగా పనిచేసిన కాలంలోనే చీపురుపల్లి రైల్వే స్టేషన్ కు సంబంధించి అభివృద్ధి పనులను, బ్రిడ్జి నిధులను మంజూరు చేయించమని అప్పటి రైల్వే మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన విషయాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అభివృద్ధి పాలన ఏ ప్రభుత్వంలో జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంపీటీసీ గెరిడి రామదాసు, పైడిరాజు, కర్రోతు ప్రసాద్ పాల్గొన్నారు.

## వ్యవసాయ సిబ్బంది సూచనలు మేరకు ఎరువులు వినియోగించాలి



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** వ్యవసాయ సిబ్బంది సూచనలు మేరకు ఎరువులు వినియోగించాలని జిల్లా శిశు సంక్షమ శాఖ పిడి, మరియు మండల ప్రత్యేక అధికారిణి విమల రాణి తెలిపారు. మండలంలో పోరలి రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేపడుతున్న మొక్కజొన్న తో పాటు ఇతర పంటలలో వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకు ఎరువుల వినియోగించాలని, ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడటం వలన పర్యావరణం కాలుష్యంతో పాటు, మనుషులలో క్యాన్సర్ వంటి రోగాలు రావడానికి కారణం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యవసాయ సిబ్బంది సకాలంలో పంట నమోదు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి అనురాధ, వ్యవసాయ సిబ్బంది, రైతుల పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్‌పై మండల స్థాయి శిక్షణ : హాజరైన ఏపీ డి డాక్టర్. రత్నాకర్



**కొత్తవలస జనవరి 7 మేజర్ న్యూస్ :** విజన్ బిల్డింగ్ పై మండల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం వెలుగు మండల కార్యాలయం లో ఇూావీ ఎ. వెంకటరమణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు(మాడ్యూల్ 2) 2 వ రోజు నిర్వహించరు అదనపు పథక సంచాలకులు డా. డి.రత్నాకర్ మాట్లాడుతూ వ్యక్తిగత, కుటుంబ, గ్రామ సంఘాలు కలలను (గమ్యాలు) క్రోడీకరించే అంతర్గత ప్రణాళికలు కథలు, పాటలు, గ్రూపు డిస్కషన్, చార్థుల ద్వారా ప్రెజెంటేషన్, అనుకున్న లక్ష్యలను చేరుకోవడానికి నిన్న, ఈ రోజు నేర్చుకున్నవి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి, మొదలగు విషయాలపై చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు, ఎపిఎం ఐబి చిరంజీవి గారు, మండల స్పెషల్ ఆఫీసర్ బి.వి.వి.ఎస్. ఎం మూర్తి గారు, ఏజిఎం(స్త్రీనిధి) వై.చిట్టిబాబు, సిసిలు అప్పలస్వామి, అప్పలనాయుడు, భారతి, పద్మావతిలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగిసిన ఉత్తరాంధ్ర ఫుట్ బాల్ టోర్నమెంట్

### – విజేతలకు బహుమతులు అందజేసిన సిరమ్మ




**విజయనగరం టౌన్, జనవరి 07, మేజర్ న్యూస్ :** నగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఉత్తరాంధ్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ముగిసింది. డాక్టర్ చిట్టి వైష్ణవ ట్రస్ట్ ఆధ్వర్యంలో, డాక్టర్ చిట్టి రమణరావు ప్రోత్సాహంతో, మాజీ ఫుట్ బాల్ క్రీడాకారుడు బూర్లి రామారావు స్మారకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌కు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఫుట్ బాల్ వంటి క్రీడలు యువతలో ఉత్తేజాన్ని, జట్టు భావనను పెంచుతాయన్నారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఫుట్ బాల్ ద్వారా మంచి గుర్తింపు లభిస్తోందని, మరింత మంది ప్రతిభావంతులు ఎదగాలని ఆకాంక్షంచారు. క్రీడలను ప్రోత్సహించడం సమాజం మొత్తం కర్తవ్యమని ఆమె పిలుపునిచ్చారు. ముగింపు వేడుకల్లో భాగంగా ఫైనల్ పోరులో విజేతగా నిలిచిన ఎస్వీ.ఎం.ఎల్ టీమ్ రన్నర్‌గా నిలిచిన శబరి టీమ్ లకు సిరమ్మ బహుమతులు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఎ అధ్యక్షుడు డి.వి. రజినీకుమార్, జి. సన్యాసయ్య, బూర్లి రవీంద్ర, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు భారీగా హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



**రామభద్రపురం, జనవరి 7 (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని బొబ్బిలి రోడ్డుకు వెళ్లే రహదారిలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. మండలం లోని కొట్టక్కి ఎరుకుల పాకలు గ్రామానికి చెందిన పాలవలస సత్యనారాయణ (60) కూలి పని చేసు కోవడానికి రామభద్రపురం వచ్చి ఇంటికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిం దని తెలిపారు. వెంటనే 108లో సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయనగరం ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతిచెందినట్టు తెలిపారు. మృతిడి అన్న కొడుకు రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కురద రామారావు మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట (మేజర్ న్యూస్) :** సీతంపేట మండలం సీతంపేట స్థానికంకి చెందిన కురద రామారావు ఇటీవల కాలంలో మరణించారు. రామారావు మృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులను పరామర్శించిన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు

### వ్యవసాయ శాఖ సహాయ శాఖ సహాయకులు శారద కెవికె శాస్త్ర వేత్త అమృతవీణ, తుమ్మనపల్లి జ్యోత్న



**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** వ్యవసాయమును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచా లకులు శారద అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమమును మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రబీ సీజన్ లో రైతులు పండిస్తున్న పలు రకాల పంటలపై తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలపై జిల్లా వనరులు కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శారద, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అమృతవీణ, మండల వ్యవసాయ శాఖ తుమ్మనపల్లి జ్యోత్స్న తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శారద మాట్లాడుతూ పంట మార్పిడి, రకము మార్పిడి, ఎర పంటలు వేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. పంటలు మార్పిడి వల్ల పురుగులు తెగుళ్ళను అరికట్టవచ్చన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అమృతవీణ మాట్లాడుతూ డ్రమ్ సీడర్ మరియు మిషన్ తో వరి ఉభాలు చేపట్టడం వల్ల ఖర్చు తగ్గుతుందన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్ లో రైతులు పండిస్తున్న పలు రకాల పంటలకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు యాజమాన్య పద్ధతులు మరియు మెలుకువలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బి.వి.పురంలో పోస్టల్ పథకాలపై అవగాహన



**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** తపాలా సేవలను ఖాతా దారులు సద్వినియోగం చేసుకో వాలని బొబ్బిలి సబ్ డివిజనల్ పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ (ఐపిఓ) కె.శ్రీని వాసరావు అన్నారు. మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామంలో బుధవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈసందర్భంగా ఐపిఓ శ్రీనివా సరావు మాట్లాడుతూ తపాలా సేవలపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, తపాలా శాఖ పథకాలు మరియు సేవలు తదితర వాటిని తెలియ జేయడం జరుగు తుందన్నారు. పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామ న్నారు. తక్కువ ఖర్చుతో ఇన్సూరెన్స్ పాలసీలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో పోస్టల్ సేవలను మరింత విస్తృతం చేస్తా మన్నారు. సుకన్య సమృద్ధి యోజన, సేవింగ్ బ్యాంక్ అకౌంట్లు, సీనియర్ సిటిజన్ స్కీమ్, తదితర పథకాలను వినియోగించు కోవాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మ మాట్లాడుతూ తపాలా సేవల ను ప్రజలు సద్వినియోగం చేసుకు నేలా తమ వంతు కృషి చేస్తామ న్నారు. తపాలా శాఖ ద్వారా అందజేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొత్స లక్ష్మ కోరారు. ఈకార్యక్రమంలో గరుగుబిల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది గౌడబ తవిటిలింగం, లోచర్ల నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### – ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి – పాల్గొన్న ఎంపీపీ రామారావు,మధు, అంబటి రాంబాబు, నారాయణ స్వామి



**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి పూర్తిగా అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షమమే ప్రధాన లక్ష్యముగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోందని కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్ లో మండల తెలుగు దేశం పార్టీ నాయ కులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలక చర్యలు తీసుకుంటున్నారని తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయి నా ప్రజల సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళానికి గురైందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగమని, అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. 2019లో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో నుంచి దిగే నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు రాష్ట్రంగా నిలిపారని గుర్తు చేశారు. అయితే జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకార సమయంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల అరాచక పాలనలో 9 సార్లు చార్జీలు పెంచి దాదాపు రూ. 32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డార న్నారు. ఈనిర్ణయాల ఫలితంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ. 1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందని తెలిపారు. ఇటీవల 2019ఉ2024 మధ్య కాలానికి సంబంధించి రూ. 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ ఏపీ ఈఆర్సీ లేఖ రాసినా, ఆభారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయిం చడం చారిత్రాత్మకమని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. 1999లో ఏపీ ఈఆర్సీ ఏర్పడినప్పటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ చార్జీలు నమోదు కావడం సీఎం చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణల ఫలితమన్నారు. ట్రూ డౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కింద న్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షలు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణ స్వామి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**పాలకొండ (మేజర్ న్యూస్) :** మండలంలో అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ సూచనలతో బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు పాలకొండ మండల పరిషత్ అధ్యక్షలు బొమ్మాలి భాను అధ్యక్షతన జరిగింది. సమావేశం మెంబర్ కన్వీనర్ అయిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంకిత ఆధ్వర్యంలో జరిగింది. హాస్పిటల్ డెవలప్మెంట్ ఫండ్‌కు సంబంధించి జమా ఖర్చులను సమావేశం ముందు ఉంచారు.

ఈ సమావేశంలో ఎంపీపీ బొమ్మాలి భాను హాస్పటల్లో రోగులుకు అందుతున్నటువంటి సేవలు అడిగి తెలుసుకుంటూ ఇంకా మెరుగైనటువంటి సేవలు అందించే విధంగా వైద్య అధికారులు సిబ్బంది ప్రయత్నించాలని కోరుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆసుపత్రి ఆవరణలో నిరుపయోగంగా ఉన్న ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని పరిశీలించి దాన్ని ఉపయోగంలోనికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకోసం హాస్పిటల్ డెవలప్మెంట్ ఫండ్ ను వినియోగించాలని, అవసరమైతే మండల పరిషత్ నుంచి కూడా అవకాశం ఉన్న మేరకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమావేశంలో పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవీ రంగారావు, అభివృద్ధి కమిటీ మెంబర్ స్థానిక సర్పంచ్ గవర రాజశేఖర్, అంపిలి సర్పంచ్ లోలుగు విశ్వేశ్వరరావు,మరోవైద్యాధికారి డాక్టర్ సుజయ్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన ర్యాలీ

### లఖనాపురంలో మా ఊరికి మలేరియా వచ్చింది ర్యాలీ ఎంపీడీవో జి.పైడితల్లి, వైద్యాధికారి డాక్టర్ కీర్తిలు




గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్:మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో మలేరియాపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు బుధవారం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమం యొక్క ఆవశ్య కతను తెలియజేసేందుకు గ్రామం లోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రంభ శశిభూషణరావు,ఆర్ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరమును నిర్వ హించారు. ఈవైద్య శిబిరంలో పలువురికి తనిఖీలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా దోమ కాటుకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మలేరియా పై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఆయా గ్రామ పంచాయతీల్లో అవగాహన సదస్సులతోపాటు ర్యాలీలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రంభ శశిభూషణ రావు, ఆర్ సంధ్య, హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శంబర పెద పోలమాంబ అంపకోత్సవం

**– అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని తిలకించి పరవశించిన భక్తి జనం – నూతన వస్త్రాలపై అంపకానికి బయలుదేరిన అమ్మవారు**

**– అంపకానికి సాగనంపేందుకు అమ్మ వారి వెంట భక్త జనం – చిన పోలమాంబ ను తెచ్చేందుకు శంబరలో చనప సాటింపు**

**– సోమవారం నాడు గ్రామంలోకి రానున్న చిన పోలమాంబ**






**మక్కువ, జనవరి 7,(మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్ర కల్పవల్లి , శంబర గ్రామస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద పోలమాంబ అమ్మవారి అంపకోత్సవం బుధవారం ఉదయం శంబర గ్రామంలో ఘనంగా జరిగింది. మంగళవారం మధ్యాహ్నం అంపకోత్సవానికి చదురు గుడి నుండి బయలుదేరిన శ్రీ పోలమాంబ అమ్మవారు రాత్రంతా గ్రామంలో తిరువీధి చేస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయానికి నడి వీధిలో గల గద్దె వద్దకు చేరుకుని ఆశీనులయ్యారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి వందలాది మంది భక్తుల జే..జే ధ్వనుల మధ్య అమ్మవారు గద్దె నుండి ఊయల కంబాల ప్రదేశానికి చేరుకున్నారు. ఈ సమయంలో అమ్మవారి వెంట వందలాది మంది భక్తులు అడుగులు వేశారు. అప్పటికే ఉయ్యాల కంబాల ప్రదేశానికి పట్టపు మేక చేరుకోవడం జరిగింది. తదుపరి అమ్మవారు ఊయల కంబాల ఊగేందుకు సిద్ధమయ్యారు. అమ్మవారి ఊయల కంబాల ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తజనం చేరుకున్నారు. శ్రీ పెద్ద పోలమాంబ అమ్మవారి ఊయల కంబాల ఉత్సవాన్ని తిలకించిన భక్తజనం పరవశించి పోయారు. ఈ సమయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాస్ తమ సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉయ్యాల కంబాల ఉత్సవం అనంతరం అమ్మవారు భాజా భజంత్రీలు , సన్నాయి డప్పు మేళాల మధ్య నూతన వస్త్రాలపై నడుచుకుంటూ జన్ని వీధి మీదు గా బయలుదేరారు. చదురు గుడికి చేరుకోగానే అమ్మవారు చదురు గుడి వైపు తేరపార చూడడం విశేషం.! తదుపరి అంపకానికి పెద్ద అమ్మ వారి గుడి వైపు సాగారు. ఈ క్రమంలో పెద్దమ్మవారిని కొని తెచ్చే ప్రదేశానికి చేరుకోగానే.. అమ్మవారు అమ్మ వారు అంపకం గుడి వైపు పరుగులు తీశారు. అమ్మవారి వెంట గ్రామస్తులు పరుగులు తీసి పెద్ద పోలమాంబ అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. అక్కడ అమ్మవారు గుడి చుట్టూ ప్రదర్శన నిర్వహించిన పెద్ద ప్రత్యేక పూజలు అనంతరం పూర్వాచరం ప్రకారం అంపకం నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అక్కడ అమ్మవారికి తుది ముడుపులు మొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈరోజుతో శ్రీ పెద పోలమాంబ అమ్మవారి వేడుక ముగుస్తుంది. ఏటా జాతర ముందు శ్రీ పోలమాంబ అమ్మవారికి మేనత్తగా చెప్పుకునే పెద పోలమాంబను నెల గంట తరువాత వచ్చిన సోమవారం గ్రామంలోకి తీసుకురావడం ఆనవాయితీ. ఇలా గ్రామములోకి వచ్చిన అమ్మవారు వారం రోజుల పాటు గ్రామంలో ఉంటూ ప్రత్యేక పూజలు అందుకుంటారు.

**చిన్న పోలమాంబ తెచ్చేందుకు చనప చాటింపు :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన , ఉత్తరాంధ్ర ఇలవేల్పు , గిరిజనుల ఆరాధ్య దైవం , శంబర గ్రామ ప్రజల ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు ప్రధానమైన శ్రీ చినపోలమాంబ ను తెచ్చేందుకు బుధవారం నాడు చనప చాటింపు వేశారు. ఈ నెల 26 27 28వ తేదీన జరగనున్న శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా శ్రీ చిన పోలమాంబ ను సోమవారము నాడు రాత్రి సమీప గోముఖీ నది ఆవల ఒడ్డు నుండి గ్రామములోకి కొని తెస్తారు. ఇందుకుగాను శ్రీ పెద పోలమాంబ అమ్మవారి ని బుధవారం నాడు అంపకం చేసిన వెంటనే, శ్రీ చినపోలమాంబ ను తెచ్చేందుకు రివ్వునాయిళ్లు గిరడ శ్రీనివాసరావు , అఖ్యాన నర్సింగరావు చనప చాటింపు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం నాడు గ్రామంలోకి వచ్చిన శ్రీ పోలమాంబ అమ్మవారు రెండు వారాలు పాటు గ్రామంలో గల చదురు గుడిలో కొలువై ఉంటారు. ఇలా రెండు వారాలు రాత్రి పూట గ్రామములో తిరువీధి చేస్తూ గ్రామస్తుల నుండి ముడుపులు మొక్కుబడును స్వీకరిస్తారు. తదుపరి జాతరలో భాగంగా 26వ తేదీ సోమవారం నాడు తొలి ఉత్సవాలు , 27వ తేదీ మంగళవారం జాతరలో ప్రధాన ఘట్టమైన సినిమానోత్సవం, 28వ తేదీ బుధవారం నాడు అంపకోత్సవం నిర్వహిస్తారు. బుధవారం నాడు జరిగిన శ్రీ పెద్ద పోలమాంబ అంపకోత్సవం కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్, చైర్మన్ నైదాన తిరుపతిరావు, ధర్మకర్తల మండల సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు తీళ్ల పోలి నాయుడు, మాజీ చైర్మన్లు గంజి కాశి నాయుడు, పూడి దారి నాయుడు, తీళ్ల సుధాకర్ , వసంతల భాస్కరరావు , రివున్నాయుళ్లు గిరిడ శ్రీనివాసరావు , అఖ్యాన నర్సింగరావు , పాడిపురెడ్డి శివ నాయుడు, కుప్పిలి గోపి, పూడి చంద్రశేఖర్ తోపాటు తదితర గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులుగా విఎస్ఎల్ఎన్ శర్మ

**– ఆరామ ద్రావిడ నూతన కార్యవర్గం ఎన్నిక**

**– నూతన అధ్యక్షులు విఎస్ఎల్ఎన్ శర్మకు అభినందనలు వెల్లువ**




**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** ఆరామ ద్రావిడ సంఘం అధ్యక్షులుగా వేమకోటి జ్యోతిష్యాల యం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచా ర్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీ త వేమకోటి సుబ్బలక్ష్మనరసింహ శర్మను ఎన్నుకున్నారు. ఆరామ ద్రావిడ నూతన కార్యవర్గ ఎన్నికను విశాఖపట్నంలోని మధురవాడ చంద్రంపాలెం దుర్గా కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. ఈమేరకు విశాఖ పట్నంతో పాటు, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఆరామ ద్రావిడ సంఘ సభ్యులు హాజరయ్యారు. సంఘ సభ్యులందరి ఆమోదం మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆరామ ద్రావిడ నూతన సంఘ అధ్యక్షులుగా వేమకోటి జ్యోతిష్యా లయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మా న గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మనర సింహశర్మను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అదే విధంగా ఉపాధ్యక్ష లుగా బోగాపురపు కార్తికేయ, శ్రీనివాసశర్మ,డాక్టర్ పెంట శేషు బాబు,కార్యదర్శిగా రేజేటి గురు నాథరామశర్మ, సహాయ కార్యదర్శు లుగా పెంట వెంకటరమణశర్మ, భాస్కరభట్ల ప్రసాద్ ను ఎన్నుకు న్నారు. అదే విధంగా కోశాధికారిగా నేతేటి ఎస్ ఎల్ వి ప్రసాద్,ఉప కోశాధికారులుగా ఇప్పిలి రామకృష్ణ, దార్లపూడి కామేశ్వరరావు, మీడియా ఇంచార్జులుగా మావుడూరు కూర్మ నాథ్,మావుడూరు ఉదయ్ కుమార్, న్యాయ సలహాదారులుగా పట్నాల మురళీ, పట్నాల వాయునందన శర్మ ,పట్నాల సత్యనారాయణమూర్తి వేమకోటి గిరిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరామ ద్రావిడ సంఘ ఎన్నిక అనంతరం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న ఇప్పిలి శంకరంశర్మ, రామకోటి సూర్యనారాయణశర్మ, వనమాలి వెంకటరమణస్వామిలు నూతన కమిటీని అభినందించారు. ఆరామ ద్రావిడ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వేమకోటి సుబ్బలక్ష్మనర సింహశర్మకు పలువురు అభినందన లు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు



**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంగ న్వాడికేంద్రం(2)లో బుధవారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, గరుగు బిల్లి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మ ఆధ్వర్యంలో సీమంతాలు కార్యక్రమమును నిర్వ హించారు. ఈసందర్భంగా అంగన్వా డీ కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ పల్ల కృష్ణవేణి, వైద్య సిబ్బంది తదితరు లు గర్భిణీలకు సీమంతాలు కార్యక్ర మంను నిర్వహించారు. సీమంతాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు పళ్ళు, గాజులు, జ్హాట్ ముక్కలు, స్వీట్లను అందజేశారు. అనంతరం అంగన్వాడి వర్కర్ పల్ల కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు అందజేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవా లని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొట్టివలసలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు

**– ఎలక్ట్రికల్ ఏ ఈ బడే శ్రీనివాస నాయుడు వెల్లడి – సమస్య పరిష్కారానికి 63 వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు**



**గరుగుబిల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టారు. ఈమేరకు గొట్టివలస గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి లోవోల్టేజ్ సమస్య కారణంగా వినియోగదారులు ఇబ్బందులకు గురవుతు న్నారు. ఈవిషయమును పలుమార్లు సంబం ధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన మీదట సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పార్వతీపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు గొట్టివలస గ్రామం లో లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి 63 వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాస నాయుడు వెల్లడించారు. విద్యుత్ సమస్య పరిష్కారంతో వినియోగదారులకు లోవోల్టేజ్ ఇబ్బందులు తొలిగాయని ఏఈ శ్రీనివాసనాయుడు పేర్కొన్నా రు. ఈకార్యక్రమంలో గ్రామ పంచా యతీ సర్పంచ్ బోను చంద్రినాయు డు, పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్రరావు ,బోను వెంకటనా యుడు, బోను సింహాచలం, గొట్టాపు సత్య నారాయణ,బోను సుధతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**సామభద్రపురం, జనవరి 7 (మేజర్ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో బుధవారం గ్రామంలో సాయంత్రం ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాన ఎన్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో యువత గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోతుందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

అలాగే మహిళలను, చిన్న పిల్లలను వేధించేవారిని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ వాహనాలు ప్రమాదానికి గురైతే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, బ్యాంకు సమాచారం, ఆధార్ సమాచారం ఎవరికి ఇవ్వవద్దని సూచించారు. మద్యంతాగి వాహనాలు నడిపినవారిపై కూడా జరిమానాలు కాకుండా జైలు శిక్షలు విధిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతీ ఒక్కరూ హెల్మెట్ వాడకం చేయాలని, దీనివలన ప్రాణాలతోపాటు కుటుంబానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో వివిధ అంశాలపై ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# భోగాపురంలో అవినీతి జడల మర్రి

## – భూ అమ్మకాలు కొనుగోళ్లలో లంచాల ముసుగు – వేటాడి వెంటాడి "భూ" దాడి

**భోగాపురం, జనవరి 8: మేజర్ న్యూస్ :** ఓరయ్యా.. ఇదేందిరో వేటాడడం అంటావు.. వెంటాడడం అంటావు నాకేం సమజ్ కాలే కాస్త కుదురుగా సెప్పొచ్చు కదే.. అది కాదురా బిడ్డా భోగాపురం ఒకప్పటి పల్లె.. నేడు పట్నం కాబోతుంది. ఇది ఎరుకునా పోనీ.. మొన్ననే కదా ఇమానం ఎగిరినాది ఇప్పుడు ఆ యూరిలో ఎవరికైతే భూమాత ఉంటాదో ఆల్లే నచ్చాధికారులట. పోనీ ఇది ఎరుకునా బిడ్డా! యా యూరిలో జడలు ఇప్పి రాబందులు తిరుగుతున్నాయట ఆ యూరంతా ఒక్కటే భయంతో ఉన్నారట.

ఇంతకీ ఎవరా రాబందులు ఎందుకు అక్కడే అవి తిరుగుతున్నాయి సెప్మి అని మొన్న ఓ తాత నన్నడిగితే నాకు తోసింది ఇలా సెప్పినానురా బిడ్డా.. ఆ యూరిలో మద్యోర్తులు రైతులోల దగ్గర ఎకరా నచ్చకొ పచ్చకో తీసుకొని బడా సేట్లకు ఐదారు నచ్చలకు అమ్ముతున్నారట.. ఎందుకు ఇలా అని ఓ పాలు తెలిసిన ఓ పెద్దాయనను అడిగితె ఆ యూరిలో అవినీతి జడలు ఇప్పి తిరుగుతున్నాయని సెప్పిండు.. ఒకరి భూములు ఒకరిపేరు మారశాలంటే ఎమ్మార్వో ఆపీసులో డబ్బులివ్వాలట, తగువులు లేకుండా ఉండాలంటే పోలీసులకు డబ్బులు గుంజాలాట, ఇక రిజిస్ట్రేషన్ కి వెళ్తే కళ్ళు మూసుకొని సంతకమెడితే ఒక గుంజుడత, కళ్ళు తెరిసి సంతకం పెడితే మరో గుంజుడట ఇలా ఎక్కడకు వెళ్లినా ఈ అవినీతి జడలు మర్రిసెట్టు ఊడల్లా అల్లుకుపోడమే ఆడ జరుగుతుందని సెప్పినారురా ఇప్పుడు నువ్వుకూడా సాలా జాగర్తగా ఉండాలి మనకున్న ముక్కో సెక్కో ఎలా కాపాడుకోవాలో తెలీదురా బిడ్డా ఇక నా పాణం ఎలాగో నేడో రేపో ఇక నీ బతుకులు ఎలా



ఉంటాయెూ నాకేం సమజ్ అవడంలే.. జాగర్త సుమీ.. ఇమానం ఎగురుతుందట అనుకుంటే మనలాంటోళ్ల బతుకులు బాగుంటాయనుకున్నా ఇలా గద్దల్లా రాబందులు వచ్చి ఈడ వాళుతాయనుకో లేదురా.. మరి నాయనా ఏసీబీ, ఇంటిలిజెంట్స్, ఎస్బీ, టాస్క్ పోర్స్ ఇలా పభుత్వ అధికారులు ఉన్నారు కదా ఇవన్నీ వాళ్ళు చూడరా..? చూసారా ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి చూస్తే జడలు విప్పి న మర్రి ఊడలని ఎలా కత్తిరిస్తారో.. ఎలాంటి సమాధానం ప్రజానీకానికి ఇస్తారో వేచి చూడాల్సిందే.

## విజయనగరం సమగ్రభి వృద్ధికి పట్టణ పౌర సంక్షమ సంఘుం కృషి అభినందనీయం



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7: మేజర్ న్యూస్ :** విజయనగరం అన్ని విధాలా సమగ్రంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విజయనగరం పట్టణ పౌర సంక్షమ సంఘుశీ చేస్తున్న కృషి అభినందనీయమని సీతశీ ఇంజినీరింగ్ కళాశాల కరస్పండెంట్ డాక్టర్. శశి భూషణ్ అన్నారు. విజయనగరం సమగ్రభివృద్ధి అవసరాలు..అవకాశాలు అనే సావానీర్ బుధవారం సీతశీలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం పట్టణ పౌర సంక్షమ సంఘుం కృషిని అభిందించారు. ప్రభుత్వాలు విజయనగరం సమగ్ర అభివృద్ధికి అశీకిభావంతో కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పట్టణ పౌర సంక్షమ సంఘుశీ కార్యదర్శి రెడ్డి సంకారారావు మాట్లాడుతూ రాబోయే కాలంలో విజనగరం సమగ్రభి వృద్ధికి మేధావులు, సాహితీ వేత్తలు, ప్రజాసంఘూలు సహకారంతో మరిన్ని కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమశీలో సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహానం నడిపిన వ్యక్తికి ఏడు రోజులు జైలు శిక్ష

**– ఎస్ఐ అమ్మన్న రావు**

**సీతంపేట జనవరి 7మేజర్ న్యూస్ :** మద్యం తాగి వాహానాలు నడుపున్న వారికి చట్టపరమైన చర్యలు తప్పవని సీతంపేట పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు తాజా సంఘటన రుజువు చేస్తుంది.మంగళవారం సాయంకాలం మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తిని బుధవారం పాలకొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా ఏడు రోజులు జైలు శిక్ష విధించారని, ఆ వ్యక్తిని సబ్ జైలుకు తరలించామని ఎస్ ఐ వై అమ్మన్న రావు బుధవారం తెలిపారు. ఈ వ్యక్తి ది శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం వావం గ్రామం అని ఎస్ ఐ పేర్కొన్నారు. అలాగే మరో వ్యక్తికి 2500 రూపాయలు మేజిస్ట్రేట్ జారీమాన్ విధించారని ఎస్ ఐ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపినా, హెల్మెట్ ధరించక పోయినా, త్రిబుల్ రైడ్ చేసినా , రోడ్డు భద్రతా నియమాలు పాటించక పోయినా క టిన శిక్షలు తప్పవని ఎస్ ఐ అమ్మన్న రావు వాహన దారులకు హెచ్చరించారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 7 రోజులు జైలు 10 వేల జరిమానా



**లక్క వరపు కోట జనవరి 7 (మేజర్ న్యూస్ ) :** మండలం లోని సంత పేట జంక్షన్ వద్ద వాహనాలు తనికి సందర్భంగా వేరు వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి వాహనం నడుపుతునట్లు అనుమానం రాగా ఎస్ఐ నవీన్ పడాల్ వారికీ బ్రీత్ అన లైజర్ టెస్ట్ నిర్వహించగా మొతాదుకు మించి ఆల్కహాల్ రిజల్ట్స్ రావడం జరిగింది అని దీనితో ఇద్దరి పై కేసు నమోదు చేసి కొత్త వలస కోర్ట్‌లో హాజరు పరచగా అభియోగం నిర్ధారణ కావడం తో నంబారు సుదీర్ గొల్లల పాలెం కొత్త వలస మండలం గండి బోయిన దేముడు ఖాసాపేట ఎల్.కోట మండలంకి చెందిన ఇరువురుకి కొత్తవలస కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి విజయ్ చందర్ ఒక్కొక్కరికి 7 రోజుల జైలు శిక్ష 10 వేలు జరిమానా విధించడం తో వారిని సబ్ జైలు కి తరలించినట్లు ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు మద్యం తాగి వాహానాలు నడిపితే శిక్షలు తప్పవు అని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు

## శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనత్న ఎమ్మెల్యే కోళ్ల





**లక్కవరపుకోట, జనవరి 7మేజర్ న్యూస్) :** మండలం లోని లచ్చంపేట గ్రామంలో నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నేడు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ ప్రధాన అతిథిలుగా పాల్గొని పవర్ బటన్ నొక్కి మిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుగా, ఈ నూతన రైస్ మిల్ స్థాపన వలన ప్రాంతీయ రైతులకు వారి పంటను సరైన ధరకు విక్రయించే అవకాశం కల్పించడమే కాకుండా,ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఇది ప్రాంత వ్యవసాయ, ఆర్థికాభివృద్ధికి ఒక ముఖ్యమైన మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు ,మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి , ఎంపీటీసీ సభ్యులు శ్రీ సతీష్ , నర్సింమూర్తి సహా కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మరియు రైతుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు .ప్రభుత్వం తరపున తన వంతు సహాయం అందజేస్తాను అని హామీ ఇచ్చారు.

# ఎక్స్‌కాన్ 2025 ప్రదర్శనలో కొత్త తరం నిర్మాణ యంత్రాల సమూహాన్ని ప్రదర్శించిన

### – ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** వ్యవసాయం మరియు నిర్మాణ రంగాల పరికరాల తయారీలో భారతదేశపు ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థలలో ఒకటైన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ ఇవాళ 'ఎక్స్‌కాన్ 2025' లో తన సరికొత్త బీ ఎస్ వీ కంప్లైంట్ నిర్మాణ పరికరాల శ్రేణిని ఆవిష్కరించింది. ఈ నూతన శ్రేణి, వినియోగదారులకు మొత్తం యాజమాన్య వ్యయాన్ని తగ్గించడానికి మరియు భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల రంగం యొక్క మారుతున్న అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. ఇది నిర్దిష్ట అనువర్తనాలకు అధిక-ఉత్పాదకతను అందించడంపై కంపెనీ దృష్టిని బలోపేతం చేస్తుంది. పట్టణ అభివృద్ధి, పారిశ్రామిక లాజిస్టిక్స్ మరియు మైనింగ్‌లో ప్రత్యేక అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నూతన శ్రేణి వివిధ పని వాతావరణాలలో మెరుగైన పనితీరు, విశ్వసనీయత మరియు ఆపరేటర్ సౌకర్యాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ తమ నిరంతర ఆవిష్కరణపై దృష్టిని ప్రతిబింబిస్తూ, కాన్సెప్ట్ మరియు అభివృద్ధి దశలలో ఉన్న కొత్త ఉత్పత్తులను, రాబోయే ఉత్పత్తులను కూడా ప్రదర్శించింది. మట్టిని తవ్వే యంత్రాల విభాగంలో, ఈకేఎల్ (ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్) సంస్థ కుబోటా యూ22-6 మినీ ఎక్స్‌కవేటర్‌ను వాణిజ్య ప్రయోగంగా ప్రారంభించింది. ఈ 2.2 టన్నుల బరువున్న మోడల్, కంపెనీ యొక్క 1.7 టన్నుల మరియు 3 టన్నుల యంత్రాల మధ్య ఉండే ప్రత్యేక అవసరాలను తీరుస్తుంది. ఈ మోడల్‌లో కచ్చితమైన తవ్వకం సామర్థ్యం, జీరో-టైల్ స్వింగ్ (యంత్రం వెనుక భాగం తిరిగేటప్పుడు బయటికి రాకుండా ఉండటం).

## ఎన్ఎస్ఎస్ సేవలపై అవగాహన...



**నరసన్నపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఎల్విఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో సత్యవరంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం లో భాగంగా బుధవారం నేషనల్ యూత్ విభాగంలో నేషనల్ అవార్డు పొంది రాష్ట్రపతి అవార్డు అందుకున్న పి. లీలా ప్రసాద్ చే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను వివరిస్తూ, సేవ వాలంటీర్ గా విద్యార్థులు అందించవలసిన సేవలు వాటి ప్రతిఫలం, సామాజిక స్ఫూర్తి, విద్యార్థులు కలిగే చైతన్యాన్ని గురించి లీలా ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. అనంతరము లీల ప్రసాద్ ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రిన్సిపాల్ ఎం. ప్రసాదరావు, ఎన్ ఎస్ ఎస్, పి ఓ మోహన్ రావు సన్మానం చేయడం జరిగినది.

## ఎంపీపీ నిధులతో సిసి రోడ్డు..



**నరసన్నపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ ఆదివారం పేట నుండి బొరిగి వలస రోడ్డును కలుపుతూ సిసి రోడ్ నిర్మాణ పనులకు బుధవారం ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుండి రెండు లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు , మాజీ సుడా చైర్మన్ ప్రతినిధి సీనియర్ వార్డ్ మెంబెర్ కోరాడ చంద్ర భూషణ్ గుప్త, వార్డ్ మెంబెర్ ప్రతినిధి నేతింటి సింహాచలం పాల్గొన్నారు.

# బాధిత సర్పంచ్ కు పరామర్శ



### – సర్పంచ్ పై దాడి అమానుషం – అన్ని గుర్తు పెట్టుకుంటాం

### – జిల్లా ఎస్పీకి ఫిర్యాదు : ధర్మాన కృష్ణ చైతన్య

**శ్రీకాకుళం, జనవరి 7, మేజర్‌న్యూస్:** పంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు చేయిస్తున్న జలుమూరు మండలం టెక్కలిపాడు సర్పంచ్ ధర్మాన బువ్వాజీపై టీడీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం అమానుషం అని వైకాపా యువ నాయకుడు, పోలాకి జడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు రిమ్స్ లో చికిత్స పొందుతున్న బువ్వాజీని బుధవారం ఆయన పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా ఎస్పీ ని నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు బాధితులకు తగు న్యాయం చేసి ముద్దాయిలను కఠినంగా శిక్షంచాలని కోరారు .ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పండగ సమీపిస్తున్న నేపథ్యంలో టెక్కలిపాడు పంచాయతీలో సర్పంచ్ బువ్వాజి శానిటేషన్ పనులు నిర్వహిస్తుండగా టిడిపి నాయకులు వాటిని అడ్డుకోవడమే కాకుండా ఆయనపై విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. తాము అధికారంలో ఉండగా సర్పంచ్ బువ్వాజి ఎలా శానిటేషన్ పనులు చేయిస్తాడని టిడిపి నాయకులు ప్రశ్నించడం చూస్తుంటే నరసన్నపేట నియోజకవర్గంలో రాజ్యాంగం ఏ విధంగా అమలవుతుందో అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రోత్బలంతోనే బువాజీపై టిడిపి నాయకులు దాడి చేశారని ఆరోపించారు. సర్పంచ్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి టిడిపి నాయకులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వీటన్నిటికీ వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రతి చర్యకి తప్పదని హెచ్చరించారు. దీనిపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులైన టిడిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటామని తాము అధికారంలోకి వచ్చాక లెక్క సమం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి దాడులను చూస్తూ ఊరుకోబోమన్నారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీలు వాన గోపి ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు , రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు , రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుగుబెల్లి వెంకట రమణి, మండల అధ్యక్షులు కనుసు సీతారాం, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాడ విజయ్ కుమార్ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, పాగోటి రాజప్పలనాయుడు,రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి ముద్దాడ గోవింద ,మండల కార్యదర్శి వాన గోవింద , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం



**ఆమదాలవలస, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగ మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అయ్యప్ప స్వామి ఆలయం అర్చకులు అరవెల్లి భాస్కర్ శర్మ తెలిపారు. అయ్యప్ప స్వామి సన్నిధానంలో గత ఐదు రోజులుగా నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగ పూజలు జరుపుతున్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల కుజదోషం ,కాలసర్ప దోషం, ఏలినాటి శని దోషం తొలగి ఉద్యోగం , సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. బుధవారం ముగింపు అవ్వడంతో జిల్లాలో ఉన్న దంపతులతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో దంపతులు కూర్చొని పూజలు చేశారు. ఈ పూజలను చూడడానికి పట్టణ, గ్రామాల్లో ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ పూజల్లో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, 50 మంది దంపతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా, విద్యాసాగర్ ఈ యాగం కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు.

# డిజిటల్ గవర్నెన్స్‌తో ప్రజలకు వేగవంతమైన సేవలు

### – అదనపు ఎస్పీ మోహన రావు



**అనకాపల్లి, జనవరి 7, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రోటరీ క్లబ్‌లో జిల్లా పోలీస్ శాఖలో పారదర్శకతను పెంచడానికి, పరిపాలనను వేగవంతం చేయడానికి అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు బుధవారం ఒకరోజు ఈ-ఆఫీస్ సిస్టమ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలీస్ శాఖలో పూర్తిస్థాయిలో డిజిటల్ ఫైల్ ప్రాసెసింగ్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ కోర్ టీమ్ ద్వారా సిబ్బందికి ఫైళ్ల నిర్వహణ, డిజిటల్ సంతకాలు, ఆన్‌లైన్ కరస్పాండెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ-ఆఫీస్ విధానం ద్వారా కాగిత రహిత పద్ధతిలో ఫైళ్లు వేగంగా కదులుతాయని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలు త్వరగా అందుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కంప్యూటర్ ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది ఈ సాంకేతికతపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, ఐటీ టీమ్ సభ్యులు, జిల్లాలోని వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలు తగ్గింపు అభినందనీయం

**– నియోజవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు**



**అచ్చుతాపురం, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన. అచ్చుతాపురం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రగడ రాజు మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గింపు అభినందనీయమని అన్నారు, గత వైకాపా ప్రభుత్వంలో చార్జీలు పెంచుకుంటూ పోతే ఇప్పుడున్న మన కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు తగ్గించిందని అన్నారు, వైసిపి హాయంలో సర్ చార్జీల పేరిట 32 వేల 166 కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు వినియోగదారులకు భారం కాకూడదని సుమారు 1000 కోట్లు సరసాజీలు తగ్గించిందని అన్నారు, ఈ తగ్గించిన మొత్తాన్ని నేరుగా విద్యుత్ వినియోగ దారుడు కి తగ్గించాలని ఆదేశాలు జారీ చేశారు, దీంతో ప్రపంచంలో విద్యుత్ ఛార్జ్ తగ్గించిన మొదటి రాష్ట్రంగా మన ఆంధ్ర ప్రదేశ్ చెల్లుతుందని ఆదారి మంజు అన్నారు, ఇంతటి ఘనవిజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, వినియోగదారుల తరఫున నియోజవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## గుంటపల్లి గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



**పాయకరావుపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సొంత నిధులతో విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి గుంటపల్లి గ్రామంలో 42 మంది విద్యార్థులకు సైకిళ్ళు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు,ఉమ్మడి విశాఖ జిల్లాల జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గా రావు,సుంకర సూరిబాబు,కక్కల శ్రీను,రెడ్డి,స్కూల్ కమిటీ చైర్మన్ నాగం సీతారామమూర్తి,హెచ్.ఎం జి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి



**రావికమతం, జనవరి 7, మేజర్‌న్యూస్:** కొత్త పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులు ఉన్నయెడల సవరణకు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ జి అప్పలనాయుడు తెలిపారు. మండలంలో గర్నికం గ్రామంలో బుధవారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ పాసు పుస్తకాలలో తప్పులు ఉన్న వాటిని తిప్పి పంపెమన్నారు. విస్తీర్ణం ఆధార్ కార్డు నెంబర్ ఫోన్ నెంబర్ ఫోటో లు తప్పుగా ముద్రణ అయినయెడల ఆందోళన చెందవద్దన్నారు. తప్పులు సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ గ్రామంలో 735 పాస్ పుస్తకాలు గాను 50 పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ రమణబాబు వీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీస్ స్టేషన్లలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ వార్షిక తనిఖీ






**నర్సీపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరును మెరుగుపరచడంలో భాగంగా, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ బుధవారం కృష్ణదేవిపేట మరియు గొలుగొండ పోలీస్ స్టేషన్లలో వార్షిక తనిఖీలు నిర్వహించారు అని. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అమ తెలిపారు . ఈ సందర్భంగా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్సై వి.బుషికేశ్వరరావు, గొలుగొండ ఎస్సై పి.రామారావు ఎస్పీ కు సాదర స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ , పెండింగ్‌లో ఉన్న కేసులు, స్టేషన్ రికార్డులు మరియు నిర్వహణ తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ మరియు విక్రయాల వంటి కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని, వీటి నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ కోసం రూపొందించిన 'శక్తి యాప్ల మరియు ఇతర మహిళా చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా గ్రామాల్లో మరియు కీలక జంక్షన్లలో సీసీటీవీ మెరాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. అనంతరం భీమవరం చెక్ పోస్టును సందర్శించిన ఎస్పీ గంజాయి తరలింపును అడ్డుకోవడానికి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాలి. రాత్రి సమయాల్లో గస్తీ మరియు తనిఖీలను ముమ్మరం చేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, వారికి తక్షణ సహాయం అందించాలి. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో ముఖాముఖి నిర్వహించిన ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకొని సానుకూలంగా స్పందించారు.

## ఎల్ కొత్తపల్లి రెవెన్యూ లో రాజముద్ర తో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**విమాడుగుల, జనవరి 7, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం జాలం పల్లి పంచాయతీ ఎల్ కొత్తపల్లి రెవెన్యూ లో రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు ఆర్ ఐ ఎస్ బాబురావు హాజరయ్యారు ఎల్ కొత్తపల్లి రెవెన్యూ లో 306 గొప్పల పాలెం కు 29 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిమిడి రమణమ్మ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సందారపు సన్యాసిరావు జాలంపల్లి సర్పంచ్ జి దారా మల్లేశ్వరి చిన్ని క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ మండల యాదవ సంఘం అధ్యక్షులు ఆర్ ఎం సి 1 చైర్మన్ పల్లా శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమన్న దొర వీఆర్వో ఏ ఎర్రయ్య జాలంపల్లి విఆర్ఓ వివి రమణ అవురువాడ విఆర్ఓ సిహెచ్ వెంకటరమణ లల్లల దేవుడు కిమిడి రాజబాబు గొలగాని చిన్నబ్బాయి కోన చంటి లల్లల బుజ్జి వార్డు మెంబర్ గ్రామ పెద్దలు రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పిజ్జా హట్లో ధరలు తగ్గింపు

**– పిజ్జాలు రూ.99 నుంచి ప్రారంభం**

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భారత్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన పిజ్జా బ్రాండ్ పిజ్జా హట్ విశాఖపట్నంలోని అన్ని ఔట్‌లెట్లలో కొత్తగా తగ్గించిన ధరలను ప్రకటించింది. ఈ నిర్ణయంతో పిజ్జా హట్ ఐకానిక్ పిజ్జాలు మరింత అందుబాటులోకి వచ్చాయి. ఇకపై పాన్ పిజ్జాలు కేవలం రూ.99 నుంచే లభించనున్నాయి. లోడెడ్ పిజ్జాలు రూ.249, ఓవర్‌లోడెడ్ పిజ్జాలు రూ.299 నుంచి అందుబాటులో ఉంటాయి. ఈ ధరల సవరణ ద్వారా ప్రతిరోజూ డైనింగ్‌కు మరింత విలువ అందించడం, నాణ్యమైన రుచికరమైన పిజ్జాలను విశాఖపట్నంలోని మరింత మంది వినియోగదారులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది. గార్లిక్ బ్రెడ్ రూ.149 నుంచి, బ్రెడ్ స్టిక్స్ రూ.109 నుంచి, పాస్తాలు రూ.169 నుంచి, మెల్ట్స్ రూ.169 నుంచి, డెజర్ట్స్ రూ.99 నుంచి, రిఫ్రెషింగ్ బేవరేజెస్ రూ.79 నుంచే అందుబాటులో ఉన్నాయి. తమ ప్రస్తుత మెనూ ఆఫరింగ్స్‌లో భాగంగా పిజ్జా హట్ తాజాగా క్రాఫ్టెడ్ ఫ్లాట్జ్ ను కూడా పరిచయం చేసింది. ఇది తేలికగా, మరింత క్రిస్పీగా ఉండే కొత్త పిజ్జా ఫార్మాట్, పంచుకుని తినేందుకు అనువుగా, ఉదారమైన టాపింగ్స్‌తో ప్రత్యేకంగా రూపొందించబడింది.

## రియల్‌మీ 16 ప్రో సిరీస్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** రియల్‌మీ, భారతీయ యువతలో చాలా ప్రసిద్ధమైన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, ఈ రోజు ఎంతో ఎదురుచూసిన రియల్‌మీ 16 ప్రో సిరీస్‌ను విడుదల చేసింది. ఈ సిరీస్‌తో ప్రీమియం మిడ్–రేంజ్ ఫోన్‌లలో మూల్యనిర్ణయమైన స్థానం పొందినట్లు నిలిచింది. ఫ్లాగ్‌షిప్–స్థాయి రియల్ మీ 16 ప్రోం అందుబాటులో ఉండే అన్ని విధాలుగా ఉపయోగకరమైన రియల్ మీ 16 ప్రోతో ఈ సిరీస్ పనితీరు మరియు డిజైన్‌లో నైపుణ్యంతో రూపొందించిన అత్యుత్తమతను పెంచుతుంది, మరియు పోర్ట్రెయిట్ ఇమేజింగ్ ప్రమాణాలను కొత్త విధంగా నిర్వచించడంపై ప్రత్యేక దృష్టిని కలిగి ఉంది. 200ఎంపీ పోర్ట్రెయిట్ మాస్టర్: ప్రతి భావాన్ని క్యాప్చర్ చేయండి. రియల్‌మీ 16 ప్రో సిరీస్ ప్రీమియం మిడ్–రేంజ్ విభాగంలో 200ఎంపీ పోర్ట్రెయిట్ మాస్టర్‌గా తన స్థానాన్ని స్థాపిస్తుంది, ఫ్లాగ్‌షిప్ స్థాయి ఇమేజింగ్ హార్డ్‌వేర్‌ను స్మార్ట్ సాఫ్ట్‌వేర్‌తో కలిపి పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీని కొత్తగా నిర్వచిస్తుంది. రెండు మోడల్స్ కూడా ప్రతి మూడ్ మరియు మూమెంట్ను ఖచ్చితంగా కాప్చర్ చేయడానికి ప్రొఫెషనల్ టూల్స్ అందిస్తాయి, ఫ్లాగ్‌షిప్–స్థాయి రియల్ మీ 16 ప్రోం ప్రత్యేక అప్‌గ్రేడ్లతో సృజనాత్మక వ్యక్తీకరణను మరింత పెంచుతూ ముందుంటుంది.

# వంజంగి పర్యటక ప్రాంతంలో ప్రైవేట్ వాహనాల దందా

– యు పాయింట్ కి తీస్కుళ్లి తీసుకురావటానికి 300 వసూలు

– పర్యటక ప్రాంతంలో పబ్లిక్ మరుగుదొడ్లు లేని వైనం



**పాడేరు, జనవరి 7, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రానికి కూతవీటి దూరంలో ఎంతో ఫేమస్ గల పకృతి పర్యటక ప్రాంతమైన వంజంగి పర్యటక ప్రాంతానికి వేలాది మంది పర్యటకులు వస్తుంటారు. వంజంగి పర్యాటక ప్రాంతానికి వీక్షంచేందుకు వచ్చిన పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేవని చెప్పక తప్పదు. అక్కడ వాహనాల పార్కింగ్ కోసం వందలాది రూపాయలు వసూళ్లు చేస్తూ, గల్ల పెట్టెలో నింపుకుంటున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. పర్యాటక ప్రాంతంలోకి వచ్చిన పర్యాటకులకు కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడ మరుగుదొడ్లు లేక పర్యాటక మహిళలు నానా అవస్థలు పడుతూ అసహన వ్యక్తం చేస్తున్నారు. వంజంగి ఎంట్రన్స్ గేటు వద్ద నుండి కనీసం రెండు కిలోమీటర్లు కూడా ఉండదు కానీ ప్రైవేట్ వాహనదారులు పైన యు పాయింట్కు తీసుకువెళ్లి తీసుకోరావడానికి వాహనదారులు ఒక వ్యక్తి దగ్గర నుండి 300 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యటక ప్రాంతంలో పర్యాటకులు నుండి దారి దోపిడిగా ఇంత జరుగుతున్న కనీసం సంబంధిత అధికారులు మాత్రం దీనిపై పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వంజంగి పర్యటక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ దోపిడిపై ఉన్నత అదికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతుంటారు. అధికారులు దృష్టి సారించి పర్యటకుల సౌకర్యార్థం పై ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే?

# రిసార్ట్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే

– రిసార్ట్స్ ఓనర్లపై చర్యలు తప్పవు – డి.ఎస్.పి. ఆర్.అభిషేక్




**పాడేరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా, పాడేరు మండలం వంజంగి పర్యాటక ప్రాంతాల్లో గల రిసార్ట్స్ ఓనర్స్ తో బుధవారం పాడేరు డి.ఎస్.పి. ఆర్.అభిషేక్ జిల్లా ఎస్పీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి.ఎస్.పి. ఆర్.అభిషేక్ మాట్లాడుతూ వంజంగి రిసార్ట్స్ లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన రిసార్ట్స్ ఓనర్లపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి రిసార్ట్స్ నందు ౖమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, రిసార్ట్స్ కి వచ్చిన ప్రతి వారి యొక్క ఆధార్ కార్డు వివరాలతో పాటు పూర్తి వివరాలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రిసార్ట్స్ ప్రాంగణంలో మద్యం అమ్మటం కానీ, బహిరంగా సేవించటం వంటివి చేయరాదని, రిసార్ట్స్ కు వచ్చిన ప్రతి పర్యాటకులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు సిఐ దీనిబందు, రిసార్ట్స్ ఓనర్లు పాల్గొనడం జరిగింది.

# ఆదిమ జాతి గిరిజన గురుకులం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**అరకులోయ, జనవరి 7, మేజర్‌న్యూస్:** అరకులోయ ఏపీఆర్ పివిటిజి పాఠశాల, ఏపిఆర్ ఆదిమ జాతి గిరిజన గురుకుల బాలుర కళాశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పీఠాధిపతి ప్రతినిధి, పండితుడు చిన్న జీయర్ స్వామి సహకారంతో వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో వికాస తరంగిణి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వర్మ ,ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు చలిగాలులకు గజగజ వణికిపోతున్న నేపథ్యంలో వికాస తరంగిణి సంస్థ ముందుకు వచ్చి 800 మంది గిరిజన విద్యార్థులకు ఉచితంగా చలి దుప్పట్లు పంపిణీ చేసింది.ఈ సందర్భంగా వికాస తరంగణి ప్రతినిధి విలేకరులతో మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీలో వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో 5 వేల చలి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశామన్నారు.తమ సంస్థ చలికాలంలో ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడమే కాకుండా అరకొర వైద్య సేవలు అందుతున్న గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందజేస్తుందని ఆయన చెప్పారు.ప్రకృతి వైపరీత్యాలు ఎక్కడ సంభవించినా ఆ ప్రాంతాల్లో సేవలందిస్తుందని ఆయన తెలిపారు.పాడేరు ఏజెన్సీలో ఈ చలికాలంలో ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి మేరకు వేలాది చలి దుప్పట్లు ఆదివాసి ప్రాంతాల్లో పంపిణీ చేశామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా,మన్యం లిపార్వతీపురం,అనకాపల్లి జిల్లాలో చినజీయర్ స్వామి సహాయ సహకారాలతో సుమారు పదివేల దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర విలేకరులతో మాట్లాడుతూ తమ సంఘం అభ్యర్థన మేరకు విపరీతంగా చలిగాలులు వేస్తున్న పరిస్థితుల్లో చలి దుప్పట్లు ఉచితంగా అందజేసిన వికాసతరంగిణి సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన చెప్పారు.భవిష్యత్ లో ఏజెన్సీలో ఆదివాసులకు మరింత సేవలు అందించాడానికి ముందుకు రావాలని కిల్లో.సురేంద్ర విజ్ఞప్తి చేశారు. ఏపీ ఆర్ పివిటీజీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. వెంకటరమణ,కళాశాల ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిండంగ్పి. రామారావు, బి.దశరథ్.ఎస్.ఫ్ ఐ మండలకార్యదర్శి ఎస్,ఐసు బాబు,సిఐ టియు మండల లికార్యదర్శి జి.భగత్ రామ్, కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ నిర్మాణ భవనం పరిశీలన



**ఆమదాలవలస, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం సైలాడ గ్రామ సచివాలయ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్ తెలిపారు. సచివాలయ నిర్మాణ దశలో ఉన్న భవనాన్ని బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు సగంలో నిలిచిపోవడంతో మరల పనులు పూర్తి చేసేందుకు నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేస్తామన్నారు. సచివాలయ భవనం నిర్మాణ పనుల అర్థాంతరంగా నిలిచిపోవడంతో కొత్తగా ఎస్టిమేషన్ వేసి నివేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ పనులు పూర్తయితే ప్రజలకు సత్వర సేవలు అందుతాయన్నారు. ఈ పరిశీలనలో మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి దమయంతి ఉన్నారు.

# జొన్నవలసలో పారిశుధ్య పనులు



**ఆమదాలవలస, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం జొన్నవలస గ్రామపంచాయతీలో బుధవారం పారిశుధ్య పనులను సర్పంచ్ ప్రతినిధి గొంటి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పారిశుధ్య సిబ్బందిచే కాలువల్లో పూడికల తొలగించి శుభ్రం చేయించారు. వీధుల్లో ఉన్న చెత్త నిల్వలను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని, దీనివలన స్వచ్ఛ గ్రామంగా తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీధుల్లో ఎక్కడి పడితే అక్కడ చెత్త నిల్వలు వేయకుండా చెత్త వాహనం వచ్చే సమయంలో అందజేయాలన్నారు. అపారిశుధ్యం వలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ రూపొందించిన “ బాల్యవివాహాలు నిర్మూలిద్దాం “ షార్ట్ ఫిలిం పోస్టర్ ను విశాఖ దక్షణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆవిష్కరించారు. అల్లిపురం లోని నేరెళ్ల కోనేరు వద్ద తన కార్యాలయంలో ఈ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయసులో బాలికలకు వివాహం చేయడం వల్ల వారికి చాలా సమస్యలు వస్తాయని చెప్పారు. శారీరకంగా, మానసికంగా బాలికలపై భారం పడుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే నష్టాలను తెలియజేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ కుమార్తెల విషయంలో తొందరపడకుండా వారు భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడేందుకు మంచి విద్యను అందించాలని వెల్లడించారు. మంచి కాన్సెప్ట్ తో ఈ ఫిలిం కి దర్శకత్వ పర్యవేక్షణ చేసిన సత్యాడ నర్సింగ రావు (సనరా వంశీ )ను ఆయన అభినందించారు. అలాగే దర్శకుడు భీశెట్టి జయ బాబు, డిఓపి రాపేటి వెంకట్, ఎడిటర్ అనిల్ గుమ్మాల, నటులు నాయుడు మళ్ల, వైజాగ్ సంతోష్, దూళిపాల శ్రాఘవి లను అభినందించారు. సమాజానికి ఇటువంటి సందేశాత్మక షార్ట్ ఫిలింలు ఎంతో అవసరమని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సినీ కథ రచయిత సనరా వంశీ, సీనియర్ నటులు నాయుడు మళ్ల, షార్ట్ ఫిలిం ఎడిటర్ అనిల్ గుమ్మాల పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా

**- నలుగురు నిందితులు అరెస్ట్**

**- కాశీబుగ్గ డిఎస్పి షేక్ షహబాజ్ అహ్మద్**



**పలాస, జనవరి 7, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డిఎస్పి షేక్ షహబాజ్ అహ్మద్ వెల్లడించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో బుధవారం కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన సాహు ఆనంద్,వడ్డే లోకనాథం, పలాస మండలం నీలిభద్ర గ్రామానికి చెందిన అన్నదమ్ములు బెహరా రమేష్ బెహరా కామేష్ ఇదివరలో బ్రాహ్మణతర్ల హైస్కూల్ లో చదువుకున్నారు. ఈ క్రమంలో వారు స్నేహ సంబంధాలను ఏర్పరచుకొని నలుగురు కలిసి పలుమార్లు మద్యం మరియు సిగరెట్లు సేవించినట్లు దర్యాప్తులో వెల్లడైందని, సుమారు ఒక సంవత్సరం క్రితం ఒడిస్సా రాష్ట్రం బరంపూర్ కు చెందిన పప్పు అనే వ్యక్తితో వీరు పరిచయం ఏర్పరచుకున్నట్లు తెలిపారు. ఆ పరిచయంలో పప్పు అనే అతని వద్ద గంజాయిని కొనుగోలు చేసి బరంపురం నుంచి పలాస కు తీసుకువచ్చి పలాస పరిసర ప్రాంతాలలో అవసరమైన వారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి పై నలుగురు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గంజాయిని విక్రయించేందుకు ఒక సంచిలో గంజాయిని తీసుకొని నలుగురు కలిసి బ్రాహ్మణతర్లా నుండి కంబిరిగాం బ్రిడ్జి వైపు నడుచుకుంటూ వస్తుండగా తమ పోలీసు సిబ్బందికి పట్టుబడ్డారని చెప్పారు. వారి వద్ద నుండి మూడు కేజీల 700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నామని డి.ఎస్.పి షేక్ షాహబాద్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో సిఐ రామకృష్ణ,ఎస్సై నరసింహమూర్తి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వం లక్ష్యం



**మెలియాపుట్టి, జనవరి 7, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాల పై జగన్ ఫోటో వేశారని మెలియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు ఆరోపించారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని గూడూరు గ్రామపంచాయతీలోని కాపు సజ్జనాపురం, సవర సజ్జనాపురం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నామైన రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు నంబాల వెంకటరావు మాట్లాడుతూ.. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతములో ప్రజాధనంతో పాసు పుస్తకాలు తోపాటు రీ సర్వే చేసిన భూములలో కొలరాళ్ళు పైన కూడా జగన్ ఫోటో ముద్ర వేయించుకొని సుమారు 700 కోట్ల రూపాయలు వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పేరుతో ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో గౌడు స్టేట్ డైరెక్టర్ భాస్కర్ దాస్ ,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నాతవరంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమం

**- సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జనసేన&టీడీపీ నాయకులు**



**నర్సీపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** నాతవరంలో బుధవారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ఎం.ఎస్. శ్రీనివాస్, ఏపిఒ కొండాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రతి పల్లెకు అభివృద్ధి దిశగా కొత్త ఊపొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలు మౌలిక వసతులతో మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం పీఏసీఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, తాండవ డీసీ మెంబర్ పారుపల్లి వరహాలబాబు, తాండవ ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, దాసు, మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ శెట్టి సత్యనారాయణ, మాజీ టీడీపీ యువజన అధ్యక్షులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతామ్మూర్తి, శెట్టి నానాజీ, బంగారు రాఘవ, సుర్ల నాగబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు సూరిబాబు, ఇటంశెట్టి సీతారామ్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పాటిపల్లిలో రైతులకు యూరియా పంపిణీ



**మునగపాక, జనవరి 7, మేజర్‌న్యూస్:** పాటిపల్లి సచివాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే గసుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు యూరియా బుధవారం జనసేన పార్టీ నాయకుడు ఆడారి గోవిందరావు చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హాయంలో, మన స్థానిక ఎమ్మెల్యే సుందర్ విజయ కుమారు సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారుఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు పాటిపల్లి మంగళవరపు పేట కూటమి నాయకులు ఆడారి గోవిందరావు. భీశెట్టి జోగినాయుడు, గొల్లవిల్లి సత్యనారాయణ,భీశెట్టి సత్యనారాయణ, కోయిలడా త్రిమూర్తులు.,మొల్లి గోవిందా, గణిరెడ్డి ఈశ్వరరావు, ఎల్లపు పూర్ణ చంద్రరావు అగ్రికల్చర్ అధికారి లక్ష్మసరిత పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వే నెలాఖరుకు పూర్తి చేయాలి

**- ఎండిఓ ఎన్ సీతారామస్వామి**



చోడవరం జనవరి 7 మేజర్ న్యూస్: కుటుంబ సమగ్ర సర్వే జనవరి నెలాఖరకు పూర్తి చేయాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆదేశించారు. మండలంలో లక్ష్మపురం దామనపల్లిలో, బుధవారం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో 1475 ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించాల్సి ఉండగా ఎంతవరకు 20 శాతం మాత్రమే పూర్తయింద అన్నారు. ఈ సర్వేపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున జనవరి నెల ఆఖరకు సర్వే పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సర్వే వివరాలు అన్నీ కచ్చితంగా ఉండాలన్నారు. ఎటువంటి తప్పులకు అవకాశం లేకుండా రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ గ్యాస్ కార్డ్ నెంబర్లు నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సక్రమంగా ఇస్తున్నది లేనిది లబ్ధిదారులును అడిగి తెలుసుకున్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం సద్వినియోగం చేసుకోండి

**- విద్యుత్ శాఖ ఏ ఈ మనోజ్**



**నర్సీపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ మనోజ్ తెలిపారు. నర్సీపట్నం రామారావు పేట లో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది వార్డులలో ప్రజలతో సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ ఆధా చేయడం కోసం ప్రభుత్వము ప్రజల కోసం ప్రత్యేకమైన కార్యక్రమం చేపట్టిందని విద్యుత్తు బిల్లులు తగ్గించుకోవడానికి మంచి అవకాశం అని తెలిపారు. 78 వేలు సబ్సిడీ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 20.000 రూపాయలు అదనంగా సబ్సిడీ మంజూరు చేస్తుందని బ్యాంకు లోను కూడా మంజూరు చేస్తుందని తెలిపారు. కరెంటు బిల్లులు జీరో వరకు తగ్గుతాయని సోలార్ పెట్టుకోవడం వలన పూర్తిస్థాయి విద్యుత్ ఆదా తో పాటు రిటర్న్ అమౌంట్ కూడా వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ రేషన్ కార్డుతో కాంట్రాక్టర్ను సంప్రదిస్తే ఆన్లైన్ ద్వారా స్కీముకు అప్లై చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏఈ మనోజ్ తెలిపారు.

# ఏపీ ఎన్జీవోస్ జిల్లా జాయింట్ సెక్రటరీకు సత్కారం



**పలాస, జనవరి 7, మేజర్‌న్యూస్:** పలాస ఎంపీడీవో కార్యాలయం నందు ఇటీవల శ్రీకాకుళం జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా జాయింట్ సెక్రటరీగా కొర్ల మన్మధ రావు ఎన్నుకోబడ్డ సందర్భంగా పలాస ఏపీ ఎన్జీవో అసోసియేషన్,ఎంపీడీవో,గ్రీన్ ఆర్మీ మరియు పంచాయతీ కార్యదర్శుల సంఘం బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే.వసంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుళుతున్న క్రమంలో సంఘ నాయకులుగా ..ఎన్నుకోబడ్డ వారు ఉద్యోగుల హక్కులు బాధ్యతలు కోసం అవగాహన కలిగించి సంఘాలను నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో అధ్యక్షులు బోనేల గోపాల్ ,డిప్యూటి ఎంపీడీవో మెట్ట.వైకుంఠరావు,డి.తిరుమలరావు, ఉమాపతి,ఏఓ అనురాధ,పంచాయతీ కార్యదర్శి సద్గుణబాబు,వెటర్నరీ అధికారి కొర్ల కళ్యాణ్ బాబు,కోపరేటివ్ అధికారి దుర్గాప్రసాద్ పట్నాయక్,మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ అధికారి ఉదయ శంకర్ పాత్రో,ట్రెజరీ అధికారి వాయిల పల్లి త్రివేణి,ఉపాధ్యాయులు మధుబాబు, అంబల కృష్ణారావు,గేదెల జగదీశ్వరరావు,గ్రీన్ ఆర్మీ సభ్యులు నక్క అనిల్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత హోంగార్డుకు ఆర్థిక చేయూత జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేత



**శ్రీకాకుళం, జనవరి 07, మేజర్‌న్యూస్:** ఇటీవల పదవీ విరమణ పొందిన విశ్రాంత హోంగార్డు పి. సన్యాసి రావుకి సహచర హోంగార్డులు ఆప్యాయతతో ఆర్థిక చేయూత అందించారు. ఈ సందర్భంగా హోంగార్డు సిబ్బంది స్వతహాగా ముందుకు వచ్చి తమ ఒక్కరోజు గౌరవ వేతనం సమకూర్చి మొత్తం రూ.4.11 లక్షల నగదు చెక్కును సేకరించారు. ఈ చెక్కును బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ _.వి. మహేశ్వర రెడ్డి, విశ్రాంత హోంగార్డు సన్యాసి రావు నకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సహచర హోంగార్డులు చూపిన ఈ సహకారం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలీసు శాఖ ఒక కుటుంబంలాంటిదని, కష్టసమయాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే పోలీసు వ్యవస్థ గొప్పతనమని తెలిపారు. ఇటువంటి సంఘీభావం పోలీసు సిబ్బందిలో ఐకమత్య భావాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. అలాగే ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని గడపాలని విశ్రాంత హోంగార్డు సన్యాసి రావుకి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు పరిపాలన అధికారి గోపినాథ్, ఆర్ఎస్ఐ వెంకట రమణ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- వివిధ జాతీయ కంపెనీలు 104 మంది ని ఎంపిక**





**కొత్తూరు, జనవరి 07, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో రాష్ట్ర స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా లో 104 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. జిల్లా నవతా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళా లో వివిధ జాతీయ కంపెనీలైన టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో పార్మశీ, గూగుల్, యల్ యన్ టి ఫైనాన్స్ , ట్రాన్స్ పోర్ట్ ముత్తూట్ మైక్రోఫిన్, తదితర కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగాలు కోసం 210 మంది అభ్యర్థులు హాజరు కాగా వారికి అవసరమైన 104మందిని కంపెనీలు ఎంపిక చేశారు. వీరిలో 30 మంది అభ్యర్థులు వెంకటేశ్వర విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఈ జాబ్ మేళా లో జిల్లా స్కిల్ డవలప్మెంట్ అధికారి సాయి, కార్యాలయం సిబ్బంది వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్ వాహనానికి భారి జరిమాన



**అనకాపల్లి, జనవరి 7, మేజర్‌న్యూస్:** స్థానిక జాతీయ రహదారిపైన గల నూకాలమ్మ ఆర్చి వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అధిక లోడు రవాణ చేస్తున్న వాహనానికి జరిమాన విధించామని అనకాపల్లి ట్రాఫిక్ సీఐ ఎం. వెంకటనారాయణ తెలిపారు. విశాఖపట్నం వైపు నుండి కశింకోట వైపు అధిక లోడుతో వెళ్తున్న లారీని ఆపి తూకం వేయించగా అధిక లోడు ఉన్నందున సదరు లారీకి 20,035 రూపాయలు ఫైన్ విధించామన్నారు.

## 9న సిక్కోలు రథసప్తమి కర్టెన్ రైజర్

**- ఏర్పాట్లను పరిశీలించిన కమిటీ సభ్యులు**



**శ్రీకాకుళం, జనవరి 7, మేజర్‌న్యూస్:** అరసవల్లి క్షేత్రంలో ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న రథసప్తమి వేడుకల అంకురార్పణ (కర్టెన్ రైజర్) కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. జనవరి 9న ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న ఈ వేడుక ఏర్పాట్లను బుధవారం ఉదయం ప్రత్యేక కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో దాదాపు 200 మందితో సామూహిక సూర్యనమస్కారాలు నిర్వహించేందుకు అనువైన వేదికను సిద్ధం చేయాలని, భక్తుల సౌకర్యార్థం భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బందోబస్తు, లైవ్ కవరేజీ తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర పండుగగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో విద్యుత్, మున్సిపల్, ఆరోగ్య శాఖల సమన్వయం ఎంతో అవసరమని, ఎక్కడా లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఆయుష్ వైద్యాధికారి జగదీష్, సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, డీఐపీఆర్వో చెన్నకేశవరావు, యోగా గురువు పాండ్రంకి మురళి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొంక్యాన మురళీధర్, మంత్రి వెంకటస్వామి, ఆలయ సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నగిరి కటకం లో పొలం పిలుస్తుంది అవగాహన సదస్సు



**జలుమూరు, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలోని నగిరి కటకంలో "పొలం పిలుస్తుంది" అనే కార్యక్రమంలో భాగంగా ఏవో రవికుమార్ ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న వలన కలుగు లాభాలు ఏ విధముగా చేకూరుతాయి అనే దానిపై బుధవారము రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. మొక్కజొన్నకు కలుగ అనర్థాలు ఏర్పడితే వాటికి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడితే నిర్మూలించగలుగుతాయని వివరముగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

## బిఎల్‌వో లకు షాకేజ్ నోటీసులు



**అచ్యుతాపురం, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న పలువురు బిఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నియోజకవర్గ ఎన్నికల అధికారిణి మనోరమ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన బీఎల్ వోల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాబితా మ్యాపింగ్, క్లయిమ్స్ పరిష్కరిం చడంలో నిర్లక్ష్యం వహించిన ఆవసోమవరం మహిళా పోలీస్ షేక్ నజయా, పూడిమడక కార్యదర్శి సరస్వతి, ఎల మంచిలి వీఆర్వో కేఎల్ కుమార్లకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీచేశారన్నారు. ఈనెల 12 తేదీలోగా డబుల్ పొటోలు, పక్క నియోజకవర్గంలో పేర్లు ఉన్న వారి అభీష్టం మేరకు పరిష్కరించాలన్నారు. ఎలమంచిలి నియోజ కవర్గంలో ఇటువంటి సమస్యలు 669 ఉన్నాయని. వీటిని వెంటనే పరిష్కరించాలన్నారు. కొంతమంది బీఎలీఓలు ఫోన్ చేసినా స్పందించలేదన్న ఫిర్యాదులున్నాయని, విధుల్లో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడీటీ వాలేశ్వరరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ స్పీకర్ పరామర్శ



**ఆమదాలవలస, జనవరి 7, మేజర్‌న్యూస్:** పొందూరు మండలం పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ స్పీకర్, వైకాపా పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం బుధవారం పరామర్శించారు. పొందూరు మండలం గోరింట గ్రామంలో కూన నర్సింగ అచ్యుతరావు ఇటీవల గుండె సంభందించిన వ్యాధి కి శస్త్ర చికిత్స చేయించుకున్నారు ఆయన్ని పరామర్శించారు. అదే గ్రామంలో చౌదరి లక్షణరావు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందారు. చింతాడ సరోజినమ్మ అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. కింతలి గ్రామానికి చెందిన పైడి వెంకట రామారావు ఇటీవల మృతి చెందారు. జి. సిగడం మండలం పెంట గ్రామంలో అలుగోలు సురేష్ కుటుంబంలో మేనల్లుడు సింహాద్రి శరత్ చంద్ర, తల్లి సీతరత్నం ఇద్దరు ఒకేసారి ఇటీవల మృతి చెందారు. ఈ కుటుంబాలన్నింటినీ ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుకున్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర వాలంటీర్ విభాగం జాయింట్ సెక్రటరీ పైడి రాణా ప్రతాప్, వైకాపా మాజీ మండల అధ్యక్షులు పప్పల రమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ బాడన సునీల్, మండల బూత్ కమిటీ కన్వీనర్ బాడన వెంకట కృష్ణారావు, పెనుబర్తి సర్పంచ్ తమ్మినేని మురళీకృష్ణ, తాడివలస మాజీ సర్పంచ్ తమ్మినేని వాసు, తుంగపేట మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి ప్రసాద్, కొంచాడ సర్పంచ్ అనురాధ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కూన రాజారావు, గోపాలం, ఫకీరు, గురుగుబెల్లి లక్ష్మణరావు, కార్యకర్తలు ఉన్నారు.

## సంపత్ సాయి జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**- కార్యక్రమానికి హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్రీవాణి**



**నరసన్నపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండల న్యాయ సమితి ఆధ్వర్యంలో సంపత్ సాయి జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి హాజరయ్యారు. విద్యార్థులు చట్టంపై అవగాహన పెంచుకోవాలి: సివిల్ జడ్జ్ శ్రీవాణి విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులను ఉద్దేశించి జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల నేర ప్రవృత్తికి దూరంగా ఉండేందుకు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జనవరి 12వ తేదీన జరిగే యువజన దినోత్సవం సందర్భంగా యువకులని మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలకు బానిస కాకుండా సమాజంలో యువకులను చైతన్యవంతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని తెలిపారు. మీ కలలను నాశనం చేసేవే మాదకదవ్యాలు: ఎస్సై రంజిత్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ, నిరంతర సాధన విద్యార్థి ఎదుగుదలకు దోహదపడుతుందని, చెడు వ్యసనాలకు లోనయ్యి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి ఇంటర్ విద్య ఎంతో కీలకంగా ఉంటుందని ప్రతి ఒక విద్యార్థి బాధ్యతతో మెలిగి సమాజంలో గుర్తింపు పొందాలని తెలిపారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండండి: ఏజీపీ వాన శ్రీనివాసరావు బాల్యానికి, యవ్వనానికి ఇంటర్ విద్య మధ్యస్థంగా ఉంటుందని విద్యార్థులు ఈ దశలో సెల్ ఫోన్ కు దూరంగా ఉంటే ఉత్తమ ఫలితాలతో పాటు జీవితంలో తొందరగా ఎదిగే అవకాశం ఉంటుందని, దేశ జనాభాతో సమానంగా ఉన్న సెల్ ఫోన్ ఉత్పత్తి వల్ల యువత కొంతవరకు చెడు ప్రభావాలకు లోనయ్యి విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు.

## ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీరు సమస్య తీర్చిన

**- ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు**



**మునగపాక, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎన్టీఆర్ కాలనీలో గత పది రోజులుగా వాటర్ పైప్ లైన్లు లీక్ అవ్వడంతో మంచినీరు వృధాగా పోవడంతో ప్రజలకు మంచినీరు లేక ఇబ్బందులు పడడంతో సమస్యను ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బందిని తీసుకువచ్చి దగ్గరుండి పనులు చేయించి, పోయిన లీకేజ్ పైపుల వద్ద కొత్త పైపులు వేసి ఎన్టీఆర్ కాలనీకి వచ్చే విధంగా ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు కృషి చేయడంతో కాలనీవాసులు ఆనంద వ్యక్తం చేశారు.

## గుంటపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**పాయకరావుపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంటపల్లి గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు చేతుల మీదుగా 20 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,కక్కల శ్రీను,సుంకర సూరిబాబు,వీఆర్వో కోటేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

## జిసిసి డ్రైవర్ల ఈపీఎఫ్ చెల్లించాలి



**అరకులోయ, జనవరి 7, మేజర్‌న్యూస్:** తమకు రావలసిన ఈపీఎఫ్ జిసిసి సంస్థ ద్వారా చెల్లించాలని ఆ సంస్థ డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు.తమకు సంబంధించిన ఈపీఎఫ్ లను మంజూరు చేసి ఆదుకోవాలని ఉన్నతాధికారులను డ్రైవర్లు కోరుతున్నారు.అర్థికంగా చిదిగిపోయిన తమకు అధికారులు తగు చర్యలు చేపట్టి న్యాయం చేయాలని గిరిజన సహకార సంస్థ అరకులోయ బ్రాంచి డ్రైవర్లు మొద్దు,నూకరాజు, కొండబాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడిక్కడ డ్రైవర్లు విలేకరులతో మాట్లాడుతూ గత రెండు నెలలుగా తమకు సంబంధించిన ఈపీఎఫ్ సంస్థ చెల్లించలేదని,దీనివల్ల తాము పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.గతంలో మాదిరిగానే డ్రైవర్లకు సంబంధించిన ఈపీఎఫ్ ను జి సి సి ద్వారా చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలని పలు పర్యాయాలు అభ్యర్థించినప్పటికీ ఇంతవరకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరి జిల్లాలో మొత్తం ఎనిమిది మంది డ్రైవర్లు జిసిసి బ్రాంచ్ ల్లో పనిచేస్తున్నారని,మొన్నటి వరకు తమ సంస్థ ద్వారానే డ్రైవర్లు,హమాలీలు ఈపీఎఫ్ ను చెల్లించామని, ప్రస్తుతం సివిల్ సప్లై లో కలిసిపోవడంతో మాకు సంబంధించిన ఈపీఎఫ్ లు సంస్థ కట్టడం లేదని వారు వివరించారు. దీని వలన తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు.ఇప్పటికైనా అధికారులు తమ పై సానుకూలంగా స్పందించి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమస్యను జిసిసి ఎండి దృష్టికి తీసుకువెళ్లామని డ్రైవర్లు తెలిపారు.

## ఘనంగా దశావతారం జన్మదిన వేడుకలు



**మునగపాక, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు, గ్రామానికి అభివృద్ధి చేసే నాయకుడు కొయిలాడ దశావతారం జన్మదిన వేడుకలు వాడ్రపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు, గ్రామంలో గౌరీ పరమేశ్వర ఆలయ నిర్మాణానికి, సహకారాలు అందించడంలోనూ, గ్రామంలో పనికి ఆహార పథకం పనిచేసే ఉపాధి హామీ కూలీలకు దశావతారం వివాహ వార్షికోత్సవ రోజున చీరల పంపిణీ, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడంలోనూ, యువతకు నేనున్నానంటూ ముందుకు నడిపించే కొయిలాడ దశావతారం, గ్రామంలో గౌరీ యూత్, వీరాంజనేయ యూత్, యువతకు క్రీడల్లో ప్రోత్సహించడంలో దశావతారం ముందు ఉంటారని అన్నారు.

## ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల**



**పరవాడ, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాల ను రెండవ రోజు బుధవారం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఉన్న క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాలను (ఎక్స్పో ఎగ్జిబిషన్) పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రతినిధులు, నిర్వాహకులు ఎమ్మెల్యేను వేద పండితుల మంత్రోచ్ఛనలతో ఘన స్వాగతం పలికారు. మూడు రోజులు పాటు జరిగే ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్ ను ఎమ్మెల్యే పంచకర్ల ప్రారంభించారు. అనంతరం ఫార్మా ఉత్పత్తుల పరికరాలకు సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించారు. ఫార్మా ఉత్పత్తుల పనితీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న యంత్రాలను వినియోగించి తరచూ ఫార్మా పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలను అరికట్టి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని కోరారు. ప్రతి సంవత్సరం ఫార్మా ఉత్పత్తుల ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు , సీఎన్ రావు(లారస్),జెట్టి సుబ్బారావు(సియాంక్), వర్ధంత్ శివరాంప్రసాద్ , సూర్య ప్రకాశరావు, ఫార్మా జల్ అప్పారావు, రక్షత్ గ్రూపు ప్రతినిధి పాపయ్య దొర, బి. రామకృష్ణ ( లారస్),నిర్వాహకుడు అజిత్ కుమార్ శుక్ల, వివిధ ఫార్మ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి బుగిడి రామ గోవింద్ , పరవాడ రావాడ సర్పంచ్ లు సిరపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు తదితరులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన స్టాల్స్ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి పేటలో చేతి బోరు రిపేరు

**- అందుబాటులో మంచినీరు**



**మునగపాక, జనవరి 8 , మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట పంచాయతీలో శివారు గంగాదేవిపేట జంక్షన్ లో ఉన్న హ్యాండ్ బోరు పనిచేయకపోవడంతో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర ఎంపీడీవో ఎం ఉషారాణి దృష్టికి సమస్యను తీసుకు వెళ్లడంతో వెంటనే మెకానిక్ ప్రకాశ ను పంపించి బుధవారం రిపేరు చేయించి ప్రజలకు రైతులకు చేతి బోరు ద్వారా మంచినీరును అందుబాటులోకి తీసుకొచ్చారు, ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్రను ప్రజలు అభినందించారు.

## చీమలాపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి

**- అచ్యుతాపురం మండలం కాపు కన్వీనర్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్అందించారు**





**అచ్యుతాపురం, జనవరి 7, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలో చీమలాపల్లిలో జరిగిన పోటీల్లో మొదటి మ్యాచ్లో రాంబిల్లి నేవీ కాలనీపై చోడపల్లి టీమ్ విజయం, రెండవ మ్యాచ్లో కశింకోట పై ఎటికొప్పాక పొందూరు విజయం, మూడవ మ్యాచ్లో మునగపాకపై రాజుపేట విజయం, నాలుగవ మ్యాచ్లో తుమ్మపాల పై కొక్కిరాపల్లి విజయం, ఐదవ మ్యాచ్ తుంపాల మార్టూరుపై అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్ 8 ఓవర్ల చొప్పున జరుగుతున్నాయి. భోగీ పండగ రోజు ఫైనల్ పోటీలు జరగనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రాల శివ తెలిపారు. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్లో చోడపల్లి టీమ్ అత్యధికంగా 128 పరుగులు తీసి టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచింది. చోడపల్లి టీమ్కు చెందిన చొప్పా దుర్గా 56 పరుగులు తీసు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచారు. అర్జున్ అనే క్రీడాకారుడు 3 సిక్సు వరుసగా కొట్టినందుకు కమిటీ సభ్యులు కాంప్లిమెంటరీగా 2లీటర్ డ్రింక్ బాటిల్ అందజేసారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ క్రీడాకారునికి అచ్యుతాపురం మండల కాపు కన్వీనర్ గెంజి రామకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు చేతుల మీదుగా బహుమతి అందజేసారు.

# జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలి

**– జిల్లాలో అన్ని వ్యాపార సంస్థలను జీఎస్టీ పరిధిలోకి తేవాలి – జీఎస్టీ సమన్వయ కమిటీ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 7, మేజర్‌న్యూస్:** జిల్లాలో కొన్ని వ్యాపార సంస్థలు తమ కార్యకలాపా లు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చట్టం కింద నమోదు చేసుకోవాల్సి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా పన్ను వలయానికి వెలుపల ఉన్నాయని వారిని వస్తు పన్నుల జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్పష్టం చేసారు. ఇటీవల రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎ. బాబు సూచనల మేరకు వస్తూ సేవల పన్ను (జీఎస్టీ ) రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖపట్నం డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్ వి. కేదారేశ్వర రావు తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వస్తు సేవల పన్ను (జీఎస్టీ ) రెవెన్యూ వసూళ్ళు మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జీఎస్టీ పరిధి వలయానికి వెలుపల ఉన్న వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి వీలుగా జిల్లా పరిశ్రమల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు, అటువంటి వర్తకులు సమాచారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు తక్షణమే పంపించాలని కలెక్టర్ ఆదేశించారు, పాతబకాయిదారు లను తక్షణమే గుర్తించాలని, జిల్లాలో వస్తు సేవల పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిదారుల ఆస్తులను గుర్తించడంలో జీఎస్టీ అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిచలాని సంబంధిత అధికారులకు, లీడ్ బ్యాంక్ తో పాటు ఇతర బ్యాంకు అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జీఎస్టీ అధికారుల నుంచి జారీ చేసే నోటీసుల్లో బకాయిదారులకు సంబంధించి ఖాతా వివరాలు, వారి ఖాతాలను స్తంబింపజేయడం తదితర అంశాల ఆవశ్యకతను సమన్వయకమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల అధికారులకు బకాయిదారులకు సంబంధించి ఆస్తుల వివరాలు, బిల్డర్లకు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్ వివరాలను జీఎస్టీ అధికారులకు అందించాలని కలెక్టర్ స్పష్టంచేసారు. మైనింగ్ అక్రమ రవాణాను నిరోధించే చర్యల్లో భాగంగా మైనింగ్ అధికారులు, రవాణా శాఖా అధికారులు వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేసారు. స్థానికంగా వస్తు వినియోగం, సేవల వినియోగానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని, ఈమేరకు ఇంజినీరింగ్ విభాగాలు కాంట్రాక్టర్లను స్థానికంగా లభించే డీజిల్ ఇతర నిర్మాణ సామాగ్రి వాడకాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. జీఎస్టీ చట్టపరిధిలోకి వచ్చే కాంట్రాక్ట్ సేవలు, ఇతర పన్నులు చెల్లించదగిన సేవలకు సంబంధించి మూలంలోనే పన్నులు వసూలు చేసేందుకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశిస్తూ ఆమేరకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, ఇంజినీరింగ్, ఇరిగేషన్, గృహనిర్మాణ శాఖ తదితర డీడీఓ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. వృత్తి పన్ను వసూల్లకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్, మున్సిపల్ అధికారులు తదితర శాఖల అధికారులకు ఆదేశాలు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ వృత్తిపన్ను వసూళ్లు, పెంపుదలలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ స్పష్టంచేసారు. ఈ అంశాలకు సంబంధించి పన్ను వసూళ్లలో మరింత ప్రగతి, పురోగతి సాధించేందుకు ప్రతి నెలా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో మొదటి ప్రాధాన్యత అంశంగా పన్ను వసూళ్లకు సంబంధించి సమీక్షస్తానని కలెక్టర్ జిల్లా అధికారులకు స్పష్టంచేసారు. ఈ సమావేశంలో విశాఖ డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ టి శ్రీనివాస్రావు, అనకాపల్లి, అచ్యుతపురం సహాయ కమీషనర్లు పి కృష్ణ రావు, సింధు ప్రియ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, జిల్లా స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారి మన్మధరావు, జిల్లా భూగర్భ గనులు శాఖ అధికారి ఎం. శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి_ మనోరమ, లీడ్ బ్యాంకు మేనేజర్_ సత్యన్నారాయణ, ఎంపీడీఓలు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి

**– రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలనకే ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**




**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 7, మేజర్‌న్యూస్:** రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని మరియు రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డి అర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పౌర సరఫరాల పై మండల, డివిజన్ ల వారిగా మరియు గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల ను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేసి మరియు జిల్లాలో 24 మండలాలు మరియు నర్సీపట్నం అనకాపల్లి, యలమంచిలి మున్సిపాలిటీ లో జల వనరులను గుర్తించి డి అర్వో కు నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు,_ ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ఎస్. సుబ్బలక్ష్మ, అనకాపల్లి, నర్సీపట్నం నక్కపల్లి అడ్డురోడ్డు ఆర్డీఓ లు షేక్ అయిషా, వి వి రమణ, ఎడి సర్వే, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు డి ఎం పి వి ఎస్ ఎన్ మూర్తి_ జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, కలక్టరేట్ పరిపాలన అధికారి, మేజిస్ట్రియల్, భూ వ్యవహారాల సూపరింటెండెంట్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు భట్లపూడిలో పంచాయతీ కార్యాలయం ప్రారంభం



**అనకాపల్లి, జనవరి 7, మేజర్‌న్యూస్:** సుమారు 20 ఏళ్లుగా పునాదులకే పరిమితం అయిన భట్లపూడి పంచాయతీ కార్యాలయ భవనం నేడు ప్రారంభానికి సిద్దం అయ్యింది. గ్రామ ఎంపీటీసీ ముమ్మన అప్పలనాయుడు కృషి, పట్టుదల, చొరవతో మండల ఎంపీపీ గొర్లి సూరిబాబు ప్రోత్సాహంతో మండల పరిషత్ నిధులు 39 లక్షల రూపాయలతో పునాదులకే పరిమితం అయిన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కొనసాగించి కేవలం ఆరు నెలల కాలంలో పూర్తి చేశారు. గ్రామ ఎంపీటీసీ అప్పలనాయుడు పట్టుపట్టి, పట్టు విడవని విక్రమార్కుడులా పంతంతో ఎట్టకేలకు పూర్తి చేయించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో ప్రారంభానికి సిద్దం చేశామని, నిధులు మంజూరు చేసి సహకరించిన ఎంపీపీ గొర్లి సూరిబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# శారదా సంగీత విద్యాలయంలో త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు..

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జనవరి 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శారద సంగీతాలయంలో త్యాగరాజు 179 వ ఆరాధన ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంగీత అధ్యాపకులు శ్రీమతి ప్రియంవద ఆధ్వర్యంలో సంగీత ఆరాధకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగీత జ్ఞానాన్ని అందించేందుకు శారద సంగీతాలయం స్థాపించిన పొన్నాన శ్రీరాములు నాయుడు సేవలను గుర్తుకు తెచ్చారు. నరసన్నపేట ప్రాంతంలో సంగీత జ్ఞానాన్ని అందించేందుకు ప్రతిఫల ఆపేక్ష లేకుండా ఆనాటి రోజుల్లో ఈ విద్యాలయ స్థాపనకు కృషి చేయడం అభినందనీయమని, ఈ ప్రాంత వాసులకు అద్భుత అవకాశం అని అన్నారు. సంగీత పాఠశాల నిర్వహణ కోసం సొంత భవనాల్ని నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యేగా తాను సర్పంచ్ గా గొద్దు చిట్టిబాబు అధికారంలో ఉన్నప్పుడు స్థలాన్ని మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. సంగీత అధ్యాపకులు ప్రియంవద సారధ్యంలో విద్యార్థులకు సంగీత అభ్యసన అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. తండ్రికి తగ్గ తనయగా తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సంగీత జ్ఞానాన్ని పంచిపెట్టడం అభినందించదగ్గ విషయమని, ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో తనను భాగస్వామ్యం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కింజరాపు అమ్మనాయుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు ,ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు ,పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు ,పీస కృష్ణ , సరిపల్లి మధు,రావాడ గణపతిరావు , తాళాబత్తుల గోవిందరావు, దుప్పలపూడి లక్ష్మణరావు ,కేలం చిరంజీవి ,దొడ్ల మల్లేశ్వరరావు, మొయ్యి హరికృష్ణ ,కూన రమేష్ ,సంగీత కళాకారులు, ప్రముఖులు, సంగీత విద్యాభ్యాసకులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిసార్ట్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే

**– రిసార్ట్స్ ఓనర్లపై చర్యలు తప్పవు : డి.ఎస్.పి. ఆర్.అభిషేక్**



**పాడేరు, జనవరి 7, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా, పాడేరు మండలం వంజంగి పర్యాటక ప్రాంతాల్లో గల రిసార్ట్స్ ఓనర్స్ తో బుధవారం పాడేరు డి.ఎస్.పి. ఆర్.అభిషేక్ జిల్లా ఎస్పీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి. ఆర్.అభిషేక్ మాట్లాడుతూ వంజంగి రిసార్ట్స్ లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన రిసార్ట్స్ ఓనర్లపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి రిసార్ట్స్ నందు_మెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, రిసార్ట్స్ కి వచ్చిన ప్రతి వారి యొక్క ఆధార్ కార్డు వివరాలతో పాటు పూర్తి వివరాలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రిసార్ట్స్ ప్రాంగణంలో మద్యం అమ్మటం కానీ, బహిరంగా సేవించటం వంటివి చేయరాదని, రిసార్ట్స్ కు వచ్చిన ప్రతి పర్యాటకులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు సిఐ దీనిబందు, రిసార్ట్స్ ఓనర్లు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ హాస్పిటల్ అభివృద్ధికి ఆచార్య డి. భారతి భారీ విరాళం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు, ఆచార్య డి. భారతి బుధవారం విశాఖపట్నంలోని లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ సందర్శించి, హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను కొనియాడుతూ 2లక్షల 75 వేల రూపాయలు విరాళం గా అందించారు. ఈ మొత్తాన్ని ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంతో పాటు ఇతర వైద్య విభాగాలను కూడా బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. మేనేజింగ్ ట్రస్టీ లయన్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వరరావు ఈ చెక్కును అందుకున్నారు. ఆచార్య భారతి ఉదార ??విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరు ఇప్పుడే కాకుండా, పూర్వం కూడా అనేక సందర్భాల్లో హాస్పిటల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు.ఏ యూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు తెలిపారు.

## మెయిన్‌లైన్ లను డిఆర్ఎం తనిఖీ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 7, మేజర్‌న్యూస్:** డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్టైర్ డివిజన్, లలిత్ బోహ్రా, సింహాచలం నార్త్ నుండి చీపురుపల్లి స్టేషన్ వరకు ఉన్న మెయిన్ లైన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో, వాల్టైర్ డివిజన్‌కు చెందిన ఉన్నతాధికారులు లలిత్ బోహ్రాతో కలిసి ఉన్నారు. తనిఖీలో భాగంగా నార్త్ సింహాచలం సమీపంలో ప్రతిపాదిత రైల్ ఓవర్ రోడ్ ప్రాజెక్ట్ స్థలాన్ని తనిఖీ చేశారు. సింహాచలం నార్త్, పెందుర్తి, కొత్తవలస, కంటకపల్లి, ఆలమండ, విజయనగరం యార్డ్, నెల్లిమర్ల, గరివిడి, మరియు చీపురుపల్లి స్టేషన్లను పరిశీలించారు. ప్రతి స్టేషన్‌లో, సర్క్యులేటింగ్ ఏరియాలు, యార్డ్‌లు, వంతెనలు, కీలకమైన భద్రతా సంస్థాపనలను తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ సౌకర్యాలు, సిబ్బంది సౌకర్యాలు, భద్రతా చర్యలు, అభివృద్ధి కార్యకలాపాలు, సిగ్నలింగ్ సిస్టమ్స్, పాయింట్స్ క్రాసింగ్స్, యార్డ్ రీమోడలింగ్, ఎల్ సి గేట్స్ ఫూట్ ఓవర్ బ్రిడ్జ్‌లను సమీక్షంచారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్‌లు, ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచడానికి కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కొత్త లైన్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సిబ్బంది సౌకర్యాలను, ముఖ్యంగా రన్నింగ్ రూమ్‌ను వివరంగా తనిఖీ చేశారు.

## తగరపువలస లో పేలిన ఆర్టీసీ బస్సు టైర్



- గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్
- గాఢ నిద్రలో ట్రాఫిక్ పోలీసులు
- స్పందించని ఆర్టీసీ అధికారులు

**తగరపువలస, జనవరి 07, మేజర్‌న్యూస్:** తగరపువలసలో బుధవారం ఆర్టీసీ బస్సు టైర్ పేలడంతో గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోయింది. దాదాపుగా పాఠశాలలు, కాలేజీ లు విడిచి పెట్టే సమయంలో తగరపువలస అంబేద్కర్ జంక్షన్ రోడ్డు మధ్యలో బస్సు ఆగిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. మరొకవైపు పండగ సమయం కావటం వలన తగరపువలస మార్కెట్ మొత్తం రద్దీగా ఉండడం చేత, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందని ఎదుర్కొన్నారు. గంటల తరబడి తగరపువలస లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగినప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీసుల స్పందన కరువైందని, కేవలం ఒక్క కానిస్టేబుల్ మాత్రమే ఉండడం చేత ట్రాఫిక్ ని కంట్రోల్ చేయడానికి ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందని ట్రాఫిక్ పోలీసులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రోడ్డుపై గంటల తరబడి నిలిచిపోయింది ఆర్టీసీ బస్సు కావటం చేత పోలీసులు చూసి చూడనట్లు వదిలేసారని, అదే మరి ఏ ప్రైవేట్ వాహనమైన పోలీసులు వాహనదారులపై విరుచుకుపడేవారిని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గంటల తరబడి నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులో కేవలం డ్రైవరు ఒక్కరే ఉండటం చేత ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. బస్సు టైరు పేలిన వెంటనే అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతంలో బస్సు నిలిచిపోయినప్పటికీ ఆర్టీసీ అధికారులు స్పందన కరువైందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## ఏయూ వెయిట్ లిఫ్టింగ్ పురుషులు, మహిళల జటు ఎంపిక



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషులు, మహిళలు, వెయిట్ లిఫ్టింగ్ యూనివర్శిటి జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ పురుషులు, మహిళల జట్టు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అభినందించారు. ఈసందర్భంగా తెలియజేస్తూ సౌత్, వెస్ట్ జూన్ ఇంటర్ యూనివర్శిటీ పోటీలు ఎస్ఎజిఈ యూనివర్శిటీ భూపాల్ లో ఈ నెల 10,11 తేదీల్లో మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, 13 నుంచి 15 వరకు పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ పురుషుల వెయిట్ లిఫ్టింగ్ జట్టులో డాక్టర్ఎల్బి కళాశాల నుంచి_. ఢిలీప్ కుమార్, ఎం. తరుణ్, జి. సునీల్, వి. జశ్వంత్, సిహెచ్ అజయ్, ఎవిఎన్ కళాశాల నుంచి పి రాము.ఆర్ రమణ ఉన్నారు_. దినేష్ ఎస్-ఎస్ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల విజయనగరం, వి. అకిల్ ఎస్ఎల్ఎ డిగ్రీ కళాశాల విజయనగరం, ఆర్. రాంబాబు సత్యా డిగ్రీ కళాశాల విజయనగరం ఎంపికయ్యారు. మహిళల విభాగంలో డాక్టర్ ఎల్బి కళాశాల నుంచి పి. తేజశ్రీ, జి. పూజిత, ఎన్._. పట్నాయక్, సత్యా డిగ్రీ కళాశాల నుంచి టి. లావణ్య, ఎ. యసశ్రీ, ఎస్ఎల్ఎజి డిగ్రీ కళాశాల నుంచి ఎస్. పల్లవి, బి. హారిక, విశాఖ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి ఎం. అశ్విని, ఎవిఎన్ కళాశాల నుంచి ఎ. రేవతి, పి. లక్ష్మ సాయి వెయిట్ లిఫ్టింగ్ ఏయూ జట్టు లో ఉన్నారు. జట్టు మెనేజర్ గా లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, మహిళా కోచ్ గా పి. వెంకటేశ్వరరావు, పురుషుల విభాగం కోచ్గా సిహెచ్ రాము ఉంటారని ఆచార్య ఎ. పల్లవి తెలిపారు.

## నార్త్ జోన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

- సమీక్ష సమావేశంలో జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్:** నార్త్ జోన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి చారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నార్త్ జోన్ సమస్యలపై ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, నార్త్ జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయం కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ కు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు, నార్త్ జోన్ కు సంబంధించిన కార్పొరేటర్లు యొక్క సమస్యలను తెలపాలని కోరారు. ముందుగా ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుండి నియోజకవర్గాల వారీగా పది జోనులుగా పునర్వ్యవస్థీకరించి వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లతో జోనల్ వారీగా సమీక్ష నిర్వహించే నూతన వరవడికి జివిఎంసి కమిషనర్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు. జివిఎంసి పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో అన్ని నియోజవర్గాల కంటే ఉత్తర నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నార్త్ నియోజకవర్గంలో ఉన్న కార్పొరేటర్లు అందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని శాసనసభ్యులు తెలిపారు. టిడ్కో గృహాల కొరకు చాలామంది డబ్బులు కట్టారని వారికి ఇల్లు కేటాయించినప్పటికీ ఇల్లులు పూర్తి అవ్వకపోవడంతో వారు లోన్స్ తీసుకుని ఇ.ఎం.ఐ. లు కడుతున్నారని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు కమీషనర్ కు సూచించారు. ఇంతవరకు చేపట్టిన అభివృద్ధి పనులు చాలా పెండింగు లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ మోసం..

- రిటైర్డ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ 11లక్షల కు టోకరా..!
- మ్యూల్ ఖాతా ఇచ్చిన వ్యక్తి అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయక ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లపై విశాఖ సైబర్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మ్యూల్ ఖాతా సరఫరా చేసిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి విశాఖ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అధిక కమిషన్ ఆశతో తన బ్యాంక్ ఖాతాను సైబర్ నేరగాళ్లకు ఇచ్చిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని కోర్టులో న్యాయస్థానం ముందు హాజరు పరిచి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో బాధితుడు విశాఖపట్నానికి చెందిన 81 సంవత్సరాల వయస్సు గల రిటైర్డ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్. గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసి, విచారణ జరుగుతోందని, అరెస్ట్ చేస్తామని బెదిరించి, ఆర్‌బీఐ ఆడిట్ పేరుతో పదకొండు లక్షల రూపాయలను బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో తేలింది.ఆ మొత్తం వరంగల్ జిల్లా పరిధిలోని ఒక బ్యాంకు ఖాతాకు చేరినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఖాతా యజమాని అయిన కొండ్లె రాజశేఖర్ అనే వ్యక్తి అధిక లాభాల ఆశతో తన ఖాతాను సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాగా ఇచ్చి డిజిటల్ అరెస్ట్ మోసానికి సహకరించినట్లు నిర్ధారణైంది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.దీనితో మరోసారి పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. సీబీఐ, ఈడీ, ఆర్‌బీఐ, జాతీయ భద్రతా సంస్థల అధికారులమని చెప్పే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, గోప్య సంఖ్యలు, కార్డు వివరాలను ఎవరికీ చెప్పవద్దని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే జాతీయ సైబర్ హెల్ప్ నంబర్ ద్వారా లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# దేశవ్యాప్తంగా 995 పైగా పాఠశాలలో స్ప్లాష్ వార్షిక ఆర్ట్, క్రాఫ్ట్, లిటరేచర్ పోటీలు

**అక్కయ్యపాలెం, జనవరి 7, మేజర్‌న్యూస్:** భారతదేశపు అతి పెద్ద ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, తమ వార్షిక ఆర్ట్, క్రాఫ్ట్, లిటరేచర్ కాంపిటీషన్ అయిన స్ప్లాష్ 2025 యొక్క 13వ ఎడిషన్‌ని విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 995 పైగా పాఠశాలల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. యాక్సిస్ బ్యాంక్ బ్రాండ్ సిద్ధాంతమైన ఉ దిల్ సే ఓపెన్ స్ఫూర్తితో, తమలోని సృజనాత్మకతను వెలికితీసేలా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ ఏడాది 'డ్రీమ్ష అనే థీమ్‌పై నిర్వహించిన పోటీల్లో 2.66 లక్షల మంది పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. దక్షణాది రీజియన్‌లో హైదరాబాద్, బెంగళూరు, గుంటూరు, బాగల్‌కోట్, విశాఖపట్నం, కడపా, నెల్లూరు తదితర నగరాల్లో 308 పాఠశాలలవ్యాప్తంగా బ్యాంకు ఈ పోటీలను నిర్వహించింది. వీటిల్లో 1.01 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. 7-10 ఏళ్ల వయస్సు వారు 'ఏ డే ఇన్ మై డ్రీమ్ లైఫ్ణ పేరిట, 11-14 ఏళ్ల వారు 'ది ఫ్యూచర్ యాజ్ ఐ డ్రీమ్ ఇట్ణ పేరిట రెండు థీమ్‌ల కింద ఎంట్రీలను సమర్పించారు. ఈ థీమ్‌కి అనుగుణంగా తమ ఆకాంక్షలకు రూపునివ్వడంలో పిల్లలకు తోడ్పడేలా యాక్సిస్ బ్యాంక్ ప్రత్యేకంగా 'ఏఐ డ్రీమ్ జెనరేటర్ణ పేరిట ఒక ఇంటరాక్టివ్ డిజిటల్ టూల్‌ని రూపొందించింది. ఎగిరే కార్లు, మాట్లాడే జంతువుల నుంచి చందమామ మీద నగరాలను



నిర్మించడం వరకు పిల్లలు తమ డ్రీమ్స్‌ని ఎంటర్ చేసి, ఫేవరెట్ మాధ్యమాన్ని, అంటే ఉ ఆర్ట్, క్రాఫ్ట్ లేదా లిటరేచర్- ఎంచుకుని, తమ ఊహలకు ఒక రూపమిచ్చి, ఆస్వాదించేందుకు ఇది తోడ్పడుతుంది. ఈ పోటీల్లో ఆరుగురు నేషనల్ విన్నర్లు, ఆరుగురు నేషనల్ రన్నర్సప్ ఉంటారు. వీరికి వరుసగా తలో రూ. 1 లక్ష మరియు రూ. 50,000 బహుమతి ఉంటుంది. అలాగే వారు దుబాయ్‌లోని తాష్కీల్‌లో జరిగే ప్రత్యేక ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్‌షాప్‌కి హాజరయ్యేందుకు కూడా అవకాశం లభిస్తుంది. విజేతల ఆర్ట్‌వర్క్‌లు బెంగళూరులోని మ్యూజియం ఆఫ్ ఆర్ట్ అండ్ ఫొటోగ్రఫీలో ప్రదర్శించబడతాయి. అంతేగాకుండా టాప్ 400 క్వాలిఫయర్లకు ఇక్సిగో మరియు అమెరికన్ టూరిస్టర్‌లాంటి భాగస్వామ్య బ్రాండ్స్ నుంచి ఆకర్షణీయమైన బహుమతులు మరియు ఓచర్లు లభిస్తాయి.

# ప్రభుత్వ భూమిలో పాగా...?



**ఆనందపురం, జనవరి 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావులతో నింపి చదును చేసుకుని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న స్పందించని ప్రభుత్వ అధికారులు, భోగాపురం ఎయిర్పోర్ట్ రావటంతో శొంఠ్యాం రెవెన్యూ పరిధిలో విపరీతంగా భూమి రేట్లు బాగా గిరాకీ పెరగడంతో కొందరు వ్యక్తులు కణమాం వెళ్లే దారిలో హైవేకు అనుకొని ఉన్నటువంటి ప్రభుత్వ ల్యాండ్ ను కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోడ్డుకి ఆనుకొని ఉండటం వల్ల విలువైన ప్రభుత్వ భూమిపై కొంతమంది బాగా వేసేందుకు అందుకు అనుగుణంగా షాపులు నిర్మాణం చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది ఏదేమైనప్పటికీ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకోకుండా ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు.

# విద్యార్థులు మంచి లక్ష్యల సాధన దిశగా కృషిచేయాలి

## జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి.కనకలక్ష్మ

**శృంగవరపుకోట, జనవరి 7, మేజర్‌న్యూస్:** జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కుమారి బి .కనకలక్ష్మ అధ్యక్షతన స్థానిక ఏజీఎల్ ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో నేడు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సభను ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యలను ఏర్పరచుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అందరూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేడు సమాజంలో ప్రావీణ్యాన్ని బట్టి ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో ప్రేమలు, వ్యామోహాలకు గురికాకుండా తల్లిదండ్రులు విద్యార్థులకు అప్పజెప్పిన బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యలను చేరుకోవాలన్నారు. నేడు సమాజంలో డ్రగ్స్ అనేవి చాలా ప్రభావానికి గురిచేస్తున్నాయని తెలిసో తెలియకో వాటి ఉచ్చులో పడి మొత్తం జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తద్వారా వారి కుటుంబానికే కాకుండా



సమాజానికి కూడా ఎంతో హాని జరుగుతుందని కాబట్టి వాటికి దూరంగా ఉంటూ మంచి ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ అమృత, ప్రిన్సిపాల్ భవాని, అధ్యాపకుడు అప్పారావు, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బి.వెంకట్రావు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ





**పద్మనాభం, జనవరి 07, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తునివలస, నరసాపురం గ్రామాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ వారు గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక డిప్యూటీ తహశీల్దార్ _.చంద్రశేఖర్ హాజరయ్యారు.గతంలో రీ సర్వే పూర్తయ్యి పాస పుస్తకాలు పంపిణీ చేసిన వాటికి మరల రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకం పై ఇచ్చిన పత్రాలపై తన ఫోటో ఉండేటట్లుగా తన సొంత ఆస్తి ఇచ్చినట్లుగా పట్టాలు పంపిణీ చేశారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉన్న పాస్ పుస్తకాలను తీసివేసి వాటి స్థానంలో రాజముద్ర కలిగి ఎంతో నాణ్యతతో రెవెన్యూ పద్ధతులు అనుగుణంగా తయారుచేసిన పాసుబుక్కును రైతులకి అందివ్వడం జరుగుతుందని అన్నారు.అనంతరం స్థానిక డిప్యూటీ తహశీల్దార్_.చంద్రశేఖర్ నాయకులు సమక్షంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.డి.టి. శ్రీనివాసరావు, ఆర్ఐ శ్యామల,ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని, డిపి సీనియర్ నాయకులు ఆర్.ఏ.ఎన్ మూర్తి,టిడిపి నాయకులు గులమజ్జి మహేశ్వరరావు, తట్టకోటి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ రేవల్ల సన్యాసిరావు, కోరాడ శ్రీనివాసరావు,నరసాపురం తునివలస టీడీపీ నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తిలో గంజాయి అక్రమ రవాణాకు భారీ ఎదురుదెబ్బ

- మూడు కిలోలకుపైగా గంజాయి స్వాధీనం
- ఇద్దరు నిందితులు అరెస్ట్

**పెందుర్తి, జనవరి 7, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలనే సంకల్పంతో సిటీ పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పెందుర్తి పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి ముఠాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది.పెందుర్తి పోలీస్ సీఐ _.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో,బుధవారం ఎస్సై షేక్ జిలాని తమ సిబ్బందితో కలిసి దొగ్గవానిపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు అనుమానితులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా,అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద చేపట్టిన తనిఖీల్లో మూడు కిలోల ఐదు వందల గ్రాముల గంజాయి, గంజాయి రవాణాకు ఉపయోగించిన రెండు సంచులు, అలాగే రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులు కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని సీజ్ చేసి, నిందితులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.గంజాయి అక్రమ రవాణా, వినియోగం వంటి



నేరాలపై పెందుర్తి పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.